


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 11 ఫిబ్రవరి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 108

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, పుష్య మాసం శుద్ధ విదియ రా.1.09, శతభిషం రా.9.25 వర్జ్యం ఉ.7.16 నుంచి తె 4.52 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం సా.4.26 నుంచి 5.12 వరకు

## తెలంగాణ బడ్జెట్

# రూ.2,75,891 కోట్లు

● అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ● ఓటాన్ అకౌంట్‌కే పరిమితం ● సంక్షేమ రంగానికి పెద్దపీట ● ఆరు గ్యారెంటీల అమలుకు రూ. 53,196 కోట్లు ● రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు ● మూలధన వ్యయం రూ.29,669 కోట్లు ● కేటాయింపులకు ప్రాథమిక అంచనాలే ప్రాతిపదిక ● పూర్తిస్థాయి బడ్జెట్‌లో రానున్న స్పష్టత ● రెండు లక్షల దాకా రైతు రుణమాఫీ ● 24 గంటల పాటు ఉచిత విద్యుత్ ● ఇళ్ళ నిర్మాణానికి కేంద్ర నిధులు ● అన్ని యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు ● పెద్ద ఎత్తున కొలువుల భర్తీ



తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా బడ్జెట్ ను ప్రవేశపెట్టింది. సుదీర్ఘ కసరత్తు అనంతరం ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ను ప్రవేశపెట్టారు. మొత్తం రూ.2,75,891 కోట్లతో బడ్జెట్ను ఆయన శనివారం శాసనసభలో ప్రవేశపెట్టారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు కాగా, మూలధన వ్యయం రూ.29,669 కోట్ల రూపాయలుగా పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల అమలుకు రూ. 53,196 కోట్లు ప్రతిపాదించినట్లు మంత్రి పేర్కొన్నారు. రైతుల రుణమాఫీపై సైతం ఆర్థిక శాఖ మంత్రి కీలక ప్రకటన చేశారు. ప్రతి పంటకు మద్దతు ధర కూడా అందిస్తామని భట్టి తన ప్రసంగంలో స్పష్టం చేసారు.తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రతిపాదించిన బడ్జెట్‌లో పలు కీలక అంశాలను ప్రస్తావించింది.

## దుబారాకు చెక్

రాష్ట్ర ఆర్థిక మంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టీ విక్రమార్క వచ్చే 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను శాసనసభలో ప్రవేశపెట్టి నూతన ఆర్థిక శకానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరానికి 2లక్షల 24వేల 625 కోట్ల రూపాయలుగా మొత్తం అంచనా వ్యయాన్ని సవరించినట్లు ప్రకటించారు.

● ద్రవ్య లోటు 33 వేల కోట్లు ● అంచనా వ్యయం సవరణ ● కేంద్ర బడ్జెట్ అనంతరం రాష్ట్రంలో పూర్తిస్థాయి బడ్జెట్ ● చిత్తశుద్ధితో పథకాలకు కేటాయింపులు చేశాం ● డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క



వివరాలు లోపలి పేజీల్లో

## పాకిస్థాన్‌లో నవాజ్ సంకీర్ణమే



● పొత్తుకు భుట్టో పార్టీ ఓకే..! ● రాజకీయ, ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకు వస్తానంటున్న మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్

వివరాలు-6లో

## ఎన్నికలకు ముందే సీఏఏ

● ఎన్డీయే కూటమికి 400 సీట్లు ఖాయం ● కేంద్రమంత్రి అమిత్ షా ప్రకటన



వివరాలు-6లో

## అందుబాటులోకి

# 100 కొత్త బస్సులు



3లో

● మహాలక్ష్మి పథకం కోసం 90 ఎక్స్ ప్రెస్ బస్సులు ● హైదరాబాద్ - శ్రీశైలం రూట్‌లో తొలిసారిగా 10 ఏసీ రాజధాని సర్వీసులు ● సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభం

మహాలక్ష్మి పథకం అమలు వల్ల పెరిగిన రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ ఏడాది జూన్ నాటికి 1325 బస్సులను దశలవారీగా వాడకంలోకి తెచ్చేలా ప్లాన్ చేసింది. అందులో 712 పల్లె వెలుగు, 400 ఎక్స్ ప్రెస్, 75 డీలక్స్, 138 లహరి/రాజధాని బస్సులున్నాయి.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మత సామరస్యానికి ప్రతీక

# గుణదల మేరీ మాత



● ఘనంగా శతవత్సరాల సంబరాలు ● లక్షలాదిగా తరలి వస్తున్న భక్త గణాలు

భారతదేశం మత సామరస్యానికి ప్రతీక హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు సోదర భావంతో మెలుగుతూ ఉంటారు. అయితే మన భారతదేశంలో తమిళనాడులో ఉన్న వేళంకని మాత చర్చ్ తర్వాత అంతటి ప్రసిద్ధి ఉన్న చర్చ్ ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ వద్ద గుణదల చర్చ్.

## దేశంలో అవినీతిపరుల

# అమృతకాలం



● అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రధానిది ప్లానింగ్‌కాదు మోడలింగ్ ● కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శలు

వివరాలు-6లో

## అంతా ఇంతే!




వాళ్లు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇలాగే అన్నారు సార్

## నియంత పాలకులను

# తరిమి కొట్టాలి

● ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ● జగనన్న బీజేపీ ముందు పిల్లిలా మారారు ● ప్రత్యేక హోదా కోసం పోరాటం చేశారా? ● జగనన్న బీజేపీ గుప్పిట్లో చిక్కుకున్నారు ● అల్లూరి జిల్లా చింతపల్లి సభలో పాల్గొన్న షర్మిల

నియంత పాలకులను తరిమి కొట్టాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు. అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గం చింతపల్లిలో ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి బీజేపీకి బానిసగా మారారని ఆరోపించారు.



2లో

## యువతకు ఉపాధి

# వైసీపీ మోసం

● నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం ● గ్రామాల అభివృద్ధికి ఇచ్చిన నిధులు పక్కదారి ● వైసీపీ సర్కార్‌పై నిప్పులు చెరిగిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి



2లో

రాష్ట్రప్రభుత్వ పరిపాలన తీరు, అవినీతి పై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నిప్పులు చెరిగారు.

## విశాఖ ఎయిర్ పోర్టులో లోకేశ్‌కు

# ఘనస్వాగతం



2లో

● ఫిబ్రవరి 11 నుంచి నారా లోకేశ్ శంఖారావం యాత్ర ● ఉత్తరాంధ్రలో 31 నియోజకవర్గాల్లో యాత్ర ● 11 రోజుల పాటు సాగనున్న శంఖారావం

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శంఖారావం యాత్ర కోసం విశాఖ చేరుకున్నారు. ఈ సాయంత్రం విశాఖ ఎయిర్ పోర్టులో నారా లోకేశ్ కు ఘనస్వాగతం లభించింది.

# ఇదీ పవన్ కల్యాణ్ స్థాయి! : ఏపీ మంత్రి వేణుగోపాలకృష్ణ

● పవన్‌కు ఆశయం లేదని ఆశ మాత్రమే ఉందన్న మంత్రి ● చంద్రబాబు వంటి మోసగాడికి మద్దతు ఇస్తున్నాడని ధ్వజం

ఏపీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ జనసేనాని పవన్ కల్యాణ్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రశ్నించాలన్న ఆశయంతో పార్టీ పెట్టిన వ్యక్తి పవన్... ఎక్కడ ప్రశ్నించాడు? ఎవరిని ప్రశ్నించాడు? అంటూ నిలదీశారు. ప్రజలను మోసం చేసిన చంద్రబాబుకు కొన్ని ఉత్తుత్తి ప్రశ్నలు వేశాడని తెలిపారు. ప్రశ్నిస్తానని పార్టీ పెట్టిన పవన్... చివరికి ప్రజలే అతడిని ప్రశ్నించే స్థాయికి దిగజారిపోయాడని వ్యాఖ్యానించారు. ఈ రాష్ట్రాన్ని లూటీ చేసినవాడి కోసం, ఈ రాష్ట్ర ప్రజలు దగా పడడానికి కారణమైన వ్యక్తి కోసం పాటుపడుతున్న పవన్ కు ఆశయం లేదని, ఆశ మాత్రం ఉందని అన్నారు. ఒకసారి బీజేపీతో కలుస్తాడు... టీడీపీతో కాపురం చేస్తాడు... ఆశయం లేకుండా కేవలం ఆశతో పార్టీ పెట్టి కుప్పకూలిపోయాడని ఎద్దేవా చేశారు. ఒక ఆశయంతో పార్టీ పెట్టడం అంటే ఏమిటో జగన్ మోహన్ రెడ్డి చేసి చూపించాడని, ఈ నాలుగున్నరేళ్లలో జగన్ పాలన చూస్తే ఆ విషయం అర్థమవుతుందని మంత్రి వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలు మోసపోయాయని, అలాంటి మోసగాడికి పవన్ కల్యాణ్ సహకరిస్తున్నాడని విమర్శించారు. పవన్ కల్యాణ్ గనుక తన వ్యాఖ్యల వీడియో చూసి ఒక్కసారి తనను తాను ప్రశ్నించుకోవాలని అన్నారు.



# విశాఖ ఎయిర్ పోర్టులో లోకేశ్‌కు ఘనస్వాగతం

● ఫిబ్రవరి 11 నుంచి నారా లోకేశ్ శంఖారావం యాత్ర ● ఉత్తరాంధ్రలో 31 నియోజకవర్గాల్లో యాత్ర ● 11 రోజుల పాటు సాగనున్న శంఖారావం

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి :టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శంఖారావం యాత్ర కోసం విశాఖ చేరుకున్నారు. ఈ సాయంత్రం విశాఖ ఎయిర్ పోర్టులో నారా లోకేశ్‌కు ఘనస్వాగతం లభించింది. లోకేశ్ శంఖారావం యాత్ర ఇచ్ఛాపురంలో రేపు (ఫిబ్రవరి 11) ప్రారంభం కానుంది ఈ నేపథ్యంలో, విశాఖకు వచ్చిన టీడీపీ యువనేతకు ఎయిర్ పోర్టులో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అపూర్వ స్వాగతం పలికారు. తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన ముఖ్యనేతలను లోకేశ్ పేరుపేరునా పలకరించారు. పార్టీ శ్రేణులకు అభివాదం చేసి ఎయిర్ పోర్టు నుంచి రోడ్డుమార్గాన ఇచ్ఛాపురం బయల్దేరారు. ఇచ్ఛాపురంలో రేపటి శంఖారావం కోసం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరావు అచ్చెన్నాయుడు నేతృత్వంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. ఇచ్ఛాపురంలో రేపు ఉదయం 10.30 గంటలకు లోకేశ్ శంఖారావం కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. శంఖారావంలో పాల్గొనేందుకు ఇప్పటికే ఉత్తరాంధ్ర నలుమూలల నుంచి టీడీపీ ముఖ్యనేతలు ఇచ్ఛాపురం చేరుకున్నారు. నారా లోకేశ్ యువగళం యాత్ర ఉత్తరాంధ్రలో పూర్తిగా జరగ కుండానే ముగిసింది. ఆ లోటును శంఖారావం యాత్ర ద్వారా భర్తీ చేసుకోవాలని లోకేశ్ భావిస్తున్నారు. మొత్తం 11 రోజుల పాటు సాగే శంఖారావం యాత్రలో 31 నియోజకవర్గాల కేడర్‌తో లోకేశ్ సమావేశాలు నిర్వహి ంచనున్నారు. ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నారు.

రేపు తొలి రోజు ఇచ్ఛాపురం, పలా ్స, టెక్కలి నియోజకవర్గాల్లో లోకేశ్ యాత్ర సాగనుంది.



## 14 నుంచి పవన్ కళ్యాణ్
# ఉభయ గోదావరి జిల్లాల పర్యటన



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఉభయ గోదావరి జిల్లాల పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 14వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ పర్యటన సాగుతుంది. తొలి రోజు భీమవరంలో వివిధ సమావేశాలలో పాల్గొంటారు. తదుపరి అమలాపురం, కాకినాడ, రాజమండ్రలలో సమావేశాలు ఉంటాయి. ఈ పర్యటనలలో భాగంగా పార్టీ ముఖ్య నాయకులు, స్థానికంగా ప్రభావశీలురు, ముఖ్యులతో భేటీ అవుతారు. ఈ క్రమంలోనే తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశమవుతారు. నియోజకవర్గాల స్థాయిలో ఇరు పార్టీల నాయకులు, శ్రేణుల మధ్య సుహృద్భావ వాతావరణం ఏర్పాటు, పొత్తు ఫలితాల ఫలాల లక్ష్యంగా భేటీలు జరుగుతాయి. పవన్ కళ్యాణ్ పర్యటనలు మూడు దశలుగా నిర్వహించాలని నిర్ణయించారు. తొలి దశలో ముఖ్య నాయకులు, ప్రభావశీలురు, ముఖ్యులతో సమావేశాలు ఉంటాయి. రెండో సారి పర్యటనలో పార్టీ స్థానిక కమిటీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళల సమావేశాలలో పాల్గొంటారు. మూడో దశలో ఎన్నికల ప్రచారం చేపడతారు. ఎన్నికల ప్రచారం చేపట్టేనాటికి పవన్ కళ్యాణ్ మూడు సార్లు ఆయా ప్రాంతాలకు వెళ్ళే విధంగా పర్యటనల షెడ్యూల్ సిద్ధమవుతోంది. ఉభయ గోదావరి జిల్లాల పర్యటన అనంతరం ఇతర ప్రాంతాలకు సంబంధించిన పర్యటనలను ఖరారు చేసేందుకు పార్టీ ప్రచార కమిటీ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది.

# యువతకు ఉపాధి లేకుండా చేసిన వైసీపీ

● నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం ● గ్రామాల అభివృద్ధికి ఇచ్చిన నిధులు పక్కదారి ● వైసీపీ సర్కార్‌పై నిప్పులు చెరిగిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రప్రభుత్వ పరిపాలన తీరు, అవినీతి పై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నిప్పులు చెరిగారు. వైసీపి సర్కార్ యువతకు ఉపాదిలేకుండా చేసిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విధ్వంసకర, విద్వేషపూరిత, కక్షపూరిత పరిపాలన సాగుతుండడంతో ఒక పెట్టుబడి కూడా రాష్ట్రానికి రాలేదన్నారు. ఈ తరుణంలో ఇక్కడ పిల్లలకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో, గ్రామాల్లో అంతర్గత రహదారులు సరిలేవని,, కేంద్ర ప్రభుత్వం నిర్మించిన రహదారులు మాత్రమే సవ్యంగా ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి గ్రామాల అభివృద్ధికి ఇచ్చిన నిధులు పక్కదారి పట్టించిందని విమర్శించారు. శనివారం పామర్రు నియోజక వర్గం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని పామర్రు నియోజకవర్గం నుండి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా పల్లెకుపోదాం కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైంది. కృష్ణా జిల్లా నిమ్మకూరు నుండి పురందేశ్వరి ప్రారంభించారు. నిమ్మకూరు గ్రామస్తులతో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ముచ్చటించారు. కోసూరు గ్రామం లో పంటపొలాల్లో ఉన్న రైతులు తో సంభాషించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి వారి సమస్యలు అడిగి తెలుసుకున్న తరువాత, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం రైతులకు పురందేశ్వరి స్వయంగా వివరించారు. పల్లెకు పోదాం కార్యక్రమం లో భాగంగా కోసూరు లో గ్రామస్తులు కు కరపత్రాలు పంపిణీ చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఈ సందర్భంగా రాష్ట్రం అభివృద్ధిలో కేంద్రం ప్రభుత్వం ఇస్తున్న నిధుల గురించి వివరించారు. కోసూరు గ్రామం లో రామాలయంలో దర్శనం అనంతరం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి న దగ్గుబాటి పురందేశ్వరి మన్యం వీరుడ్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కృష్ణా జిల్లా మొవ్వ కాజా గ్రామంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో కనీసం రోడ్ల నిర్మాణం కూడా చేయలేని దుస్థితిలో ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు టిడ్కో ఇల్లు ఇవ్వకుండా రాష్ట్రాన్ని, ప్రజలను మోసం చేసిందన్నారు. నిరుద్యోగులను కూడా ప్రభుత్వం మోసం చేసిందని, రాష్ట్రంలో ఆక్వా రైతులను కూడా మభ్యపెట్టి విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పి మోసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మద్యపానం నిషేధమని చెప్పి నేడు అధిక రేట్లకు మద్యాన్ని పారిస్తున్నారన్నారు. మెగా డిఎస్సీ ప్రతి సంవత్సరం ప్రకటిస్తామని , ఎన్నికల ముందు ఈ విషయాన్ని తీసుకువచ్చారన్నారు. గడిచిన నాలుగేళ్లలో ఒక డీఎస్సీ పోస్ట్ కూడా విడుదల చేయకుండా నిరుద్యోగులను మోసం చేసిన విషయాన్ని యువత గుర్తిస్తున్నారన్నారు. ఎన్నికలు దగ్గరికి వస్తున్న తరుణంలో 6 వేల టీచర్ల పోస్టులు భర్తీ చేస్తామని మభ్యపెడుతున్నారని, నందమూరి తారక రామారావు ప్రతి పేదవానికి సొంత ఇల్లు ఉండాలని పేదలకు పక్కా ఇల్లు నిర్మించారన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.550 కోట్లతో మచిలీపట్నంలో మెడికల్ కళాశాల నిర్మాణానికి మంజూరు చేసిందని చెప్పారు.

## జగన్ మహానటుడు...
# ఆయనలా ఎవరూ నటించలేరు



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీ ముఖ్యమంత్రి జగన్ పై జనసేన నేత నాగబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆస్తి కోసం సొంత తల్లిని, తోడబుట్టిన చెల్లిని గెంటేసిన స్వార్థపరుడని అన్నారు. అధికారం చేతికొచ్చిన తర్వాత తండ్రి ఫొటోను పక్కన పడేశాడని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ప్రజల బతుకులను ఛిద్రం చేసిన వ్యక్తి అని దుయ్యబట్టారు. కల్తీ మద్యం తాగి ప్రజలు చనిపోతే అవి సహజ మరణాలు అని అసెంబ్లీలో చెప్పిన ఘనత జగన్ దని అన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన – టీడీపీదే విజయమని సర్వేలన్నీ చెవుతున్నాయని తెలిపారు. అనకాపల్లి నియోజకవర్గ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# వాలంటీర్లు వైసీపీకి విధేయులుగా ఉండాలి



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : వచ్చే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థుల గెలువు కోసం గ్రామ వాలంటీర్లు, ఉపాధి హామీ, వెలుగు సిబ్బంది, యానిమేటర్లు కృషి చేయాల్సిందేనని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ఉష శ్రీచరణ్ అన్నారు. శుక్రవారం మంత్రి శ్రీసత్యసాయి జిల్లా పరిగి, రొద్దం మండల కేంద్రాల్లో వలంటీర్లు, వెలుగు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, యానిమేటర్లు, సర్పంచులు, పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్లు వైసీపీ వైపు ఆకర్షితులయ్యేలా కృషి చేయాలన్నారు.

# నియంత పాలకులను తరిమి కొట్టాలి

● ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ● జగనన్న బీజేపీ ముందు పిల్లిలా మారారు ● ప్రత్యేక హెూదా కోసం పోరాటం చేశారా? ● జగనన్న బీజేపీ గుప్పిట్లో చిక్కుకున్నారు ● అల్లూరి జిల్లా చింతపల్లి సభలో పాల్గొన్న షర్మిల

అల్లూరి జిల్లా చింతపల్లి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : నియంత పాలకులను తరిమి కొట్టాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలువునిచ్చారు. అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గం చింతపల్లిలో ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి బీజేపీకి బానిసగా మారారని ఆరోపించారు. సింహం, పులి అని చెప్పుకొనే మీరు బీజేపీ ముందు పిల్లిలా మారారని ఎద్దేవా చేశారు. గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదన్నారు. వైసీపీ , తెలుగుదేశం రెండూ భాజపా గుప్పిట్లో చిక్కుకున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ప్రత్యేక హోదా, రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తవుతుందన్నారు. ఎన్నికలప్పుడు ఎవరు డబ్బులు ఇచ్చినా తీసుకోండి అవి మీడబ్బులే. ఇసుక, బాక్సైట్, లిక్కర్ మాఫియాతో సంపాదించిన డబ్బులే. కానీ, ఓటు మాత్రం ఆలోచించి వేయండి. అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ పాలకులను ఎలా తరిమి కొట్టారో నియంత పాలకులను అలా తరిమి కొట్టాలి. ప్రజల పక్షాన నిలబడని, పాలక పక్షం, ప్రతిపక్షం మనకొద్దని షర్మిల అన్నారు.

బీజేపీ గుప్పిట్లోచిక్కుకున్న జగనన్న: ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అల్లూరి జిల్లా చింతపల్లిలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. ఈ సభలో ఆమె ప్రసంగిస్తూ సీఎం జగన్ పై ధ్వజమెత్తారు. నాడు జగనన్న సంపూర్ణ మద్యపాన నిషేధం అన్నారని, మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతానన్నారని ప్రస్తావించారు. రాష్ట్రంలో ఇప్పుడు మద్యపాన నిషేధం జరిగిందా? అని షర్మిల ప్రశ్నించారు. ఇప్పుడు ప్రభుత్వమే మద్యం అమ్ముతోందని ఎత్తిపొడిచారు. జగనన్న బీజేపీ గుప్పిట్లో చిక్కుకున్నారని వ్యాఖ్యానించారు. బీజేపీ ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వలేదు. మరి జగనన్న ప్రత్యేక హోదాపై పోరాటం చేశారా? అని షర్మిల ప్రశ్నించారు. పులి, సింహం అని చెప్పుకునే మీరు బీజేపీ ముందు పిల్లిలా మారారని ధ్వజమెత్తారు. నాడు అల్లూరి సీతారామరాజు తెల్లదొరలను ఎలా తరిమికొట్టారో, రాష్ట్రంలో నియంత పాలకులను కూడా అలాగే తరిమికొట్టాలని అన్నారు. ప్రజల పక్షాన నిలబడని పాలక పక్షం, ప్రజలకు మద్దతుగా నిలవని ప్రతిపక్షం మనకు వద్దని పిలువునిచ్చారు.



## వైఎస్సార్ కూతురు కాబట్టే
# షర్మిలను బాపట్ల దాటనిచ్చాం



బుధవారం రాత్ర బాపట్లలో జరిగిన బహిరంగసభలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వైసీపీపై, సీఎం జగన్ పై విరుచుకుపడ్డారు. జగన్ ను ప్రజలు ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. సిద్ధం అంటున్న మీరు దేనికి సిద్ధం అని ప్రశ్నించారు. రూ. 8 లక్షల కోట్లు అప్పు చేయడానికా? పేదలకు 25 లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తామని దగా చేయడానికా? మద్య నిషేధం అని మరోసారి మోసం చేయడానికా? అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని ఆమె మండిపడ్డారు. ఇక్కడి ఎమ్మెల్యే, ఎంపీలకు ఇసుకపై ఉన్న ప్రేమ ప్రజలపై లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ... తనపై, సీఎం జగన్ పై షర్మిల అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి కూతురు కాబట్టే ఆమెను బాపట్ల దాటనిచ్చామని చెప్పారు.

# శిక్షణలు ఈ మాసాంతానికల్లా పూర్తి చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ త్వరలో ప్రకటించనున్న నేపథ్యంలో అన్ని రకాల బృందాల శిక్షణా కార్యక్రమాలను ఈ నెలాఖరు కల్లా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. శనివారం వెలగపూడి సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన మీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఎన్నికల సంసిద్ధతకు, ఓటర్ల జాబితా నవీకరణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన వెంటనే అమల్లోకి వచ్చే ఎన్నికల నియమావళి ప్రకారం ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సెర్వెలెన్స్ టీములు, వీడియో వ్యూయింగ్ టీములు, ఎలక్షన్ ఎక్స్పెండిచర్ మేనేజ్మెంట్ టీములు మరియు ఇతర బృందాల కార్య కలాపాలు ప్రారంభం అవుతాయన్నారు. ఈ నేపథ్యంలో ఆయా బృందాలు నిర్వహించాల్సిన విధులపై సమగ్ర అవగాహన కలిగి ఉండాల్సిన ఆవసరం ఎంతో వుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొని అన్ని రకాల బృందాల శిక్షణా కార్యక్రమాలను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు ఆయన సూచించారు.

తగినంత మంది సిబ్బందిని సమకూర్చుకోవాలి : ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్ లో పాల్గొనే అధికారులు, సిబ్బంది కి అవసరమైన శిక్షణా కార్యక్రమాలను మార్చిలో నిర్వహించు కోవచ్చున్నారు. పలువురు అధికారులను ఆర్.ఓ.లుగా, ఏ.ఆర్.ఓ.లుగా, ఇ.ఆర్.ఓ.లుగా, ఏ.ఇ.ఆర్.ఓ.లుగా అన్ని జిల్లాల్లో నియమించడం జరిగిందని, అయితే ఇంకా ఎవరైనా వారి విధులో ఇప్పటి వరకూ చేరకుంటే, అటు వంటి వారి వివరాలను తమ వెంటనే తెలియజేస్తే ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటర్ల కు సౌకర్యాలు కల్పించే కేంద్రాలు, హోమ్ ఓటింగ్ బృందాలకు తగినంత మంది సిబ్బందిని సమకూర్చుకోవాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులకు హోమ్ ఓటింగ్ కు అవకాశం ఉన్న నేపథ్యంలో రెవిన్యూ అధికారులు, సిబ్బందితో హోమ్ ఓటింగ్ బృందాలను ఏర్పాటు చేయాలన్నారు.

తప్పని సరిగా మైక్రో అబ్జర్వర్లను నియమించాలి : పోలింగ్ సిబ్బంది డాటాను సంబందిత పోర్టల్ లో వెంటనే ఫీడ్ చేయాలన్నారు. ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ ను పటిష్టంగా అమలు పర్చేందుకై సంబందిత రెగ్యులేటరీ అథారిటీలతో సమన్వయంతో వ్యవహరిస్తూ ఉండాలని, ప్రతి అథారిటీ నుండి తప్పని సరిగా ఒక నోడల్ అధికారి వుండేలా చూసుకోవాలన్నారు. ఇ.వి.ఎం.లను తరలించే వాహనాలతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సెర్వెలెన్స్ టీములు, వీడియో వ్యూయింగ్ టీములు మరియు ఇతర బృందాల వాహనాలకు తప్పని సరిగా జి.పి.ఎస్. సౌకర్యం ఉండాలని సూచించారు. కమ్యూనికేషన్ ప్లాన్ అమల్లో భాగంగా జిల్లా కేంద్రం నుండి బ్లాక్ స్థాయి వరకూ ఉండే అందరి అధికారులతో పటిష్ఠమైన కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి, సమస్యాత్మమైన పోలింగ్ స్టేషన్లు అన్నింటికీ తప్పని సరిగా మైక్రో అబ్జర్వర్లను నియమించాలని, వెబ్ కాస్టింగ్ తో పాటు మీడియో గ్రఫీ కవరేజ్లో ఆయా పోలింగ్ కేంద్రాల పరిసరాలను కూడా చిత్రీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు అవసరమైన వీడియో గ్రాఫర్లను, జిల్లా స్థాయిలోనే సమకూర్చుకోవాలన్నారు. పలు రకాల యాప్ల వినియోగాన్ని విస్తృతస్థాయిలో పెంచేందుకు టెక్నాలజీ వినియోగ ప్రణాళికను పటిష్టంగా అమలు పర్చాలన్నారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో పాటు అదనపు సీఈవోలు పి. కోటేశ్వరరావు, ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్, జాయింట్ సీఈవో ఏ.వెంకటేశ్వరరావు, డిప్యూటీ సీఈవో కె. విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యకు ప్రాధాన్యత నివ్వని రాష్ట్ర బడ్జెట్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విద్యా రంగానికి బడ్జెట్ సరైన విధంగా లేదని బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షులు చెన్నమనేని స్రవంతి ఓ ప్రకటనలో ఆరోపించారు. విద్యారంగం తోని అన్ని వ్యవస్థలు బలోపేతం అయితే అని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్ రూ.2,75,891 కోట్ల బడ్జెట్ లో విద్య కు.. రూ.21,389 కోట్లు కేటాయించారు. అది కేవలం బడ్జెట్ లో 7.75% . గత సంవత్సరం కేటాయింపుల కన్నా కొంత మెరుగైనా, నామ మాత్రంగానే కేటాయించారు. 2022-23 లో విద్య కు కేటాయింపులు రూ.16,043 కోట్లు అయితే మొత్తం బడ్జెట్ రూ.2,45,257 కోట్లు (6.5% శాతం) కాగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 15% గా హామీ ఇచ్చారు. కానీ అందులో సగం మాత్రమే కేటాయించారు. 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, మరుగుదొడ్ల నిర్వహణ గురించి ప్రస్తావన లేకుండా రాబోయే ఇంటర్నేషనల్ స్కూళ్లకు రూ.500 కోట్లు కేటాయించడం శోచనీయం. విశ్వవిద్యాలయాల అభివృద్ధి కి రూ.3000 కోట్లు కోరగా కేవలం రూ. 500 కోట్లు కేటాయించడంతో ఈ ప్రభుత్వం కూడా గత సర్కార్ కన్న మెరుగుగా ఆచరణ లేదు. ఆర్థిక అవరోధాలు అధిగమించి రాబోయే కాలంలో ఇచ్చిన హామీల మేరకు విద్యారంగం కోసం కనీసం 15% కేటాయిస్తారని ఆశిస్తున్నట్లు చెన్నమనేని స్రవంతి తెలిపారు.

## బడ్జెట్ సమావేశానికి కేసీఆర్ దుమ్మా



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టారు. అయితే ఈ అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు అవుతారని నేతలు ఎదురు చూశారు. మూడో రోజు సమావేశాలు జరుగుతున్నా.. కేసీఆర్ మాత్రం ఇంకా అసెంబ్లీకి రాలేదు. ఇవాళ అసెంబ్లీకి కేసీఆర్ హాజరవుతారని బీఆర్ఎస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కానీ మళ్లీ దుమ్మా కొట్టారు కేసీఆర్. అసెంబ్లీ సమావేశాలకు ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ హాజరు కాకపోవడంపై అధికార పార్టీ నేతల తీవ్ర విమర్శలు చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో సహా మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయన తీరుని తప్పుపడుతున్నారు. ప్రతిపక్ష నేత హోదాలో ఉండి బడ్జెట్ సమావేశానికి వెళ్లలేదు. సుదీర్ఘ అనుభవం ఉన్న కేసీఆర్ ఇలా చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి కూడా హాజరు కాలేదు. ప్రతిపక్ష నేత కేసీఆర్ హాజరు కాకపోవడం చర్చకు దారితీసింది. సీఎం రేవంత్ రెడ్డి సైతం కేసీఆర్ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ సమీక్షా సమావేశానికి వెళ్లిన కేసీఆర్ అసెంబ్లీ సమావేశానికి ఎందుకు రాలేదని అధికార పక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు. బీఆర్ఎస్ మీటింగ్ కు వెళ్లినప్పుడు సహకరించిన ఆరోగ్యం కేసీఆర్ కు అసెంబ్లీ సమావేశాలకు రావడానికి సహకరించదా..? అని అధికార పక్ష నేతలు చర్చించుకుంటున్నారు. కేసీఆర్ బీఏసీ సమావేశానికి సైతం హాజరు కాలేదు. కేసీఆర్, కడియం శ్రీహరి హాజరవుతారని ముందుగానే బీఆర్ఎస్ పార్టీ పేర్లు ఇచ్చింది. అయితే ఆ సమావేశానికి మాత్రం ఆయన స్థానంలో హరీశ్ రావు వెళ్లారు. నిబంధనల ప్రకారం పేర్లిచ్చిన వారే రావాలని మంత్రి శ్రీధర్ బాబు సమాధానమివ్వగానే హరీశ్ రావు వెనుదిరిగారు. కావాలనే కేసీఆర్ బదులు హరీశ్ ను పంపారని విమర్శలు వినిపిస్తున్నాయి.

మరోవైపు ప్రతిపక్ష నేతకు అసెంబ్లీలో కేటాయించిన చాంబర్ పై బీఆర్ఎస్ నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. హోదాను బట్టి నిబంధనల ప్రకారమే చాంబర్ ను స్పీకర్ కేటాయిస్తారని సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఆ విధంగానే కేసీఆర్ కు చాంబర్ ని కేటాయిస్తామని తెలిపారు.

# తెలంగాణ బడ్జెట్ రూ.2,75,891 కోట్లు

- అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ● ఓటాన్ అకౌంట్‌కే పరిమితం
- సంక్షేమ రంగానికి పెద్దపీట ● ఆరు గ్యారెంటీల అమలుకు రూ. 53,196 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు ● మూలధన వ్యయం రూ.29,669 కోట్లు
- కేటాయింపులకు ప్రాథమిక అంచనాలే ప్రాతిపదిక ● పూర్తిస్థాయి బడ్జెట్ లో రానున్న స్పష్టత
- రెండు లక్షల దాకా రైతు రుణమాఫీ ● 24 గంటల పాటు ఉచిత విద్యుత్ ● ఇళ్ళ నిర్మాణానికి కేంద్ర నిధులు ● అన్ని యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు ● పెద్ద ఎత్తున కొలువుల భర్తీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా బడ్జెట్ ను ప్రవేశపెట్టింది. సుదీర్ఘ కసరత్తు అనంతరం ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ను ప్రవేశపెట్టారు. మొత్తం రూ.2,75,891 కోట్లతో బడ్జెట్ను ఆయన శనివారం శాసనసభలో ప్రవేశపెట్టారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు కాగా, మూలధన వ్యయం రూ.29,669 కోట్ల రూపాయలుగా పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల అమలుకు రూ. 53,196 కోట్లు ప్రతిపాదించినట్లు మంత్రి పేర్కొన్నారు. రైతుల రుణమాఫీపై సైతం ఆర్థిక శాఖ మంత్రి కీలక ప్రకటన చేశారు. ప్రతి పంటకు మద్దతు ధర కూడా అందిస్తామని భట్టి తన ప్రసంగంలో స్పష్టం చేసారు.తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రతిపాదించిన బడ్జెట్ లో పలు కీలక అంశాలను ప్రస్తావించింది. రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు, మూలధన వ్యయం రూ.29,669 కోట్లుగా ఉన్నట్టు మంత్రి పేర్కొన్నారు. కీలకమైన విద్యారంగానికి బడ్జెట్లో రూ. 21,389 కోట్లు కేటాయించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలుకు రూ. 53,196 కోట్లు ప్రతిపాదించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కేటాయింపు ఒక ప్రాథమిక అంచనా ప్రకారం మాత్రమే చేయడం జరిగిందన్నారు. హామీలకు సంబంధించిన విధివిధానాలను రూపొందించే పని ఇంకా కొనసాగుతున్నందున, అది పూర్తయిన వెంటనే అమలుకు అవసరమైన పూర్తి నిధులు కేటాయిస్తామని విక్రమార్క తెలిపారు. ఫీజు రీయింబర్స్మెంట్తోపాటు స్కాలర్ షిప్లను సకాలంలో అందజేస్తామన్నారు.బడ్జెట్ ప్రసంగంలో రైతుల రుణమాఫీపై భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చిన విధంగానే రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేయబోతున్నామని తెలిపారు. రూ. 2 లక్షల రుణమాఫీపై త్వరలోనే కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు. అందుకు విధివిధానాలను రూపొందిస్తున్నాం అన్నారు. ప్రతి పంటకు మద్దతు ధర కూడా అందిస్తామన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఓయూతోపాటు రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో మౌలిక సదుపాయాలకు రూ.500 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో రైతులకు 24 గంటలపాటు కరెంట్ అందించనున్నట్టు చెప్పారు. గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తామని తెలిపారు. ఇందుకోసం రూ.2,418 కోట్లు కేటాయిస్తున్నట్టు పేర్కొన్నారు.

రాష్ట్రంలో ట్రాన్స్కో, డిస్కమ్లకు రూ.16,825 కోట్లు కేటాయించినట్టు చెప్పారు. అలాగే ఈ బడ్జెట్లో గృహనిర్మాణ శాఖకు రూ.7,740 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలను నిర్వహించే టీఎస్పీఎస్సీకి బడ్జెట్లో రూ.40 కోట్లు కేటాయించినట్టు మంత్రి తెలిపారు. త్వరలోనే మెగా డీఎస్సీ ఉంటుందని మంత్రి చెప్పారు. త్వరలో 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ చేసి, నియామక పత్రాలు ఇస్తామని, గ్రూప్ -1లో 64 ఉద్యోగాలని చేర్చి భర్తీ చేయబోతున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు. ఇళ్లు లేనివారికి ఇల్లు, స్థలం ఉంటే ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సాయం చేయనున్నట్టు చెప్పారు. ఇందుకోసం కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి ఇవ్వబోతున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు.

# బడుగులకు వరం

- పేదల పక్షపాతి కాంగ్రెస్ సర్కార్ ● శుభవార్త చెప్పిన ప్రభుత్వం
- త్వరలో సర్కారు ఇళ్ల పథకం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: గూడు లేని పేదల కోసం ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క శనివారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత భట్టి విక్రమార్క తొలిసారిగా బడ్జెట్ ప్రవేశపెట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూలని ప్రజలను వచ్చిందనన్నారు. తమ పార్టీ ఆరు గ్యారింటీల్లో భాగంగా ఈ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కూడా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని చెప్పారు.స్థలం ఉంటే ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామన్నారు. జాగ లేని వారికి ఇళ్లు కట్టించి ఇస్తామని పేర్కొన్నారు. ఇందుకు కోసం రాష్ట్ర నిధులతో పాటు కేంద్ర నిధులు వినియోగించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఈ బడ్జెట్ లో రూ. 7,740 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో చాలా మంది ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారని.. వారి కలను నెరవేరుస్తామని భట్టి స్పష్టం చేశారు. తెలంగాణలో కొత్త నిర్మించబోయే పబ్లిక్ స్కూళ్లకు రూ. 500 కోట్లు కేటాయించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కొన్ని నియోజకవర్గాల్లోనే డబులు బెడ్ నిర్మించింది.ఎక్కువగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నిర్మించారు. కొంత మందికి డబుల్ బెడ్ రూంల పంపిణీ కూడా జరిగింది. అయితే అర్హులకు కాకుండా అనర్హులకు ఇచ్చారని ఆరోపణలు వచ్చాయి. అలాగే తెలంగాణ వారికి కాకుండా ఆంధ్రవారికి కూడా డబుల్ బెడ్ రూంలు ఇచ్చారని విమర్శలు వచ్చాయి. దీంతో బీఆర్ఎస్ పై వ్యతిరేకత పెరిగినట్లు విశ్లేషకులు చెబుతున్నారు.ఈ బడ్జెట్ లో యూనివర్సిటీల్లో సదుపాయాల కోసం రూ. 500 కోట్లు , గృహ నిర్మాణానికి రూ. 7540 కోట్లు కేటాయించనున్నట్లు భట్టి వివరించారు. బీసీ సంక్షేమం కోసం రూ.8000 వేల కోట్లు.. గురుకులాల సొంత భవనాల కోసం రూ. 1546 కేటాయిస్తామని భట్టి విక్రమార్క చెప్పారు.

## మూసీ నది సుందరీకరణకు బడ్జెట్‌లో రూ.1000 కోట్లు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః 2024-2025 సంవత్సరానికిగాను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రూ.2,75,891 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు కాగా.. మూలధన వ్యయం రూ.29,669 కోట్లుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇదే తొలి బడ్జెట్ కావడం గమనార్హం. ఈ తొలి బడ్జెట్‌ను భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో మూసీన నది సుందరీకరణ, అభివృద్ధికి రూ.1000 కోట్లు కేటాయించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మూసీ నది రివర్ ఫ్రంట్ అభ్భివృద్ధిపై సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టినట్టు తెలిపారు. లండన్ థేమ్స్ నదిలా మూసీ నదిని అభివృద్ధి చేయనున్నట్టు చెప్పారు. పాదచారుల జోన్‌లు, చిల్డ్రన్స్ థీమ్స్ పార్కులు, ఎంటర్ టైన్ మెంట్ జోన్లు ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. పర్యావరణ పద్దతిలో మూసి నదిని అభివృద్ధి చేస్తామని భట్టి తెలిపారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలను నిర్వహించే టీఎస్పీఎస్సీకి బడ్జెట్‌లో రూ.40 కోట్లు కేటాయించినట్టు మంత్రి తెలిపారు. త్వరలోనే మెగా డీఎస్సీ ఉంటుందని మంత్రి చెప్పారు.

త్వరలో 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ చేసి, నియామక పత్రాలు ఇస్తామని, గ్రూప్ -1లో 64 ఉద్యోగాలని చేర్చి భర్తీ చేయబోతున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు.

# దుబారాకు చెక్

- ద్రవ్య లోటు 33 వేల కోట్లు ● అంచనా వ్యాయం సవరణ
- కేంద్ర బడ్జెట్ అనంతరం రాష్ట్రంలో పూర్తిస్థాయి బడ్జెట్
- చిత్తశుద్ధితో పథకాలకు కేటాయింపులు చేశాం
- డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్ర ఆర్థిక మంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టీ విక్రమార్క వచ్చే 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను శాసనసభలో ప్రవేశపెట్టి నూతన ఆర్థిక శకానికి శ్రీకారం చుట్టారు.ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరానికి 2లక్షల 24వేల 625 కోట్ల రూపాయలుగా మొత్తం అంచనా వ్యయాన్ని సవరించినట్లు ప్రకటించారు. ఈ మేరకు 9వేల 31కోట్ల రూపాయలను రెవెన్యూ ఖాతాలో మిగులు గాను పేర్కొన్న ఆర్థిక మంత్రి 33వేల 786కోట్ల రూపాయలను ద్రవ్యలోటుగా వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టిన తర్వాత రాష్ట్రంలో పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెడతామన్నారు.

దుబారా వ్యయాన్ని తమ ప్రభుత్వం గణనీయంగా తగ్గిస్తుందని, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా ప్రభుత్వ విధానాలు ఉంటాయని, ఆ మేరకు బడ్జెట్ ప్రతిపాదనలు చేశారు. వాస్తవ రాబడులను అంచనా వేసి అందుకు అనుగుణంగానే పథకాలకు చిత్తశుద్ధితో కేటాయింపులు చేసినట్లు చెప్పారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని హామి ఇచ్చారు. ఇందుకోసం 1 కోటి 29 లక్షల దరఖాస్తులు అందాయన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అమలు చేసిన అనంతరం ఆర్టీసీకి అవసరమైన నిధులను అదనంగా మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహాలక్ష్మి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, యువ వికాసం వంటి హామీల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు.

ఈ పథకాల అమలుకు బడ్జెట్ లో 53 వేల 196 కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. ఈ కేటాయింపు ప్రాథమిక అంచనా అని అవసరమైన పూర్తి నిధులను తిరిగి కేటాయిస్తామని చెప్పారు. పారిశ్రామిక రంగానికి 2 వేల 543 కోట్ల రూపాయల అంచనా వ్యయాన్ని మంత్రి ప్రతిపాదించారు.ఐటి సేవల రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను తగిన రీతిలో వినియోగించుకుంటామని చెబుతూ 774 కోట్ల రూపాయలను కేటాయించారు.

పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 40వేల 80కోట్ల రూపాయల వ్యయాన్ని ప్రతిపాదించారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ ద్వారా మూసీ ప్రక్షాళలను చేపట్టి పరివాహక ప్రాంతాన్ని ఉపాధి కల్పనా జోన్ గా మార్చనున్నట్లు ఇందుకు వెయ్యి కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రభుత్వం కట్టుబడి వుందని రాష్ట్రాన్ని మూడు జోన్లుగా ప్రభుత్వం భావిస్తోందని చెబుతూ వురపాలక శాఖ కు 11వేల 692కోట్ల రూపాయలను ప్రతిపాదించారు.

వ్యవసాయ రంగానికి 19వేల 746కోట్ల రూపాయలను కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ, గురుకులాల భవన నిర్మాణాలకు 1వెయ్యి 250కోట్ల రూపాయలను కేటాయిస్తున్నట్లు, ఎస్సీ సంక్షేమానికి 21వేల 874కోట్ల రూపాయలు, ఎస్టీ సంక్షేమానికి 13వేల 313కోట్ల రూపాయలను, మైనారిటి సంక్షేమానికి 2వేల 262కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. బిసి సంక్షేమానికి 8వేల కోట్ల రూపాయలను కేటాయించిన మంత్రి ఇందులో 15వందల 46కోట్ల రూపాయలను గురుకులాల సొంత భవనాలకు ఖర్చు చేయనున్నట్లు ప్రకటించారు.

విద్యారంగంలో ప్రయోగాత్మకంగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేసేందుకు 5 వందల కోట్లు రూపాయలు సహా విద్యారంగానికి 21 వేల 389 కోట్ల రూపాయలను కేటాయించారు. విశ్వ విద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 5 వందల కోట్ల రూపాయలను కేటాయించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పరిధిని 10 లక్షల రూపాయల ఉచిత వైద్యానికి విస్తరించినట్లు వైద్య రంగానికి 11 వేల 5 వందల కోట్ల రూపాయలను కేటాయించినట్లు చెప్పారు.

200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలుకు ఈ బడ్జెట్ లో 2 వేల 418 కోట్ల రూపాయలను ప్రతిపాదలను కేటాయించినట్లు మొత్తంగా 16 వేల 825 కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిన మంత్రి 7 వేల 740 కోట్ల రూపాయలను ప్రతిపాదించారు.

నీటిపారుదల శాఖకు 28 వేల 24 కోట్ల రూపాయలను కేటాయించారు. ప్రాణహిత చేవెళ్ళ ప్రాజెక్టును పూర్తి చేసి ఎగువ ఆదిలాబాద్ లాంటి జిల్లాలకు సాగునీరు ఇచ్చేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, కృష్ణా గోదావరి జలాల్లో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడి తీరుతామని చెప్పారు.

# యూపిఎఫ్ మహాధర్నా వాయిదా

- త్వరలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటన
- అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మహాధర్నా వాయిదా

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: బీసీ హక్కుల సాధన తో పాటు అసెంబ్లీ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ప్రతిష్టింపజేయాలన్న డిమాండ్‌తో భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా ఈనెల 12వ తేదీన తలపెట్టిన మహా ధర్నా వాయిదా పడింది.అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో మహాధర్నాను వాయిదా వేయాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ నిర్ణయం తీసుకుంది. త్వరలో మరో తేదీ మరో ప్రకటిస్తామనీ, భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని యుపిఎఫ్ నాయకులు తెలిపారు.

# బంజారాల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ జయంతి

- 15న సెలవు ప్రకటించిన ప్రభుత్వం
- తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో ఈ నెల 15న సెలవును ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 15న ఐచ్ఛిక సెలవు దినంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఈ నెల 15న బంజారాల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి జరగనుంది. అందువల్ల ఆ రోజున సెలవు ప్రకటిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటి రెడ్డి వెంకటరరెడ్డి మీడియా వేదికగా శనివారం ఈ విషయాన్ని వెల్లడించడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వచ్చే ఏడాది సంత్ సేవాలాల్ జయంతి నాటికి తెలంగాణ రాజధాని హైదరాబాద్లో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇక, రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా గిరిజనుల అభివృద్ధి కోసం రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక చర్యలు కూడా తీసుకుంటుందని ఆయన అన్నారు. హైదరాబాద్లోని ట్యాంక్ బండ్పై సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి స్పందించడం జరిగింది.అనంతపురం జిల్లా గుత్తి సమీపంలోని గొల్లలదొడ్డి దగ్గరున్న సేవాగఢ్లో బంజారాల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మించారని తెలుస్తోంది. సంత్ సేవాలాల్1739 ఫిబ్రవరి 15న పుట్టారు. ఆయన గొప్ప సంఘ సంస్కరణవాది. ఆధ్యాత్మిక గురువు. సంత్ సేవాలాల్ జగదంబకు భక్తుడు. సంత్ సేవాలాల్ మహారాజ్ ఓ బ్రహ్మచారి. ఆయన విశిష్ట బోధనలతో యశస్సును పొందారు.సంత్ లాల్ బంజారాల హక్కులు, నిజామ్, మైసూరు పాలకుల దాష్టీకాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారు. ముఖ్యంగా 18వ శతాబ్దంలో సాగిన పోరాటంలో సంత్ సేవాలాల్ ముఖ్యపాత్ర పోషించారు. అంతేకాకుండా బ్రిటిషులు, ముస్లిం పాలకుల ప్రభావాలకు గురికాకుండా, బంజారాలు ఇతర ఆచారాలను, సంప్రదాయాల్లోకి మారకుండా సంత్ సేవాలాల్ ఎంతగానో కృషిచేశారు. బంజారాల ఆచారాలు, కట్టుబాట్లు, విభిన్నమైన దుస్తులతో తమ ప్రత్యేకతను నిలుపుకుంటున్నారంటే అది సంత్ సేవాలాల్ చేసిన కృషే. అందుకే, బంజారాలు ఆయన్ను దైవంతో భావించి ప్రతిఏటా ఆయన జయంతిని ఎంతో వైభవంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించింది.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
టెండరు ప్రకటన
నిట్ నెం. 32/PA to EE/NLG/2023-24, తేది: 07-02-2024
పనుల సంఖ్య 1. పని పేరు: పోలేపల్లి పిడబ్ల్యుడి రోడ్డు నుండి నల్గొండలో కి.మీ 0/0 నుండి 15/0 వరకు యాపలబెతండా రహదారికి రోడ్డు భద్రత జోక్యాలను అందించడం. మొత్తం అంచనా విలువ: 14.48 లక్షలు. బిడ్ డాక్యుమెంట్స్ సమర్పించుట మరియు టెండర్ డాక్యుమెంట్స్ డౌన్‌లోడ్ తేది: 09-01-2024 మ॥ 3.30 గం॥ల నుండి 16-01-2023 మ॥ 3.30 గం॥ల వరకు. టెక్నికల్ బిడ్ తెరచు తేది: 16-01-2024 మ॥ 4.00 గం॥ల వరకు. ప్రైస్ బిడ్ తెరచు తేది: 16-01-2024 మ॥ 5.00 గం॥లకు. టెండర్ డాక్యుమెంట్‌లు 09.01.2024 నుండి 16.01.2024 మధ్య ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్‌లో అందుబాటులో ఉంటాయి. టెండర్ యొక్క చెల్లుబాటు టెండర్ ప్రచురించబడిన తేది నుండి (7) రోజులు ఉంటుంది. వివరాలను @www.tender.telangana.gov.in లోకి లాగిన్ చేయడం ద్వారా చూడవచ్చు.
DIPR.RO.No.2662-DP/CL/Advt/1/2023-24, Dt : 10-02 -2024
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (ఆర్&బి) డివిజన్, మిర్యాలగూడ

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
GHMC
మల్కాజిగిరి సర్కిల్ - 28
నిట్ నెం.39/EE-28/SBZ/GHMC/2023-24, తేది: 08-02-2024
పని పేరు: మెయింటెనెన్స్ వర్క్స్ ఇతరములు - 1. అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 5.00 లక్షలు. బిడ్స్ సమర్పించుటకు ప్రారంభ తేది మరియు సమయం : 08-02-2024 మ॥ 5.00 గం॥లకు. బిడ్స్ సమర్పించుటకు ముగింపు తేది మరియు సమయం: 15-02-2024 మ॥ 5.00 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెల్: 9154796465. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా http://www.tender.telangana.gov.in/ వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. 28, GHMC
DIPR.RO.No.10319-PP/CL/Advt/1/2023-24 , Dt : 10-02-2024

# అందుబాటులోకి మరో 100 కొత్త బస్సులు

- మహాలక్ష్మి పథకం కోసం 90 ఎక్స్ ప్రెస్ బస్సులు ● హైదరాబాద్-శ్రీశైలం రూట్‌లో తొలిసారిగా 10 ఏసీ రాజధాని సర్వీసులు ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మహాలక్ష్మి పథకం అమలు వల్ల పెరిగిన రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ ఏడాది జూన్ నాటికి 1325 బస్సులను దశలవారీగా వాడకంలోకి తెచ్చేలా ప్లాన్ చేసింది. అందులో 712 పల్లె వెలుగు, 400 ఎక్స్ ప్రెస్, 75 డీలక్స్, 138 లహరి/రాజధాని బస్సులున్నాయి. వాటిలో ఇప్పటికే కొన్ని బస్సులను వాడకంలోకి తెచ్చిన సంస్థ.. తాజాగా మరో 100 బస్సులను ప్రారంభించింది. హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం 100 కొత్త బస్సులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీతక్కతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన 60 రోజుల వ్యవధిలోనే 15 కోట్ల మంది మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించగా.. అందుకు సంబంధించిన రూ.535 కోట్ల చెక్ ను మహిళలతో కలిసి టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్‌కి ముఖ్యమంత్రి అందజేశారు. అంతకముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిదని కొనియాడారు. ఆర్టీసీని ఆర్థికంగా బలోపేతం చేసే ఉద్దేశంతోనే మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు సౌకర్య పథకాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా తొలి ప్రభుత్వ హామీని అమలు చేసింది ఆర్టీసీ కార్మికులేనని అన్నారు. ప్రకటించిన 48 గంటల్లోనే పథకాన్ని విజయవంతంగా అమలుచేసిన ఆర్టీసీ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. మహాలక్ష్మి పథకం అమలు వల్ల రోజుకు సగటున రూ.13 కోట్లు, ప్రతి నెల రూ.300 నుంచి 400 కోట్లు భారం పడుతున్నా.. వెనకడుగు వేయకుండా ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. త్వరలో జరగబోయే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. కొత్తగా అందుబాటులోకి వస్తోన్న ఈ 100 బస్సుల్లో.. 90 ఎక్స్ ప్రెస్ బస్సులున్నాయని, ఇవి మహాలక్ష్మి-ఉచిత బస్సు ప్రయాణ స్కీంకు ఉపయోగపడతాయన్నారు. అలాగే, శ్రీశైలం ఘాట్ రోడ్డుకు అనుగుణంగా నడిచే 10 ఏసీ రాజధాని బస్సులను తొలిసారిగా సంస్థ ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. ఆర్టీసీ సిబ్బందికి పెండింగ్ బకాయిలను పరిష్కరించేందుకు రూ.280 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మహాలక్ష్మి పథకం వల్ల పెరిగిన రద్దీకి అనుగుణంగా 2200 కొత్త బస్సులకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, అందుకు సహకరించాలని ముఖ్యమంత్రి గారిని టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనర్ కోరారు. కొత్త బస్సుల కొనుగోలుకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. మహాలక్ష్మి పథకం అమలు చేయడంతో ప్రతి ఆర్టీసీ బస్సు నిండుగా తిరుగుతోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మహాలక్ష్మి అమలుకయ్యే నిధులను ఎప్పటికప్పుడు టీఎస్ఆర్టీసీకి చెల్లిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఆర్టీసీ సిబ్బంది అద్భుతంగా అమలు చేస్తున్నారని ప్రశంసించారు. ఆర్టీసీ కార్మికుల్లో ఎక్కువ మంది పేద, మధ్యతరగతి వారే ఉంటారని, వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సంస్థను లాభాల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకుంటోందని పేర్కొన్నారు.

HARIOM
హరిఓం పైప్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
CIN:L27100TG2007PLC054564
నమోదిత కార్యాలయం: 3-4-174/12/2, సమర్పన్, 1వ అంతస్తు, స్పెన్సర్స్ లేన్ ప్రక్కన,పిల్లర్ నెం. 125, అత్తాపూర్, హైదరాబాద్ - 500048, తెలంగాణ, ఇండియా.
Website: www.hariompipes.com;Email:cs@hariompipes.com;Phone: 040-24016101
డిసెంబర్ 31, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు సంబంధించిన అన్-ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాల సంగ్రహం.
(లక్షల్లో గణాంకాలు EPS తప్ప)

| Sr. నెం. | వివరములు | మూడు నెలల అంతానికి | | | తొమ్మిది నెలల అంతానికి | | సంవత్సరాంతానికి |
|---|---|---|---|---|---|---|---|
| | | డిసెంబర్ 31, 2023 (ఆడిట్‌కాని) | సెప్టెంబర్ 30, 2023 (ఆడిట్‌కాని) | డిసెంబర్ 31, 2022 (ఆడిట్‌కాని) | డిసెంబర్ 31, 2023 (ఆడిట్‌కాని) | డిసెంబర్ 31, 2022 (ఆడిట్‌కాని) | మార్చి 31, 2023 (ఆడిట్‌అయిన) |
| 1. | మొత్తం ఆదాయం | 28,199.32 | 30,309.63 | 12,295.80 | 82,631.60 | 39,283.45 | 64,446.03 |
| 2 | EBITDA | 3,459.43 | 3,678.06 | 1,857.59 | 10,060.43 | 5,114.85 | 8,263.15 |
| 3. | పన్నుకు ముందు నికర లాభం/ (నష్టం). | 1,379.62 | 2,022.75 | 1,405.38 | 5,377.03 | 3,926.51 | 6,282.66 |
| 4 | పన్ను తర్వాత నికర లాభం/ (నష్టం). | 981.28 | 1,477.62 | 1,014.96 | 4,003.02 | 2,895.77 | 4,620.80 |
| 5. | కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం | 983.99 | 1,480.33 | 1,013.50 | 4,011.14 | 2,891.40 | 4,631.63 |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 2,761.84 | 2,761.84 | 2,547.62 | 2,761.84 | 2,547.62 | 2,761.56 |
| 7. | ఇతర ఈక్విటీ | ---- | ---- | ---- | 41,952.79 | 22,963.21 | 34,755.10 |
| 8 | ఒక్కో షేరుకు 8 ఈమింగ్స్ (ఒక్కొక్కటి ముఖ విలువ రూ.10/-) (కార్యకలాపాలను కొనసాగించడం మరియు నిలిపివేయడం కోసం) ప్రాథమిక (రూ.) డైల్యూటెడ్ (రూ.) | 3.55<br>3.17 | 5.35<br>4.77 | 3.98<br>3.98 | 15.86<br>12.92 | 11.47<br>11.47 | 18.30<br>18.29 |

గమనికలు:
1. EPS డిసెంబర్ 31,2023, డిసెంబర్ 31,2022తో ముగిసిన త్రైమాసికానికి మరియు తొమ్మిది నెలలకు మరియు సెప్టెంబర్ 30, 2023తో ముగిసిన త్రైమాసికానికి వార్షికం కాదు.
2.పైన ఉన్నది SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్స్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు ఫైల్ చేసిన ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్. ఎక్స్ఛేంజిలు అంటే www.bseindia.com/www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.hariompipes.com
స్థలం: హైదరాబాద్
తేది: ఫిబ్రవరి 09, 2024
డైరెక్టర్ల బోర్డు తరపున మరియు తరపున
హరిఓం పైప్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
సం/-
రూపేష్ కుమార్ గుప్తా
మేనేజింగ్ డైరెక్టర్
DIN:00540787

సూర్య
విజయవాడ
ఆదివారం
11 ఫిబ్రవరి 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

ఇటీవల మైక్రోసాఫ్ట్ ప్రవేశపెట్టిన "ఛాట్ జిపిటీ (ఛాట్ జెనరేటెడ్ ప్రీ-ట్రేయిన్డ్ ట్రాన్స్‌ఫార్మర్)" యాప్ "టాక్ ఆఫ్ ది టౌన్" అవుతున్నది. ప్రవేశ పెట్టిన తొలి ఐదు రోజుల్లోనే ఛాట్ జిపిటీ యాప్ వినియోగదారులు ఒక మిలియన్‌కు చేరుకున్నారు. విద్యావేత్తలు ఇలాంటి కృత్రిమ మేధ, ఏఐ ఆధారిత యాప్ పట్ల తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ మాడల్ ప్రస్తుత విద్యా వ్యవస్థను, గూగుల్ సర్చ్ యాప్ వ్యాపారాన్ని నిర్వీర్యం చేయవచ్చని వాపోతున్నారు. మన విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, సమస్యల పరిష్కార నైపుణ్యాలపై ముప్పేట దాడి చేసేదిగా ఉందని హెచ్చరిస్తున్నారు. గతంలో గణిత పాఠాలు బోధించే ఉపా ధ్యాయులు 1 నుంచి 20 టేబుల్స్ కంఠస్థం చేయడానికి విద్యార్థులను ప్రోత్స హించడం, నేర్చుకున్న పిల్లలు సగర్వంగా ఫీల్ కావడం మనకు అనుభవం. తరు వాత కాలిక్యులేటర్ కనిపెట్టడంతో పిల్లల్లో గణిత టేబుల్స్ నేర్చికోవలసిన అవసరం తగ్గిపోయింది. శాస్త్రసాంకేతిక వృితో పాటు విద్యార్థులకు పరీక్షల నిర్వహణ పద్ధతుల్లో కూడా మార్పులు వచ్చాయి. అనంతరం అంతర్జాల సహా యంతో గూగుల్ సర్చ్ విప్లవం కాలిక్యులేటర్‌ను పక్కకుతోస్తూ ఉప్పెనలా మన ముందుకు వచ్చింది. గూగుల్ సర్చ్ రావడంలో యువతలో చదవడం, నేర్చు కోవడం అనే అలవాటు తప్పిపోతున్నది. గూగులమ్మ ఒడిలో చేరిన యువత పుణ్యాన

## -ఆలోచన నైపుణ్యాలను హరిస్తున్న ఛాట్ జిపిటీ

ప్రపంచవ్యాప్తంగా పుస్తకాల షాపుల్లో గిరాకీ తగ్గడం, బుక్ స్టోర్స్ మూత పడడం చూసాం. ఇంటర్నెట్ విప్లవంతో సమాజంలో చదవడానికి నూతన గూగులమ్మ తలుపులు తెరుచుకున్నాయి. ప్రతి చిన్న విషయ పరిజ్ఞానానికి స్మార్ట్‌ఫోన్ సహాయంతో గూగుల్ సైట్ తెరవడం చిన్న పిల్లలకు కూడా అలవాటు అయ్యింది. యునైటెడ్ స్టేట్స్ మెడికల్ లైసెన్సింగ్ ఎగ్జామ్(యూయ-స్‌యంయల్‌ఈ) నిర్వహిం చిన పరీక్షలో ఛాట్ జిపిటీ యాప్ 60 శాతానికి పైగా మార్కులతో నెగ్గడం (52.4 శాతం నుంచి 75.0 శాతం వరకు) ఆశ్చర్యంగా ఉందని నిపుణులు తెలుపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే పరీక్షల్లో అత్యంత కఠిన, ప్రమాణాలతో కూడిన పరీక్షగా యూయస్‌యంయల్‌ఈకి పేరుంది. ఈ పరీక్షలో స్టెప్-1, 2సికె, 3 లాంటి దశలు ఉంటాయి. ఈ పరీక్షలో నెగ్గిన వారికి మాత్రమే యూయస్‌లో మెడికల్ లైసెన్సులు ఇవ్వబడతాయి. మెడికల్ విద్యార్థులు, ఫిజీసియన్ల విషయ పరిజ్ఞానాన్ని (బయోకెమిస్ట్రీ, డయగ్నాసిస్, బయోఎథిక్స్ లాంటి మెడికల్ రంగాల్లో) తెలుసుకోవడానికి ఈ పరీక్షలు ఉపయోగపడు తున్నాయి. విద్యార్థుల్లో గూగుల్ సర్చ్‌తో కాపీ, పేస్ట్ కల్చర్ విపరీతంగా పెరిగిపో యింది. ఈ నేపథ్యంలో విద్యార్థుల పరీక్ష విధానాల్లో మార్పులు అనివార్యం అయ్యాయి. ఆన్‌లైన్ పరీక్షలతో సంప్రదాయ వ్రాసే కళ అడుగంటింది. నేడు ప్రశ్నాపత్రంలో ఇవ్వబడిన పేరాను చదివి దానిలో దాగిన సమాధానాలను వెతికి రాయమని అంటున్నారు. ఈ విచిత్ర సంధి కాలంలో నేడు "ఛాట్ జిపిటీ" యుగం వేగంగా దూసుకువచ్చింది. 'కృత్రిమ మేధ' ఆధారిత 'ఛాట్ జిపిటీ' ద్వారా మానవ స్పందనల వలె సమాధానాలు క్షణాల్లో వస్తున్నాయి. సంక్లిష్ట ప్రశ్నలకు సహితం క్షణాల్లో సరైన సమాధానాల స్పందనలు కనబడుతున్నాయి. గూగుల్ సర్చ్‌తో వెబ్ పేజీల్లో అడిగిన సమాచారం అందుబాటులోకి వచ్చింది. నేడు 'ఛాట్ జిపిటీ' యాప్ ద్వారా అడిగిన ప్రశ్నకు నిపుణులు ఇచ్చే సమాధానాల వలె ఖచ్చితమైన పరిశోధనాత్మక సమాధానాలు కళ్ల ముందు కనబడుతున్నాయి. దీనికి ప్రత్యామ్నాయంగా గూగుల్ కూడా "బార్డ్(బిఏఆర్‌డి)" అనే యాప్‌ను ప్రవేశపెట్టింది. ఇదే తరహాలో చైనా కూడా "బైడూ" అనే యాప్‌కు రూపకల్పన చేస్తున్నది. ఈ యాప్ ఆవిష్కరణతో యువత లో 'థింకింగ్ స్కిల్స్'కు ప్రమాదం ఏర్పడనుంది. ప్రపంచవ్యాప్తంగా పలు యూనివర్సిటీలు, విద్యాసంస్థలు ఇప్పటికే ఛాట్ జిపిటీ యూప్ వాడకాన్ని నిషేధించే స్థాయికి చేరింది. ఛాట్ జిపిటీ యాప్ వాడకంతో విద్యార్థుల్లో ఆలోచనాశక్తి తగ్గడంతో పాటు ఉపాధ్యాయుల బోధన అవసరాలైన లెసన్ ప్లాన్లు, అసైన్మెంట్లను కూడా ఈ యాప్ అందించనున్నది. దీనితో ఉపాధ్యాయులపై పని భారం తగ్గడంతో పాటు సమయం ఆదా కావడానికి ఆస్కారం ఏర్పడింది. ఛాట్ జిపిటీ యాప్‌ను అతిగా వాడిన యువతలో క్రిటికల్ థింకింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్ క్షిణించనున్నాయి. విద్యార్థుల్లో సృజనశీల ఆలోచనల సామర్థ్యాలకు తలుపులు మూయబడతాయి. ఛాట్ జిపిటీ ఇచ్చే సమాధానాలు కొన్ని సందర్భాల్లో పూర్తిగా సరైనవిగా ఉండకపోయినా విద్యార్థులు సర్దుకు పోవలసిన అగత్యం ఏర్పడవచ్చు. ఛాట్ జిపిటీ యాప్ వాడకంతో మానవీయ కోణం సమసిపోయి, సహానుభూతికి ప్రమాదం ఏర్పడుతుంది. అతిగా ఛాట్ జిపిటీ యాప్‌ను నమ్మితే వ్యక్తిలో ప్రేరణ స్థాయి తగ్గిపోయి, రాబోయే తరాల్లో మానవ తెలివి తేటలకు ప్రాధాన్యం తగ్గుతుంది. ఇలాంటి శాస్త్రసాంకేతిక ఆవిష్కరణలతో విద్యాసంస్థలు తమ మూల్యాంకనాలు, పరీక్షా విధానాలకు భారీ మార్పులు తోవలసి ఉంటుంది. ఛాట్ జిపిటీ యాప్ రాకతో భవిష్యత్తు విద్యా విధానంలో కలవరపరిచే ధోరిణిలా చోటు చేసుకోనున్నాయని విద్యావేత్తలు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఛాట్ జిపిటీ ప్రవేశంతో రానున్న రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ/వాంఛనీయ మార్పులు వస్తాయో ఇప్పుడే అంచనా వేయడం కష్టం. ఛాట్ జీపీటీతో సాంకేతిక విప్లవం ఆగిపోతుందని అనుకోరాదు. సమీప భవిష్యత్తులో ఆర్టిఫీష్యల్ జనరల్ ఇంటెలిజెన్స్(ఏజిఐ), ఎక్స్‌ప్లేనబుల్ ఏఐ(ఎక్స్‌ఏఐ), డీప్ రిఇన్ఫోర్సుడ్ లెర్నింగ్(డిఆర్‌యల్), ట్రాన్స్‌ఫర్ లెర్నింగ్ లాంటి పలు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీలు త్వరలో మన ముందుకు సునామీలా రానున్నాయి. ఏ ఆధునిక ఆవిష్కరణ జరిగినా మానవ మేధస్సుకా పదును పెట్టేదిగా ఉండాలని, ముఖ్యంగా విద్యావిధానంలో టెక్నాలజీ పాత్రకు సరిహద్దులు ఉండాలని విద్యావేత్తలు, నిపుణులు, సంబంధిత సమాజం కోరుకుంటున్నారు.

# రాహుల్ యాత్ర నిష్ప్రయోజనమా?

■ మోడీ ప్రభుత్వ ఓటమే లక్ష్యంగా భారత్ జోడో న్యాయయాత్ర ■ అస్సాంలో అడ్డంకులు సృష్టించిన ముఖ్యమంత్రి హిమంత బిశ్వాస్ శర్మ ■ పశ్చిమ బెంగాల్ లో కనీసం స్పందించని సిఎం మమతా బెనర్జీ ■ పైగా కాంగ్రెస్ కనీసం 40 సీట్లు అయినా గెలువగలదా అని సవాళ్లు ■ ప్రశాంత్ కిశోర్ సైతం రాహుల్ యాత్రకు ఇది సరైన టైమింగ్ కాదంటూ వ్యాఖ్యలు



-ఎల్ కృష్ణమోహన్
9705472099

కేంద్రంలో మోదీ ప్రభుత్వాన్ని ఓడించడానికి రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయయాత్రకు స్వీకారం చుట్టిన విషయం తెలిసిందే. భారత్ జోడో మొదటియాత్ర సాఫీగా సాగిపోయినా.. 2.0 యాత్ర మాత్రం అంత సాఫీగా జరగడం లేదు. అడుగడుగునా అడ్డంకులు ఏర్పడుతున్నాయి. మణిపూర్ నుంచి ముంబైలో ముగించాలనుకుంటున్న ఈ యాత్ర అస్సాంలోకి రాగానే పెద్ద ఎత్తున అడ్డంకులు సృష్టించాడు అక్కడి ముఖ్యమంత్రి హిమంత బిశ్వాస్ శర్మ. అటు నుంచి పశ్చిమ బెంగాల్‌లోకి ప్రవేశించగానే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా పెద్దగా స్పందించలేదు. ఇండియా కూటమిలో మిత్రపక్షమైన తమకు కనీసం మర్యాదపూర్వకంగానైనా సమాచారం ఇవ్వకుండా రాష్ట్రంలో ప్రవేశించారని ఆమె రాహుల్‌పై తన అక్కసును వెళ్లగక్కారు.

ఇవన్నీ ఒక ఎత్తయితే మమతా బెనర్జీ కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ 300 సీట్లలో పోటీ చేస్తామని ప్రగల్భాలు పలుకుతోంది. కనీసం 40 సీట్లు అయినా గెలువగలదా అని సవాలు విసిరారు. వారణాసిలో మోదీపై గెలిచి చూపించండంటూ సవాలు విసిరారు. బెంగాల్‌లో కాంగ్రెస్‌తో పొత్తు లేదని ఒక్క సీటు కూడా ఇవ్వమని తెగేసి చెప్పారు మమత.

ఇదిలా ఉండగా ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కూడా రాహుల్ భారత్ జోడో న్యాయయాత్రకు ఇది సరైన టైమింగ్ కాదని వ్యాఖ్యానించారు. జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాలు తెలిపారు. లోకసభ ఎన్నికలకు ముందు బిహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ బీజేపీ పంచన చేరడంతో ఇండియా కూటమికి ఇది మానసికంగా కోలుకోలేని దెబ్బ అని వ్యాఖ్యానించారు. అయితే బిహార్‌లో నితీష్ బీజేపీ జత కలవకపోతే బీజేపీ ఎక్కువ సీట్లలో పోటీ చేసేది. ఎక్కువ సీట్లలో కూడా గెలిచేది. అయితే ఇక్కడే బీజేపీ వ్యూహాత్మంకగా పావులు కదిపింది. ఈ యుద్ధంలో బీజేపీ ఓడిపోవడానికి కూడా సిద్ధపడింది.

నరేంద్రమోదీ నేతృత్వంలో బీజేపీ అజేయంగా ముందుకు సాగిపోతోంది. ప్రతిపక్షాలకు బీజేపీని ఓడించేందుకు పలుమార్లు అవకాశాలు వచ్చినా వాటిని సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఇక కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ లోకసభ ఎన్నికలకు రెండు నెలల ముందు భారత్ జోడో న్యాయయాత్ర ఎంచుకోవడం సరైన నిర్ణయం కాదు. యుద్ధంలో సైనికులు పోరాడుతుంటే ఆయన ఆర్మీ కమాండర్ హెడ్ క్వార్టర్స్‌లో ఉండాలి కానీ యావత్ దేశం చుట్టి రావడంలో అర్ధం లేదు. ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో ఆయన దిల్లీలో ఉండకుండా మణిపూర్‌లో ఉండటం కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం సరైంది కాదని ప్రశాంత్ అభిప్రాయపడ్డారు. అంతే కాకుండా లోకసభ ఎన్నికలకు తొమ్మిది నెలల ముందు ప్రతిపక్షాలు కూటమిగా ఏర్పడ్డం కూడా సరైంది కాదు. ఒక వేళ ప్రతిపక్షాలన్నీ కలిసి కూటమిగా ఏర్పడాలంటే కనీసం రెండు సంవత్సరాల ముందే దీనికి ఒక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. ఇక నితీష్ కుమార్ బీజేపీ పంచన చేరడానికి అసలు కారణం నితీష్ కుమార్ వల్ల బీజేపీకి పెద్దగా ఓట్లు సీట్లు వస్తాయని కాదు. నితీష్‌తో చేతులు కలపవడం వల్ల లోకసభ ఎన్నికల్లో బీజేపీకి వచ్చే సీట్లు కూడా పోతాయి. అదీ కాకుండా అతి తక్కువ సీట్లలో బీజేపీ పోటీ చేయాల్సి వస్తుంది. అయినా బీజేపీ ఇవేమీ పట్టించుకోకుండా .. ప్రతిపక్ష కూటమి ఇండియా బ్లాక్‌ను ముక్కలు చెక్కలు చేయడమే బీజేపీ అసలు వ్యూహం, ఇండియా కూటమి వ్యవస్థాపకుడు నితీష్ కుమార్. ముందుగా కూటమి నుంచి వ్యవస్థాపకుడిని లాగేస్తే ప్రతిపక్షాలను మానసికంగా దెబ్బకొట్టినట్లు అవుతుంది. బిహార్‌లో బీజేపీ గెలవదని కాదు. కుమార్ లేకుండా రాజకీయాలు చేయలేమని కాదు. బీజేపీకి రాష్ట్రంలోని వాస్తవాలు పక్కా గణాంకాలతో తెలుసు. ఇక్కడ బీజేపీ వ్యూహాత్మంగా ఈ యుద్ధంలో ఓడిపోవాలనే నితీష్‌తో జట్టుకట్టింది. 2019లో బీజేపీ బిహార్‌లో పోటీ చేసిన 17 సీట్లలో గెలిచింది. సాధారణంగా ఈ సారి సీట్లు పెంచుకోవాలనుకుంటుంది. చివరగా జరిగిన లోకసభ ఎన్నికల్లో బీజేపీ, జెడీయులో చెరో 17 సీట్లలో పోటీ చేశాయి. బీజేపీకి రాష్ట్రంలో మంచి పట్టు ఉంది. అయినా 17 సీట్లు గెలుచుకుంది. ఈ సారి జరిగే ఎన్నికల్లో 17 కంటే ఎక్కువ సీట్లను దక్కించుకోవాలనుకుంటుంది బీజేపీ. అయితే ఇక్కడ అసలు చిక్కల్లా నితీష్ కుమార్‌ను తమ వైపు తీప్పుకోవడంతో కొన్ని సీట్లు కోల్పోవాల్సి వస్తుంది. అలాంటప్పుడు బీజేపీ ఏరి కోరి ఎందుకు ఇంత పెద్ద తప్పటడుగు వేస్తుంది అని అందరూ అనుకుంటారు. వాస్తవానికి బీజేపీ ఇండియా కూటమిలోని మిత్రపక్షాలను మానసికంగా దెబ్బకొట్టాలనేది అసలు వ్యూహం. ప్రస్తుతం యావత్ దేశంలోని మీడియా మొత్తం ఇండియా బ్లాక్ ఫినిష్ అయ్యిందని బ్యానర్ వార్తల నుంచి ప్రత్యేక కథనాలు రాస్తున్నాయి. అదే బీజేపికి కావాలి. అన్నీ తెలిసే బీజేపీ నితీష్‌ను తమ అక్కున చేర్చుకుంది. ఒక్క సారి లోకసభ ఎన్నికలు ముగిసిన తర్వాత సీన్ పూర్తిగా మారిపోతుంది.

బీజేపీ క్రమంగా జెడి(యు)ను మింగేస్తుంది. 2017లో నితీష్‌కుమార్‌ను కౌగలించుకుంది. 2015 అసెంబ్లీ ఎన్నికల్లో కుమార్ విజయం తర్వాత మోదీకి సవాలు విసురుతాడని కుమార్‌ను పక్కకు తప్పించారు. బీజేపీ విషయానికి వస్తే నితీష్‌ను ఎప్పుడు ఎలా వాడుకోవాలో వారికి బాగా తెలుసు. ప్రస్తుతం ఆయనకు పెద్ద పీట వేశారు. ఆయనను తమ భుజాలపై వేసుకొని మోస్తున్నారు. ఆయన అవసరం ఉన్నంత వరకు అలానే కొనసాగిస్తారు. అటు తర్వాత ఇలాంటి నాయకులతో ఎలా వ్యవహరించాలో బీజేపీకి వెన్నతో పెట్టిన విద్య అని ప్రశాంత్ వ్యాఖ్యానించారు.

అయితే బీజేపీ వ్యూహాలు నితీష్‌కుమార్‌కు తెలవవని కాదు.. కానీ ప్రస్తుతం ఆయన నిస్సహాయుడు. ప్రస్తుతం నితీష్‌కు వయసు పైబడుతోంది. సరైన మద్దతు లేదు. ఏ పార్టీ కూడా ఆయనకు సహకరించదు. అలాగే వనరులు లేవు. మొత్తానికి చూస్తే ఆయన తన విశ్వసనీయతను తానే పోగొట్టుకున్నాడు. గత 18 సంవత్సరాల నుంచి ఆయన బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. ఇంకా ఉంటే ఒక సంవత్సరం లేదా రెండు లేదా అంత కంటే ఎక్కువ ఉండవచ్చు. ముఖ్యమంత్రి పదవి ద్వారా ఎంత లబ్ధి పొందాలో అంత పొందుతాడు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో నితీష్‌కు చెందిన జెడీయు 20 కంటే తక్కువ సీట్లు సాధిస్తుందని ప్రశాంత్ జోస్యం చెప్పారు.

ఇక మోదీ విషయానికి వస్తే ఆయనను ఓడించడానికి ప్రతిపక్షాలకు మంచి అవకాశాలు వస్తున్నా.. వాటిని ఉపయోగించుకోలే కపోతున్నా యి. ప్రతిపక్షాలకు కూడా అవకాశాలు వస్తాయి. ఇండియాలో ప్రతిపక్ష పార్టీలను తక్కువగా అంచనా వేయరాదు. ప్రతిపక్షపార్టీల కలయిక బలహీనంగా ఉండవచ్చు. కానీ ప్రతిపక్షాలు మాత్రం బలహీనం కానే కాదు. మనలో చాలా మంది మోదీ గత పది సంవత్సరాల నుంచి ఏకచాత్రాధిపత్యంగా తిరుగులేని నాయకుడి పరిపాలించాడని అనుకుంటాం. అది వాస్తవం కాదు. ప్రతిపక్షాలకు మోదీని మట్టి కరిపించడానికి ఇప్పటి వరకు కనీసం మూడు చక్కటి అవకాశాలు వచ్చాయి. ఒకటి 2015లో దిల్లీ ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు, అటు తర్వాత 2016లో బిహార్‌లో ఓడిపోయింది. అప్పుడు పెద్ద నోట్ల దెబ్బకు 2018లో కూడా బీజేపీ ఓడిపోయింది. అప్పుడు ప్రతిపక్షాలన్నీ కలిసి బీజేపీపై ఒత్తిడి పెంచాల్సింది. అప్పుడు ప్రతిపక్షాలన్నీ చోద్యం చూశాయి. దీంతో తగ్గినట్టే తగ్గిన బీజేపీ తిరిగి పుంజుకుంది. ఎవరైతే బీజేపీని వ్యతిరేకించారో అలాంటి వారిని ప్రతిపక్షాలు తమ వైపు ఆకర్షించడానికి ప్రయత్నించలేదు.

బీజేపీకి సంస్థాగతంగా ఆర్ఎస్ఎస్ నుంచి బలమైన మద్దతు ఉన్నప్పటికి బీజేపీ ఓట్ షేరు కేవలం 38 శాతం మాత్రమే. ఇక 62 శాతం ఓట్లను సాధించడం అతి పెద్ద సవాలు అని కేవలం బద్ధకస్తులు మాత్రమే అంటారు. కేవలం ఒక గదిల కూర్చుని 62 శాతం ఓట్లను సాధించడ కష్టం అని చెప్పేవారితో అయ్యే పనికాదు. పట్టుదలతో క్షేత్రస్థాయిలో గట్టిగా ప్రచారం చేస్తే సాధించవచ్చు. తన సలహా ఏమిటంటే ప్రతిపక్షాలన్నీ కలిసి గట్టిగా 60 శాతం సాధించాలని కృషి చేస్తే కనీసం 36 నుంచి 37 శాతం ఓట్లను రాబట్టవచ్చు. అప్పుడు బీజేపీకి గట్టి పోటీ ఇవ్వవచ్చునని సలహా ఇచ్చారు. ప్రతిపక్షాలన్నీ బద్ధకస్తులని.. లోకసభ ఎన్నికలకు తొమ్మిది నెలల ముందు ఇండియా కూటమిని ప్రారంబించారు. అదే ఈ పెద్ద మనుషులు రెండేళ్ల క్రితమే కూటమిని ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు ముగిసిన వెంటనే మొదలుపెట్టి ఉంటే బాగుండేది. బెంగాల్‌లో బీజేపీ దెబ్బతింది. అప్పుడు ఇదే ప్లాన్ చేసి ఉంటే బాగుండేది. ఇక మోదీ ప్లాన్ విషయానికి వస్తే అయోధ్యలో రామాలయం గురించి రెండేళ్ల క్రితం ప్రణాళిక రూపొందించారు .జూన్ 2023లో ఇండియా కూటమి ఏర్పడిన తర్వాత నుంచి ఇప్పటి వరకు ఒక్క బహిరంగ సభ కూడా పెట్టలేదు. ఇండియా కూటమి పనిచేసింది కేవలం ఆరు రోజులు మాత్రమే. వాటిలో టీ-కాఫీ బ్రేక్‌లకే సరిపోయిందన్నారు ప్రశాంత్ కిశోర్.

ఇక ఇండియాలో ప్రతిపక్షాలు అట్టడుగు ప్రజల సంక్షేమంపై దృష్టి పెట్టాలి. ఎందుకంటే మోదీ ప్రభుత్వం దేశంలోని మెజారిటి ప్రజల ఆకాంక్షలను తీర్చలేదు. కాబట్టి దేశంలోని అట్టడుగు వర్గాల తరపున ప్రతిపక్షాలు పోరాటం చేస్తే బలమైన మోదీని కూడా ఓడించడం అసాధ్యమేమీ కాదు.. మరి ప్రతిపక్షాలకు ప్రశాంత్ సలహాలు కనువిప్పు కలిగిస్తాయో లేదో వేచి చూడాల్సిందే.

# ఆచరణ బాటలో "ఉమ్మడి పౌర స్మృతి"

■ అమలుకు సిద్ధమవుతున్న అస్సాం, రాజస్థాన్,మధ్యప్రదేశ్ రాష్ట్రాలు
■ వివాహం, విడాకులు,దత్తత మొదలైన పౌర జీవితాన్ని ప్రభావితం షురూ
■ బీజేపీ చిరకాల వాంఛ. ఆవాంఛ సాకరమయ్యే దిశగా అడుగులు
■ ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులో గిరిజనులకు మినహాయింపు
■ అయోధ్యలో రామాలయం నిర్మాణం పూర్తి కావటంతో జోరుమీదున్న కమలనాధులు



డా.కోలాహలం రామ్ కిశోర్.
9849328496.

స్సాం, రాజస్థాన్,మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఏది ఏమైనా 'ఉమ్మడి పౌరస్మృతి' అనే దానిని మనదేశంలో అమలు చేయాలి అనేది బీజేపీ చిరకాల వాంఛ. ఆవాంఛ సాకరమయ్యే దిశగా వడివడిగా దాని అడుగులు పడుతున్నాయి. బీజేపీ ఎంతో కాలంగా కలలు కంటున్న ముఖ్యమైన లక్ష్యాలను గత పదేళ్ళలో చాలా వరకు నెరవేర్చుకోగలిగింది. ముఖ్యంగా మొన్న అయోధ్యలో రామాలయం నిర్మాణం పూర్తి కావటంతో బీజేపీ మంచి జోరుమీద ఉంది. ఇప్పటికే కాశ్మీర్ కి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని 370 అధికరణాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసి ఘన విజయం సాధించింది. ఇప్పుడు ఉత్తరాఖండ్ లోని బీజేపీ ప్రభుత్వం ఉమ్మడి పౌరస్మృతిని ఆమోదిస్తూ అసెంబ్లీ తీర్మానం చేసింది. ఈ 'ఉమ్మడి పౌరస్మృతిని' ఆమోదించిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ చరిత్రను సృష్టించింది. ఈ చట్టం ద్వారా స్త్రీ,పురుష భేదం లేకుండా అందరూ సమానులేనని రుజువు చేయడమే ఉమ్మడి పౌరస్మృతి లక్ష్యం అని ప్రకటించింది. మానవ జీవన ప్రయాణంలో కుటుంబ జీవితం ఒక ప్రధాన ఘట్టం. దానిలో వివాహం, విడాకులు,దత్తత మొదలైన పౌర జీవితాన్ని ప్రభావితం చేసే వ్యవహారాలలో ఈ 'ఉమ్మడి పౌర స్మృతి ' అనే చట్టం కీలకం కానున్నది. ఇప్పటికే ఈ తరహా చట్టాన్ని అమలు చేసేందుకు అస్సాం, రాజస్థాన్,మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ప్రత్యేక ఆసక్తిని చూపిస్తున్నాయి. ఇవి అన్నీ బిజెపి పాలిత రాష్ట్రాలే కావటంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా బీజేపీ ఆధీనంలో ఉంది కనుక దీనిని అమలు చేయటంలో పెద్దగా ఆటంకాలు అంటూ ఏమి ఎదురుకావు. ఈ చట్టం ప్రకారం... "సహజీవనం" సాగిస్తున్న జంటలు కూడా వెంటనే తమ బంధాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అనే నిబంధనను ఈ చట్టంలో చేర్చారు. ఒకవేళ ఎవరైనా అలా చేయించుకోకపోతే వారు చట్టం ప్రకారం శిక్షార్హులు అవుతారు. మూడు నెలల పాటు సహజీవనం చేసిన జంట తమ డిక్లరేషన్తప్పక ఇవ్వాల్సిందే. లేకపోతే వారికి మూడు నెలలు జైలు శిక్ష పడుతుంది.

ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదించిన ఈ బిల్లులో గిరిజనులకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. ఈ సహజీవనం చేసుకున్న వారికి పుట్టిన పిల్లలకు,వారి సంతనానికి సమాన హక్కులు ఉంటాయి. ఈ చట్టం ద్వారా మహిళలకు రక్షణ లభిస్తుంది. ఇంతకు ముందు 'గోవా' ప్రాంతం పోర్చుగీస్ పాలనలో ఉన్నప్పుడు ఇలాంటి చట్టం అమలులో ఉండేది. ఈ చట్టం అమలైతే బాల్యవివాహాలు రద్దు అవుతాయి. ఇప్పటికే... అరేబియా, ఇండోనేషియా,అదర్బజాన్, జర్మనీ, జపాన్, మొదలైన దేశాల్లో కూడా ఇలాంటి చట్టం అమలులో ఉంది. ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత మహిళలకు పూర్తి భద్రత లభిస్తుంది. ముఖ్యంగా,సహజీవనం పేరిట జరిగే మోసాలకు పరిష్కారం లభిస్తుంది. సహజీవనం అనే భావన,ఆచరణ కూడా సంప్రదాయ సమాజానికి ఆమోద యోగ్యం కాదు. కానీ పాశ్చాత్య దేశాల ప్రభావంతో వివాహం కాకుండానే కొంత కాలం వెంటనే విడిపోయి, ఎవరికి వారు స్వతంత్రంగా బ్రతకటం మామూలు అయిపోయింది. ఈ నేపథ్యంలో ఎక్కువగా నలిగిపోతున్నది మహిళలు వారికి కలిగిన సంతానం. సమాజ పరంగా అనేక అవమానాలను వారు ఎదుర్కొంటున్నారు. ఈ కష్ట కాలంలో వారికి ఏ విధమైన చట్టపరమైన రక్షణ గానీ, తమ కుటుంబ బంధు మిత్రుల నుండి ఆదరణగానీ వారికి దొరకటం లేదు. ఇలాంటి సమస్యలతో సతమతం అయ్యే మహిళలకు ఈ చట్టం రక్షణ కవచంలా పనిచేస్తుంది. అలాగే ముస్లీం సమాజంలో ఉన్న మహిళలు 'త్రిపుల్ తలాక్ ' తో అనేక వివక్షతలను ఎదుర్కొంటున్నారు. అందు వల్ల 'త్రిపుల్ తలాక్' చట్టం రద్దు చేయటం ద్వారా మహిళల పట్ల వివక్షత లేకుండా చేశారు. ముస్లిం సంప్రదాయంలో ఇది భాగమంటూ చాలాకాలం దీనిని ఇస్లాం మతపెద్దలు కొందరు లౌకిక వాదుల పేరిట కొందరు చాలా కాలం అడ్డుకున్నారు. అయితే,ఇది పూర్తిగా మతపరమైన సమస్య మాత్రమే కాదు మొత్తంగా ముస్లీం మహిళల అందరి సామాజిక సమస్య. ఇంతకాలం ఈ త్రిపుల్ తలాక్ అనేది పురుషులకు మాత్రమే ప్రయోజన కరంగా ఉండేది. ఏలాంటి లింగ వివక్షత ఉండరాదు అని ఇప్పటికే అనేక మహిళా సంక్షేమ సంఘాలు దశాబ్దాలుగా దేశ విదేశాలలో పోరాటాలు చేశారు. అందుకే ముస్లీం మహిళలకు రక్షణ కల్పించే ఉద్దేశంతోనే 'త్రిపుల్ తలాక్ 'ను రద్దు చేస్తున్నామని భారత ప్రధాని నరేంద్ర మోది పార్లమెంటులో స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో ఇస్లామిక్ దేశాలలో కూడా మార్పులు చోటు చేసుకుని ఈ విధానాన్ని రద్దు చేశాయని ఆయన పార్లమెంట్లో బలంగా తెలిపారు. సమానత్వం అనేది భావనలోనే కాకుండా ఆచరణలో చూపినప్పుడే అది సార్థికమవుతుంది. భవిష్యత్తులో దేశంలో అన్నీ రాష్ట్రాల్లో కూడా ఈ చట్టం అమల్లోకి వస్తే లింగ సమానత్వం సాధించిన దేశంగా భారత్‌కు మంచి పేరు వస్తుంది.

'ఉమ్మడి పౌరస్మృతి'ని చాలా కాలం అనేక మంది అనేకకారణాలతో ఆచరణ సాధ్యంకాకుండా అడ్డుకున్నారు. వారి ఉద్దేశ్యంలో "ముస్లీంల అంతర్గత మత సంప్రదాయాల్లో జోక్యం చేసుకోవడం ఎందుకు? వారి మనోభావాలను దెబ్బతీయటం ఎందుకు" అనే ధర్మ సంకటంలో పడి ఇలాంటి భావాలను అడ్డుకున్నారు. ఇప్పటికీ కొంతమంది అడ్డుకుంటున్నారు కూడా. దీనివల్ల మహిళలు నష్టపోతున్నారు. అనేక సమాన అవకాశాలూ, హక్కులను కోల్పోతున్నారు. మహిళలకు ఉద్యోగాల్లో, విశ్వవిద్యాలయంలో,విద్యా సంస్థల్లో ఇప్పటికే సమాన అవకాశాలు లభిస్తున్నాయి. వీటిని ఇంకా విస్తృత పరిచేందుకు 'ఉమ్మడి పౌరస్మృతి 'ఎంతో ఉపయోగ పడుతుంది. ఉత్తరాఖండ్ లో 2022 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఉమ్మడి పౌరస్మృతి పై ప్రజలకు వాగ్దానం చేసింది. రెండోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి 'పుష్కర్ సింగ్ దామి' ఈ బిల్లు అమలు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి 'రంజనా పి.దేశాయ్' నేతృత్వంలో ఒక కమిటీని నియమించారు. ఈకమిటీ రెండేళ్ళుపాటు కసరత్తుచేసింది. సంబంధిత వర్గాలతో అనేక సార్లు అందజేసింది. ఈ సిఫారసుల్లో కుల, మతాలతో నిమిత్తం లేకుండా మహిళలందరికీ ఒకే తరహా చట్టాలు వర్తిస్తాయి. ఆస్తి,వారసత్వ చట్టాల్లో కూడా సమానత్వ హక్కు ఉంటుంది. లోక్ సభ ఎన్నికల ముందు ఉత్తరాఖండ్ లో బీజేపీ ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకుని రావడంతో తమ పార్టీ కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తే, దేశమంతటా ఇలాంటి చట్టాన్ని తీసుకువస్తామని ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు ప్రజలకు వాగ్దానం చేయాలని నిర్ణయించుకున్నారు. రామాలయం నిర్మాణం సాకారం కావడంతో లోక్ సభ ఎన్నికల్లో తమకిక తిరిగులేదనే ధీమతో బీజేపీ శ్రేణులు ఉత్సాహంగా ఉన్నారు. ఉమ్మడి పౌర సంస్మృతిని కూడా సహకారం చేస్తామన్న వారి వాగ్దానాలను జనం నమ్మేందుకు వీలుంది. బిజెపి ధీమా అంతా బుధవారం నాడు రాజ్యసభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగంలో ప్రస్ఫుటమైంది. తమ పార్టీకి దరిదాపుల్లోకి కూడా కాంగ్రెస్ చేరుకోలేదు, అనే భరోసాతో ఉన్నారు. అందుకు తగినట్లుగానే ఇండియా కూటమి కూడా రోజురోజుకు బలహీన పడుతుంది. వారిలో ఐక్యత లోపించింది. వారి మధ్య ప్రజా సమస్యల పై ' కామన్ ఎజెండా"ను ఇంకా రూపొందించుకోలేదు. కీలక నేతలు యుద్ధానికి ముందే రణ క్షేత్రం నుండి తప్పుకుంటున్నారు. కాంగ్రెస్ యువ నేత రాహుల్ గాంధీ పర్యటనల పేరుతో దూరదూరంగా తిరుగుతున్నాడు. ఇందుకు భిన్నంగా బిజెపి పాలిత రాష్ట్రాల న్నింటిలో లోక్ సభ ఎన్నికల లోపు ఈ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు కమలనాథులు ద్విగుణీకృత ఉత్సాహాతోముందుకు సాగుతున్నారు. ఉమ్మడి పౌరస్మృతి మతపరమైనది కాదు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, హక్కులు కల్పించటమే ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం. ఇతర రాష్ట్రాలు కూడా ఈ చట్టాన్ని తెచ్చేందుకు ఆసక్తి చూపుతున్నాయి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## పిఎంఎఫ్ఏఐకి నాదిర్ గోద్రేజ్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు




ముంబై గోద్రేజ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్కు ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ (జిఎవిఎల్ ) మరియు అస్టెక్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్, ఛైర్మన్ నాదిర్ గోద్రెజ్కు పెస్టిసైడ్స్ మ్యానుఫ్యాక్చరర్స్ ఫార్ములేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (పిఎంఎఫ్ఏఐ ) అత్యంత ప్రతిష్ఠాత్మకమైన జీవితకాల సాఫల్య పురస్కారం అందించింది. పిఎంఎఫ్ఏఐ -ఎస్ఎంఎల్ వార్షిక అగ్రెమ్ అవార్డ్లు 2024 యొక్క 5వ ఎడిషన్ ను నిన్న నిర్వహించారు, దీనిని 19వ అంతర్జాతీయ క్రాప్ సైన్స్ కాన్ఫరెన్స్ ఎగ్జిబిషన్లో భాగంగా నిర్వహించబడింది. 1967లో స్థాపించబడిన, పిఎంఎఫ్ఏఐ అనేది 221 పెద్ద, మధ్యస్థ మరియు చిన్న-స్థాయి భారతీయ వ్యవసాయ రసాయన పరిశ్రమలు సభ్యులుగా ఉన్న అగ్రోకెమికల్స్/పెస్టిసైడ్ ఇండస్ట్రీకి ప్రాతినిధ్యం వహిస్తున్న జాతీయ సంఘం. రైతులకు నాణ్యమైన పంట రక్షణ ఉత్పత్తులను అందించే సాంకేతికతలలో మెరుగుదలలు మరియు ఆవిష్కరణల కోసం ప్రచారం చేయటం ద్వారా వ్యవసాయ పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఇది పని చేస్తుంది. భారతీయ వ్యవసాయ రసాయన పరిశ్రమలో అసాధారణమైన విజయాలు మరియు సహకారాన్ని గుర్తించి, గౌరవించటానికి 2018లో పిఎంఎఫ్ఏఐ ద్వారా వార్షిక అగ్రెమ్ అవార్డులు ప్రారంభించబడ్డాయి.




### ప్రేమికుల రోజున
## చౌమాన్ హైదరాబాద్‌లో చైనీస్ మీల్

వాలెంటైన్స్ డే సమీపిస్తున్న తరుణంలో, కోల్కతా మరియు హైదరాబాద్లోని ప్రఖ్యాత చౌమాన్ చైన్ ఆఫ్ రెస్టారెంట్లు తమ ప్రత్యేక మెనూ, ఆఫర్లతో ప్రేమ సీజన్లోకి ప్రవేశించేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ వారం జ్ఞాపకాలను విలువైనదిగా చేయండి. మీ ప్రియమైన వారిని వారి ఇంటి వద్దే ప్రత్యేకంగా క్యూరేటెడ్ భోజనంతో ఆశ్చర్యపరచండి. ప్రేమకు చిహ్నంగా, చౌమాన్ హైదరాబాద్లో ఫిబ్రవరి 14న తమ కస్టమర్లు తమ ప్రియమైన వారితో అసాధారణమైన ప్రేమ బంధాన్ని జరుపుకోవడానికి ప్రత్యేక ఆఫర్లు తీసువచ్చింది. ప్రతి ఒక్కరూ తమ సమీపంలోని అవుట్లెట్లో కూపన్ను ప్రదర్శించడం ద్వారా అద్భుతమైన డీల్ను సద్వినియోగం చేసుకునేలా సెలబ్రేటరీ మూడ్ని సెట్ చేయడానికి ఈ ఆఫర్ సిద్ధంగా ఉంది. ఇంకా, జంటలు మీల్ ఫర్ టూలో కాంప్లిమెంటరీ డెజర్ట్ను పొందవచ్చు. సుదూర ప్రేమికుల కోసం, డెలివరీకి చెల్లుబాటు అయ్యే వాలెంటైన్స్ మీల్ కూడా అందుబాటులో ఉంటుంది. ఈ ప్రేమికుల రోజున మీ భాగస్వామిని ఆకర్షించడానికి, మీ చివరి నిమిషంలో మీ ప్లాన్లతో సహాయం చేయడానికి చౌమాన్ ఇక్కడ వుంది. సమీపంలోని చౌమాన్ అవుట్లెట్లో మీ తేదీని ప్లాన్ చేయండి లేదా చౌమాన్ యాప్ ద్వారా మీ ఇంటికి సౌకర్యవంతంగా ఆహారాన్ని ఆర్డర్ చేయండి. ఎక్కడ: హైదరాబాద్ అవుట్లెట్లు (మాదాపూర్ మరియు కూకట్పల్లి), డైన్ ఆఫర్- రూ. 749/- నుండి ఇద్దరికి భోజనం. డెలివరీ ఆఫర్- ఒకరికి భోజనం. ఆఫర్ చెల్లుబాటు: 7 - 14 ఫిబ్రవరి, ఆపరేషన్ సమయం: మధ్యాహ్నం 12- రాత్రి 10.30 (ఫిబ్రవరి 14వ తేదీ అర్ధరాత్రి వరకు మాత్రమే తెరిచి ఉంటుంది). ఇద్దరికీ ఖర్చులు: రూ. 749 + పన్నులు/- హెల్ప్లైన్: 18008902150, డైన్-ఇన్ (ఇద్దరికి భోజనం), వెజ్ (749+పన్నులు), వెజ్ మాంచౌ సూప్ - 195/-, వెజ్ చిల్లీ గార్లిక్ రైస్ - 205/- /వెజ్ సింగపూర్ నూడుల్స్ - 205/-, కుంగ్ పావో వెజ్ - 285/- దర్శన్ విత్ ఐస్ క్రీమ్ - 225/-, నాన్-వెజ్ (899+పన్నులు), మిక్స్డ్ మాంచౌ సూప్ - 225/-, చికెన్ చిల్లీ గార్లిక్ నూడుల్స్ - 235/- /రైస్ - 240/- జీడిపప్పు ఎండు మిరపకాయలతో చికెన్ - 330/-
దర్శన్ విత్ ఐస్ క్రీమ్ - 225/-.

## విశాఖలో గుజరాతీ ఫుడ్ ఫెస్టివల్

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ లో అతి పెద్ద నగరంగా గుర్తించబడిన విశాఖపట్నం లోని భోజన ప్రియులను ఆకట్టుకుంటూ నాడు గుజరాతీ ఫుడ్ ఫెస్టివల్ గుజరాత్ టూరిజం నిర్వహించింది. ఈ ఫెస్టివల్ లో ప్రామాణికమైన గుజరాతీ వంటకాలను నగర వాసులు ఆస్వాదించారు. హోటల్ నోవాటెల్ విశాఖపట్నం వరుణ్ బీచ్ వద్ద నిర్వహించిన ఈ ఫుడ్ ఫెస్టివల్ గుజరాత్ యొక్క మహోన్నత పాక శాస్త్ర వారసత్వంలోకి అతిథులను తీసుకువెళ్లింది. అసలైన గుజరాతీ వంటకాల రుచిని అందించింది. గుజరాతీ ఆహార సంస్కృతి ని ప్రతిబింబించే రీతిలో ఆకట్టుకునే ప్రదర్శనలతో హోటల్ ను అలంకరించారు. మినీ హండ్వో, పత్రా, ఖాండ్వీ, ధోక్లా, ఖమాన్, ఫుల్వాడి, బటాటా వాడా మరియు మెథినా గోటా వంటి సాంప్రదాయ గుజరాతీ స్నాక్స్ను అందించడంతో ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభమైంది. మెయిన్ కోర్సు , గుజరాత్ యొక్క పాక శాస్త్ర వైవిధ్యాన్ని ప్రదర్శించింది. అతిథులు కోబిజ్ నో సంభారో, సెవ్ తమేత ను షాక్, లసానియా బతక, రింగన్ నో ఓలో, వాల్, మాగ్ నీ లచ్కో దాల్, భరేలీ దుంగలి ను షాక్, గుజరాతీ కాఢీ, రాజ్మాడీ కాఢీ, భట్, ఫుల్కా రోటీ, బజ్రీ నో రోట్లో, వాఘరేలో రొట్లో, కచుంబర్, పాపడ్, మసాలా ఛష్ మరియు అథాను వంటి వంటకాలను ఆస్వాదించారు. అతిథులకు చుర్మా నా లడు, లాప్సి, అంగూరి బాసుడి, రాజ్భోగ్ మాథో, దూధి నో హల్వో మరియు సుఖ్డీ వంటి సాంప్రదాయ గుజరాతీ డెజర్ట్ను కూడా అందించారు. ఆకర్షణీయమైన వీడియోలు ప్రతి వంటకం యొక్క క్లిష్టమైన తయారీని ప్రదర్శించాయి. ఈ ఫుడ్ ఫెస్టివల్ కి విశాఖపట్నం లోని ఆహార ప్రియుల నుండి అపూర్వ ప్రశంసలు లభించాయి. సాంప్రదాయ గుజరాతీ వంటల ఆస్వాదన ఒక ప్రత్యేక అనుభవం, ప్రత్యేకించి గుజరాతీ కమ్యూనిటీ సభ్యులకు సాంప్రదాయ రుచులు జ్ఞాపకాలలోనికి తీసుకువెళ్ళింది.

## 12 నుంచి గోల్డ్ బాండ్స్

### ఫిబ్రవరి 12 నుంచి సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం



డిల్లీ: దేశీయంగా ఎంతో ఆదరణ చూరగొన్న పసిడి బాండ్లు మరోసారి సబ్స్క్రిప్షన్కు రానున్నాయి. ఫిబ్రవరి 12 (సోమవారం) నుంచి 16వ తేదీ వరకు ఐదు రోజుల పాటు సబ్స్క్రిప్షన్ అందుబాటులో ఉంటుంది. ఒక్కో గ్రాము ధరను రూ.6,263గా ఆర్బీఐ నిర్ణయించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో వస్తున్న నాలుగో సిరీస్ (2023-24 సిరీస్ ) ఇది. ఈ ఏడాది జూన్, సెప్టెంబర్, డిసెంబర్లో మూడు విడతలుగా బాండ్లను విడుదల చేశారు. ఆన్లైన్లో కొనుగోలు చేసే వారికి గ్రాముకు రూ.50 డిస్కౌంట్ ఇస్తారు. అంటే ఒక్కో గ్రాము రూ.6,213కే లభిస్తుంది. దేశంలో బంగారం కొనుగోళ్లను తగ్గించాలన్న ఉద్దేశంతో 2015 నవంబర్లో ఈ పథకాన్ని తీసుకొచ్చారు. సబ్స్క్రిప్షన్ ముందు వారం చివరి మూడు పనిదినాల్లో 999 స్వచ్ఛత కలిగిన బంగారానికి ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ నిర్ణయించిన సగటు ధర ఆధారంగా గ్రాము రేటును నిర్ణయిస్తారు. కనీసం 1 గ్రాము ఒక యూనిట్ కింద కొనుగోలు చేయాల్సిఉంటుంది. ఒక ఆర్థిక సంవత్సరంలో వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు గరిష్ఠంగా 4 కేజీల వరకు కొనుగోలు చేయొచ్చు. ట్రస్టులైతే 20 కేజీల వరకు కొనొచ్చు. ఈ బాండ్ పీరియడ్ 8 ఏళ్లు. గడువు ముగిశాక అప్పటి ధరను చెల్లిస్తారు. ఐదేళ్ల తర్వాత కావాలంటే వైదొలగవచ్చు. భౌతిక బంగారం కొనుగోలుకు ఉన్న కేవైసీ నిబంధనలే దీనికీ వర్తిస్తాయి. షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు, పోస్టాఫీలు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, క్లియరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గుర్తింపు పొందిన స్టాక్ ఎక్స్ఛేంజీల ద్వారా ఎస్జీబీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీనిపై వడ్డీ ఇష్యూ తేదీ నుంచి ప్రారంభమవుతుంది. బాండ్ నామమాత్రపు విలువపై సంవత్సరానికి 2.50% ఫిక్స్డ్ రేటుతో అర్ధ సంవత్సరానికి ఒకసారి వడ్డీ చెల్లిస్తారు. బాండ్ల కాలవ్యవధి 8 ఏళ్లు. బాండ్ల మెచ్యూరిటీపై వచ్చే మూలధన లాభాలపై పన్ను మినహాయింపును అందిస్తుంది. మూడేళ్ల ముందు బాండ్లను విక్రయిస్తే.. స్వల్పకాలిక మూలధన లాభాల కింద మీకు వర్తించే శ్లాబు ప్రకారం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. భౌతిక బంగారంతో పోలిస్తే సావరిన్ గోల్డ్ బాండ్స్ కొనుగోలులో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. బంగారం కొనుగోలులో సాధారణంగా వర్తించే మేకింగ్, జీఎస్టీ వంటి అదనపు ఛార్జీలు గోల్డ్బాండ్ల విషయంలో ఉండవన్నది గమనించాలి. చోరీ భయం అసలే ఉండదు. కాబట్టి బంగారంలో పెట్టుబడి పెట్టేవారు గోల్డ్ బాండ్లను పరిశీలించొచ్చు. మీ నెట్బ్యాంకింగ్కు (ఎస్బీఐ, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, పీఎన్బీ, ఐసీఐసీఐ బ్యాంక్) లాగిన్ అవ్వండి.
మెనూలో ఈ సర్వీసెస్/ ఇన్వెస్ట్మెంట్ అనే సెక్షన్లో సావరిన్ గోల్డ్ బాండ్ ఆప్షన్ ఎంచుకోండి. (స్కీమ్ అందుబాటులో ఉన్నప్పుడు ఈ విండో తెరుచుకుంటుంది). టర్మ్స్ అండ్ కండిషన్స్ చదివి తర్వాత ప్రొసీడ్పై క్లిక్ చేయండి. సావరిన్ గోల్డ్ బాండ్కు అవసరమైన వివరాలు ఇచ్చి డిపాజిటరీ పార్టిసిపేట్ (ఎన్ఎస్డీఎల్ లేదా సీడీఎస్ఎల్)ను ఎంచుకోండి.

## వివో ఇండియా వివో లిగ్నిటి అవార్డుల జాతీయ విజేతలు




వివో, వినూత్న గ్లోబల్ స్మార్ట్ఫోన్ బ్రాండ్ వివో ఇండియా ఎన్సిఈఆర్టి మరియు ఐ హబ్ దివ్యస్పార్క్, ఐఐటి రూర్కీ సహకారంతో, దేశవ్యాప్తంగా వివో లిగ్నిటి టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అవార్డుల జాతీయ విజేతలను ప్రకటించింది. యువ మనస్సుల అభివృద్ధి జీవితకాల అభ్యాసానికి వునాది అనే ఆలోచనకువివో కట్టుబడి ఉంది. వివో లిగ్నిటి టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అవార్డుల ప్రకాశవంతమైన మనస్సులకు ఆకర్షణీయమైన అవకాశాన్ని అందించడంలో దాని అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తుంది.
ఈ చొరవ 8 నుండి 12 తరగతుల భారతీయ విద్యార్థులందరికీ అందుబాటులో ఉంది మరియు నవంబర్ 2023 నుండి ఫిబ్రవరి 2024 మధ్య మూడు దశల్లో నిర్వహించబడింది. దేశవ్యాప్తంగా 19,000 కంటే ఎక్కువ రిజిస్ట్రేషన్లు మరియు 4,000 కంటే ఎక్కువ ప్రాజెక్టు అందుకోవడంతో, స్మార్ట్ స్ట్రీట్ - వేర్ ఇన్నోవేషన్ సస్టైనబిలిటీకి అనుగుణంగా సురక్షితమైన, పచ్చటి, సుందరమైన రోడ్ల కోసం స్మార్ట్ వీధులను అమలు చేసే లక్ష్యంతో ఒక నమూనాను ప్రదర్శించినందుకు రూ.7 లక్షల విలువైన మొదటి బహుమతిని గెలుచుకుంది. మల్టీ-ఫంక్షనల్ ఎకో-ఫ్రెండ్లీ ఆగ్రో మెషిన్, ఓస్టెర్ మష్రూమ్ బ్యాగ్లను పెంచడానికి సిద్ధంగా ఉన్న ఆటోమేటిక్ మెషిన్, రియల్ టైమ్ ఎంబెడెడ్ సిస్టమ్ మరియు డేటా అనాలిసిస్ని ఉపయోగించి సైక్లిస్ట్ భంగిమ కోసం ఆప్టిమైజేషన్ మరియు స్టెప్లీ 14 లక్షల విలువైన నగదు బహుమతులను పంచుకోవడం ద్వారా రన్నరప్లుగా నిలిచారు.
సామాజిక శ్రేయస్సు కోసం వినూత్న పరిష్కారాలను రూపొందించడంలో వారి అంకితభావం మరియు నిబద్ధత పట్ల ప్రశంసలకు చిహ్నంగా, 6వ నుండి 10వ జాతీయ ఫైనలిస్టుకు ఒక్కొక్కరికి రూ 25,000 విలువైన నగదు బహుమతిని అందించారు.

## డిఫెన్స్, ఏరోస్పేస్ తయారీని బలోపేతం కోసం
## ఎంఎస్ఎంఈ టెక్నాలజీతో జిందాల్ స్టెయిన్‌లెస్ అవగాహన



విశాఖపట్నం : దేశ రక్షణ మరియు అంతరిక్ష తయారీని బలోపేతం చేసే ప్రయత్నంలో, భారతదేశపు అతిపెద్ద స్టెయిన్లెస్ స్టీల్ తయారీదారు జిందాల్ స్టెయిన్లెస్, విశాఖపట్నంలోని మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ టెక్నాలజీ సెంటర్తో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. క్షిపణి మరియు ఉపగ్రహ ప్రయోగ వాహనాల విభాగాల కోసం ఉత్పత్తులు. వ్యూహాత్మక వస్తు సరఫరాలో జిందాల్ స్టెయిన్లెస్ నైపుణ్యం మరియు టెక్నాలజీ సెంటర్ తయారీ సామర్థ్యాలను ఉపయోగించుకోవడం ఈ అవగాహన ఒప్పందం యొక్క లక్ష్యం. ఉత్పత్తి ఆర్డర్ల కోసం స్థానిక లను భాగస్వామ్యం చేయడం ద్వారా వారిని ప్రోత్సహించడం మరియు మద్దతు ఇవ్వడం కూడా దీని లక్ష్యం. ఈ అవగాహన ఒప్పందానికి సంబంధించిన ఉత్పత్తులు మోటార్ కేసింగ్లు, క్షిపణి రెక్కలు, క్షిపణి లాంచర్ నిర్మాణాలు మరియు రాకెట్ మోటార్ బూస్టర్లు వంటి వివిధ భాగాలలో అప్లికేషన్ను కనుగొంటాయి. డిఫెన్స్, ఏరోస్పేస్ మరియు ఇతర పరిశ్రమలలో పరికరాల అభివృద్ధికి కీలకమైన అవసరమైన భాగాలు మరియు ఉప-అసెంబ్లీల తయారీని ఈ సహకారం గణనీయంగా పెంచుతుంది.
జిందాల్ స్టెయిన్లెస్ మేనేజింగ్ డైరెక్టర్, అభ్యుదయ్ జిందాల్ మాట్లాడుతూ, ఈ అవగాహన ఒప్పందం ద్వారా, అధిక సామర్థ్యంతో రక్షణ మరియు అంతరిక్ష రంగాలకు అధిక-నాణ్యత ఉత్పత్తులను అందించడమే మా లక్ష్యం. ప్రభుత్వ ఆత్మనిర్భర్ భారత్ చొరవతో పొత్తుపెట్టుకుని, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు ఇది దోహదపడుతుంది. ఇది భారత సాయుధ దళాల అవసరాలకు మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై ప్రభుత్వ ఉద్ఘాటనతో కూడా బాగానే ఉందన్నారు. విశాఖపట్నంలోని ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ హెడ్, ప్రసాద రెడ్డి జి మాట్లాడుతూ భారతదేశంలో స్టెయిన్లెస్ స్టీల్ పరిశ్రమకు అగ్రగామిగా ఉన్న వారితో కలిసి పని చేయడంలో మేము చాలా గర్వపడుతున్నాము.
జిందాల్ స్టెయిన్లెస్ ప్రపంచ స్థాయి మెటీరియల్తో కలిపి మా స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ మరియు ఇన్నోవేటివ్ ఇన్హౌస్ రీసెర్చ్ సామర్థ్యాలను ఉపయోగించడం ద్వారా, ఈ వ్యూహాత్మక సహకారం రక్షణ మరియు ఏరోస్పేస్ రంగాలకు అసమానమైన ఉత్పత్తులను అందిస్తుందని మేము విశ్వసిస్తున్నామన్నారు.

## అనురాగ్ యూనివర్శిటీలో పైథాన్‌లో ప్రోగ్రామింగ్ వర్క్ షాప్




హైదరాబాద్ : తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సహకారంతో కోడింగ్ నైపుణ్యాలను పెంపొందించడం మరియు పైథాన్ ద్వారా మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్లను అమలు చేసే పరిజ్ఞానాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగా ఘట్కేసర్లోని అనురాగ్ యూనివర్శిటీలోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8 నుండి 10 ఫిబ్రవరి వరకు ఎసెన్షియల్స్ ఆఫ్ ప్రోగ్రామింగ్ ఇన్ పైథాన్ అనే అంశంపై 3 రోజుల హ్యాండ్-ఆన్ సెషన్ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి వక్తగా టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) నుంచి సీనియర్ ట్రైనర్ మహమ్మద్ జాఫర్ పాషా పాల్గొన్నారు. పైథాన్ యొక్క ప్రాథమిక భావనలు మరియు బిల్డింగ్ బ్లాక్లపై దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి.విజయ కుమార్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం హెడ్ డాక్టర్ ఎ. మల్లికార్జున రెడ్డి అధ్యక్షత వహించారు, ఈ సెషన్లో ఎంబిఏ, ఎఐ మరియు ఎఐఎంఎల్ నుండి 73 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు సరళ, టాస్క్ ఇంచార్జ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ మరియు ఎఐ డిపార్ట్మెంట్ నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం. మాధవి మార్గదర్శకత్వంలో విద్యార్థులను ప్రాక్టికల్ ప్రోగ్రామింగ్ నైపుణ్యాలతో సన్నద్ధం చేయడమే లక్ష్యంగా ఎసెన్షియల్స్ ఆఫ్ ప్రోగ్రామింగ్ ఇన్ పైథాన్ అనే అంశంపై జరిగిన సెషన్ విద్యార్థులకు పైథాన్పై ప్రయోగాత్మక అనుభవాన్ని అందించింది.

## విజయవాడలో భామాకలాపం 2 ట్రైలర్ లాంచ్



విలక్షణ నటి, నేషనల్ అవార్డ్ విన్నర్ ప్రియమణి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం భామాకలాపం 2. ఫిబ్రవరి 16 నుంచి ఈ మూవీ నేరుగా ఆహాలో రిలీజ్ అవుతుంది. సీరత్ కపూర్ కీలక పాత్రలో నటించింది. ఈ మూవీ ట్రైలర్ను విజయవాడలోని రెయిన్ ట్రీ పార్క్ కమ్యూనిటీలో రిలీజ్ చేశారు. ఆ కమ్యూనిటీలో ఉండే మహిళలు అందరూ ఎంతో ఉత్సాహంగా ఈ లాంచ్ ఈవెంట్లో పాల్గొన్నారు. ప్రియమణి, సీరత్ కపూర్, శరణ్య ప్రదీప్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈవెంట్లో గృహిణిలందరూ గేమ్స్లో పార్టిసిపేట్ చేశారు. ప్రియమణి, సీరత్ కపూర్, శరణ్య ప్రదీప్లతో మాట్లాడారు. ఇక ట్రైలర్ను గమనిస్తే... అనుపమ (ప్రియమణి) తన సొంత యూట్యూబ్ ఛానల్లో వంటల కార్యక్రమాన్ని నిర్వహించే ఓ మహిళగా ప్రియమణి కనిపిస్తుంది. ఆమె ఊహించని పరిస్థితుల్లో ఓ సమస్యలో చిక్కుకుంటుంది. మరో వైపు నార్కోటిక్ డిపార్ట్మెంట్ డ్రగ్స్ను పట్టుకోవటానికి ఏదో ప్రయత్నాలు చేస్తుంటుంది. అసలు డ్రగ్స్ మాఫియా ఎలాంటి పథకం వేసింది. దాన్ని నార్కోటిక్ డిపార్ట్మెంట్ ఎలా గుర్తించింది.. దాన్ని అరికట్టటానికి ఏం చేసింది.. మరో వైపు అనుపమ (ప్రియమణి) ఎలాంటి సమస్యలో చిక్కుకుంది.. ఆమెకు కీలక పాత్రలో నటించిన సీరత్ కపూర్ పాత్రకు ఉన్న లింకేంటి? అనే విషయాలను తెలుసుకోవాలంటే ఫిబ్రవరి 16న ఆహాలో డైరెక్టా స్ట్రీమింగ్ అవుతున్న భామాకలాపం 2 సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. ఇప్పటికే విడుదలైన టీజర్, స్వప్న సుందరి అనే సాంగ్, ఇప్పుడు విడుదలైన ట్రైలర్.. భామాకలాపం 2 సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. ఆహా స్టూడియోస్తో కలిసి బాపినీడు, సుధీర్ ఈదర అసోసియేషన్ డ్రీమ్ ఫార్మర్స్ నిర్మిస్తున్నారు. ప్రియమణి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రంలో సీరత్ కపూర్, శరణ్య, రఘు ముఖర్జీ, బ్రహ్మాజీ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి అభిమన్యు తడిమేటి దర్శకత్వం వహించారు. కొన్నాళ్లు ముందు విడుదలైన భామాకలాపం ఓటీటీలో ఎంత పెద్ద సక్సెస్ అయిందో అందరికీ తెలిసిందే. దానికి కొనసాగింపుగా భామా కలాపం 2 ఫిబ్రవరి 16న అలరించనుంది. ఇందులో అనుపమ మోహన్ అనే యూట్యూబర్ పాత్రలో ప్రియమణి అందరినీ ఆకట్టుకోనున్నారు.

## గృహ నిర్మాణాలకు భేషైన బడ్జెట్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమర్పణలో ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లు పథకం చరిత్రలో చెప్పుకోదగ్గ చొరవను చేపట్టిందని నైట్ ఫ్రాంక్ ఇండియా ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శిశిర్ బైజల్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించిన బడ్జెట్ ప్రకటన రాష్ట్రంలో భూమి లేని మరియు నిరాశ్రయులైన వ్యక్తుల ఇళ్ల అవసరాలను తీర్చడానికి స్పష్టమైన ప్రయత్నాన్ని నొక్కి చెబుతుందని అభిప్రాయపడ్డారు. గృహనిర్మాణం కోసం కాంప్లిమెంటరీ భూమిని అందించడం, ఆర్థిక సహాయం మరియు కార్యకర్తలకు లేదా గణనీయంగా సహకరించిన వారికి గృహనిర్మాణ స్థలాల కేటాయింపు సామాజిక సంక్షేమానికి అంకితమైన నిబద్ధతను మరియు వారి సహకారాన్ని గుర్తించడాన్ని సూచిస్తుందన్నారాయన. గణనీయమైన బడ్జెట్ కేటాయింపుతో రూ. 7,740 కోట్లు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇళ్లను అధీకృతం చేయాలనే ప్రతిపాదనతో పాటు, ఈ ప్రయత్నం గృహ సవాళ్లను తగ్గించడం మరియు తెలంగాణలో సమ్మిళిత అభివృద్ధిని ప్రోత్సహించే దిశగా చురుకైన వైఖరిని వివరిస్తుందని తెలిపారు.




## వాలెంటైన్స్ వీక్ కోసం వండర్లా హాలిడేస్ రెడీ

దేశంలోని అతిపెద్ద వినోద అమ్యూజ్మెంట్ చైన్ వండర్లా హాలిడేస్, ఈ వాలెంటైన్స్ డే సందర్భంగా బెంగళూరు, హైదరాబాద్ మరియు కొచ్చిలోని తమ పార్కులలో ప్రత్యేక ప్యాకేజీలను అందించడం ద్వారా ప్రేమ మరియు ఆనందాన్ని పంచుతోంది. 2024 ఫిబ్రవరి 10 నుండి 14 వరకు జరిగే వాలెంటైన్స్ వీక్ ఈవెంట్లు జంటలకు మరవురాని విశిష్ట అనుభవాలు మరియు జ్ఞాపకాలను అందిస్తాయి. కపుల్ పార్క్ టికెట్ ఆఫర్ 10 నుండి 14 ఫిబ్రవరి 2024 వరకూ కేవలం రూ. 1,899 ప్రారంభమవుతుంది, బుకింగ్లు ఆన్లైన్ ద్వారా మాత్రమే చేయబడతాయి. వారు స్కై వీల్ డైన్ చేయడం ద్వారా గాలిలో ప్రేమను అనుభవించవచ్చు లేదా కొచ్చి, బెంగళూరు మరియు హైదరాబాద్లోని వండర్లా పార్క్లో ఆన్లైన్ మరియు ఆఫ్లైన్లో అందుబాటులో ఉన్న వేవ్ పూల్ బఫే డిన్నర్ను ఆస్వాదించవచ్చు. ఒక జంటకు రూ. 425కి స్కై వీల్ డైన్ అనుభవం ఫిబ్రవరి 10 నుండి 14 వరకు అందుబాటులో ఉంటుంది మరియు వేవ్ పూల్ లో ఒక జంటకు రూ. 900 ఆనందకరమైన బఫే డిన్నర్ ఫిబ్రవరి 14, 2024న మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈ రెండు ప్యాకేజీలు పార్క్ ఎంట్రీ కాంబో ప్యాకేజీలతో కూడా అందుబాటులో వుంటాయి. ఇవి పార్క్ ఎంట్రీ మరియు స్కై వీల్ డైన్ లేదా పార్క్ ఎంట్రీ మరియు వేవ్ పూల్ బఫెట్ డిన్నర్ని అందిస్తూ ఈ వాలెంటైన్స్ డేని నిజంగా మరవురాని మరియు చిరస్మరణీయ అనుభవాలుగా మార్చడానికి అందుబాటులో ఉన్నాయి. వండర్లా హాలిడేస్తో ఈ వాలెంటైన్స్ డేలో ప్రత్యేక వ్యక్తి పట్ల మీ ప్రేమ మరియు ప్రశంసలను చూపడానికి మరియు జీవితాంతం నిలిచిపోయే జ్ఞాపకాలను సృష్టించడానికి వెంటనే టికెట్స్ ఆన్లైన్ లో బుక్ చేసుకోండి.

## ఆ తప్పే పేటీఎంని ముప్పులోకి తోసిందా?

- కోల్పోయిన క్రెడిబిలిటీని మళ్లీ సంపాదించుకుంటుందా??
- పేటీఎమ్ సంక్షోభంలో కూరుకుపోవడానికి దారి తీసిన కారణాలపై పెద్ద ఎత్తున చర్చ




పేటీఎమ్ సంక్షోభంలో కూరుకుపోవడానికి దారి తీసిన కారణాలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. పేటీఎమ్ కరో. డిజిటల్ పేమెంట్స్ చేసే ప్రతి ఒక్కరికీ బాగా వినిపించే టోన్ ఇది. నాలుగైదేళ్ల క్రితం డిజిటల్ లావాదేవీలు పెద్దగా లేవు. కేంద్ర ప్రభుత్వం పెద్ద నోట్ల రద్దు తరవాత వచ్చిన మార్పులతో కొంత మంది ఈ చెల్లింపులకు కాస్త అలవాటు పడ్డారు. కానీ...పెద్ద ఎత్తున మార్పు కనిపించింది మాత్రం కరోనా సమయంలోనే. కరెన్సీ నోట్లతో వైరస్ వస్తుందన్న భయంతో అందరూ క్రమంగా డిజిటల్ లావాదేవీలకు మళ్లారు. అదిగో అలా మొదలైన విప్లవం...దాదాపు నాలుగేళ్లుగా కొనసాగుతూనే ఉంది. ఆ సమయంలోనే జిజిటల్ వల్లెట్ అందుబాటులోకి వచ్చాయి. అందులో అందరికీ బాగా చేరువైందిపేటీఎం. అంతకు ముందు నుంచే ఈ వాలెట్ ఉన్నప్పటికీ కరోనా నుంచే వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. మొదట్లో క్యాష్బ్యాక్లు ఈ యాప్ని ఎక్కువ మంది డౌన్లోడ్‌పేటి ప్రకారం...పేటీఎమ్ మార్కెట్ వాల్యూ 20 బిలియన్ డాలర్లకు చేరుకుందంటే ఏ స్థాయిలో ఎదిగిందో అర్థం చేసుకోవచ్చు. ఇలా ఎదిగిన సంస్థ ఇప్పుడు ఉన్నట్టుండి కుప్పకూలిపోయింది. ప్రస్తుతం షేర్ మార్కెట్లో పేటీఎమ్ విలువ అంతకంతకూ పడిపోతోంది. అసలు అంతకు ముందున్న క్రెడిబిలిటీని సంపాదించుకోడం చాలా కష్టం అని అనలిస్టు చెబుతున్నారంటే సంక్షోభ తీవ్రత ఎంతో తెలుస్తోంది.

ఏం జరిగింది..?

యాప్ల ద్వారా చెల్లింపులు చేసే విషయంలో మిగతా అన్ని వ్యాలెట్స్కి టార్చ్బేరర్ లాంటిది పేటీఎమ్. అప్పటి వరకూ ఉన్న ఇంటర్నేషనల్ పేమెంట్ సిస్టమ్ ఆపరేటర్స్ పేటీఎమ్ ధాటిని తట్టుకోలేకపోయాయి. ఆ పోటీ నుంచి క్రమంగా తప్పుకున్నాయిక్యూఆర్ కోడ్ ద్వారా చెల్లింపులు చేసే వెసులుబాటు తీసుకొచ్చి తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ఇప్పుడా స్థానాన్ని కోల్పోయే స్థితికి వచ్చింది. ముందు నుంచి ఈజక్ష ఆఫ్ డైయింగ్ సూత్రాన్నే పాటించింది పేటీఎమ్ సంస్థ. ఎంతో పేరు తెచ్చి పెట్టిన ఈ విధానమే..ప్రస్తుతం ఆ కంపెనీని ఉచ్చులా బిగుసుకుంది. సాధారణంగా ఏ కంపెనీ వాల్యూనైనా లాభాల ఆధారంగా లెక్కిస్తారు. అది ఎలాంటి విధానాలు అనుసరిస్తోంది..? అవి మంచివా కాదా..? అనేది తరవాత సంగతి. క్వాలిటీ కన్నా ప్రాఫిట్స్ కీలక పాత్ర పోషిస్తాయి. వీటి ఆధారంగానే కంపెనీ వాల్యుయేషన్ చేస్తారు. ఇదిగో ఈ విషయంలోనే పేటీఎమ్ కొన్ని తప్పులు చేసిందన్న వాదన వినిపిస్తోంది. పేటీఎం పేమెంట్ బ్యాంక్ పేరెంట్ కంపెనీ అయిన వన్ 97 క్యూనికేషన్ ప్రైవేట్ ఈక్విటీ ఇన్వెస్టర్లను ఆకర్షించడంలో విజయం సాధించింది. అందుకే స్టాక్ మార్కెట్లో 20 బిలియన్ డాలర్ల విలువను సాధించుకోగలిగింది. ఎప్పుడైతే పేటీఎమ్ క్యాష్బ్యాక్లు ఇచ్చి కస్టమర్స్ని ఆకర్షించిందో అప్పుడే భిన్న వాదనలు వినిపించాయి. సర్వీస్ ఛార్జ్ వేయకుండా ఇలా క్యాష్బ్యాక్లు వేయకుండా ఓ కంపెనీ ఎన్నాళ్లని నిలదొక్కుకుంటుందని కొంత మంది అనలిస్టు ప్రశ్నించారు. ఇప్పుడిప్పుడే ఆ ప్రశ్నకు సమాధానం దొరుకుతోంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ కాస్త గాడితప్పి పేటీఎమ్లో సంక్షోభానికి దారి తీసింది. వాల్యుయేషన్ని పెంచుకునేందుకు చేసిన ప్రయత్నాలే కొంప ముంచాయి.

ఏంటీ వాల్యుయేషన్..?

వల్యూషన్ అంటే ఓ కంపెనీ ఆస్తుల విలువని లెక్కించడం. స్టాక్ ఎక్స్ఛేంజ్లో ఓ కంపెనీ గట్టిగా నిలబడాలన్నా, లాభాలు రావాలన్నా ఈ వాల్యుయేషన్ చాలా కీలకం. ఓ కంపెనీని కొనాలన్నా విక్రయించాలన్నా ఈ వాల్యుయేషన్ ఉండాల్సిందే. సంస్థ విలువ అంచనా వేస్తే కానీ ఇవన్నీ సాధ్యం కాదు. కంపెనీ మేనేజ్మెంట్ ఎలా ఉంది..? మూలధన వ్యయం ఏ మేర ఉంది..? భవిష్యత్లో సంస్థ ఎంత వరకూ ఆదాయాన్ని ఆర్జిస్తుంది..? ఇలా అనేక అంశాల ఆధారంగా వాల్యుయేషన్ చేస్తారు. దీనికోసం రకరకాల పద్ధతులు పాటిస్తారు. అయితే...ఒక్కో వాల్యుయేటర్ ఒక్కో విధంగా కంపెనీని లెక్క కడతారు. ఇక సెక్టార్ని బట్టి కూడా ఈ వాల్యుయేషన్ మారిపోతూ ఉంటుంది. ఐటీ కంపెనీకి ఒకలా..ఫిన్టెక్ కంపెనీకి మరోలా ఉంటుంది. ఇక్కడే కొన్ని సార్లు అవకతవకలు జరుగుతాయి. ఉన్న దాని కన్నా ఎక్కువ వాల్యుయేషన్ చేసి ఇన్వెస్టర్లను ఆకట్టుకుంటాయి సంస్థలు. అందుకోసం మేనేజ్మెంట్ పద్ధతుల్నైనా మార్చేసుకుంటాయి. కొన్ని నిబంధనలన్నీ పక్కన పెట్టేస్తాయి. గతంలో సుభిక్షా రిటైలర్ సంస్థ విషయంలో ఇదే జరిగి చివరకు సంక్షోభంలో కూరుకుపోయింది. ఇప్పుడు పేటీఎం కూడా ఈ వాల్యుయేషన్ వెనకాల పరుగులు పెట్టి ఇప్పుడు ఊబిలో కూరుకుపోయిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. సాధారణంగా ప్రైవేట్ ఈక్విటీ ఇన్వెస్టర్లు పెట్టిన పెట్టుబడికి కనీసం రెండు నుంచి మూడు రెట్లు ఎక్కువ రిటర్న్స్ ఆశిస్తారు. కంపెనీ ఆర్థిక పరిస్థితులను ఏ మాత్రం లెక్క చేయకుండా పెట్టుబడులు పెట్టేస్తారు.
అవి చిన్న మొత్తాలే అయినా భారీ సంఖ్యలో ఇన్వెస్ట్ చేసేస్తారు. ఈ పెట్టుబడులే ఓ కంపెనీ వాల్యుయేషన్ని నిర్ణయిస్తాయి. అయితే...కంపెనీ స్థితిగతులు ఆలోచించకుండా ఈ ఇన్వెస్ట్మెంట్లు పెట్టడమే సమస్యలు సృష్టిస్తోంది. ఈ హడావుడిలో అసలు కంపెనీ పాలసీలన్నీ పక్కన పెట్టేస్తున్నారు. పేటీఎమ్ విషయంలోఆర్బీఐ చెప్పిన ఓ కీలక అంశాన్ని ఇక్కడ చర్చించాలి. కెవైసి కి సంబంధించి పేటీఎమ్ ఎలాంటి నిఘా పెట్టడం లేదట. ఒకటే ప్యాన్ నంబర్తో వేలాది అకౌంట్స్ క్రియేట్ అయ్యాయని స్పష్టం చేసింది ఆర్బీఐ . మరో కీలక విషయం ఏంటంటే...పేటీఎమ్ గ్రూప్లో అంతర్గతంగా కొన్ని భారీ లావాదేవీలు జరిగాయని చెబుతోంది రిజర్వ్ బ్యాంక్. వీటికి సంబంధించి ఎలాంటి వివరాలూ లేవు. అందుకే...పూర్తిగా వ్యవస్థపైనే అనుమానం వ్యక్తం చేస్తోంది. దాంతో పాటు పేరెంట్ కంపెనీ పైనా నిఘా పెట్టింది. పేడీఎం లో జరుగుతున్న లావాదేవీలకు సరైన భద్రత లేదన్న వాదనలూ వినిపిస్తున్నాయి. ఇది మనీ లాండరింగ్కి దారి తీయడంతో పాటు క్రెడిబిలిటీని కూడా దెబ్బ తీస్తుంది. అందుకే...తాము పేటీఎం పై ఆంక్షలు విధించాల్సి వచ్చిందని రిజర్వ్ బ్యాంక్ వివరించింది. మొత్తంగా చెప్పాలంటే పేటీఎమ్ సంస్థలో గవర్నెన్స్ లేకుండా పోయింది. కేవలం వాల్యుయేషన్పైనే దృష్టి పెట్టడం వల్ల జరిగిన నష్టం ఇది.

# ఆ ప్రాజెక్టు కట్టిందే మేము

● వారికేం భయపడం ● మాజీ మంత్రి కేటీఆర్

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః: కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక మేడిగడ్డ మాత్రమే కుంగిందని.. దాన్ని భూతద్దంలో పెట్టి చూపిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శనివారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ నేతలు మూర్ఖులని.. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టిందే బీఆర్ఎస్ ప్రభుత్వమని చెప్పారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ లో కాంగ్రెస్‌కు ఏం తెలియదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రాజెక్ట్ అని తెలిపారు. చూడలనీ అనుకుంటే కాంగ్రెస్ నేతలు వెళ్లి చూడొచ్చని అన్నారు. సూర్యుడు మీదా ఉమ్ము వేస్తే అది మన మొహం మీదనే పడుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ డెప్త్ కాంగ్రెస్ తెలుసుకుంటే మంచిదన్నారు. ప్రాజెక్టు కట్టిందే తామేనని చూడాల్సింది వాళ్లేనని అన్నారు. ప్రాజెక్టులో చిన్న, చిన్న లోపాలు ఉంటే ఎత్తి చూపాలని.. అంతే కానీ దాన్ని రాజకీయం కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు. ఇంక తాము అధికారంలో ఉన్నామని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారన్నారు. ప్రతి చిన్న విషయాన్ని బట్ట కాల్చి మీదా వేస్తున్నారన్నారని మండిపడ్డారు. తప్పు ఏదైనా జరిగితే బయట పెట్టాలనియ కోరారు. ఐఏఎస్‌ల్పై ఆరోపణలు వస్తే చర్యలు తీసుకోవాలన్నారు.



# పాకిస్థాన్‌లో నవాజ్ సంకీర్ణమే..



● పొత్తుకు భుట్టో పార్టీ ఓకే..! ● రాజకీయ, ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకు వస్తానంటున్న మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ ● ఎవరికి వారే తమదే విజయమంటూ ప్రకటించుకున్న వైనం ● లండన్ ప్లాన్ విఫలమైందంటూ ఇమ్రాన్ ప్రకటన ● అరాచక పాలనకు దూరంగా ప్రభుత్వముండాలంటున్న సైన్యం

ఇస్లామాబాద్: పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇటు పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ (పీటీఐ).. అటు పాకిస్థాన్ ముస్లిం లీగ్ (నవాజ్) వేటికవే విజయాన్ని ప్రకటించుకున్నాయి. ప్రస్తుతానికి ఎవరికీ స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. దేశంలో రాజకీయ, ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకువచ్చేందుకు మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృఎత్వంలోని పీఎంఎల్–ఎన్, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ కలిసి పనిచేయాలని అంగీకారానికి వచ్చాయి. దీనిలో భాగంగా ఇరు పక్షాలకు చెందిన నేతలు శుక్రవారం రాత్ర లాహోర్లో సమావేశమయ్యారు. ఈ మేరకు స్థానిక మీడియా వెల్లడించింది. ప్రభుత్వ ఏర్పాటుపై తమ అభిప్రాయాలను పంచుకున్నారని తెలిపింది.

ఇదిలా ఉండగా.. తమ పార్టీ అగ్రనేత ఇమ్రాన్ ఖాన్ ఏఐ జనరేటెడ్ ప్రసంగాన్ని పీటీఐ పార్టీ విడుదల చేసింది. దేశ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించినట్లుగా ఆ వీడియోలో ఉంది. మీ ఓట్ల వల్ల లండన్ ప్లాన్ విఫలమైంది. పాకిస్థానీ ప్రజలు ఆయన్ను (నవాజ్ షరీఫ్ను ఉద్దేశించి) విశ్వసించడం లేదు. మీ ఓటు శక్తిని ప్రతిఒక్కరూ చూశారు. ఇప్పుడు పోలింగ్ ఫలితాన్ని రక్షించుకోవాల్సి ఉంది. భారీగా నమోదైన పోలింగ్ ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపర్చింది. ఆయన పార్టీ 30 సీట్లలో వెనకబడి ఉన్నప్పటికీ విక్టరీ ప్రసంగం చేసిన తెలివితక్కువ నాయకుడు షరీఫ్ అని ఇమ్రాన్ ఖాన్ అన్నారు.

ఎన్నికల నిర్వహణ విజయవంతమైదంటూ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికలు, ప్రజాస్వామ్యం ప్రజలకు సేవ చేయడానికేనని అన్నారు. స్వప్రయోజనాలకంటే దేశ ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. 25 కోట్ల మంది ప్రజల కోసం అరాచక పాలనకు దూరంగా స్థిరమైన ప్రభుత్వం ఏర్పడాలి అని వ్యాఖ్యలు చేశారు.

మరోవైవు, కేంద్రం, రాష్ట్రాల్లో ప్రభుత్వ ఏర్పాటుకు ఇమ్రాన్ పార్టీ కూడా కూడా మిత్ర పక్షాలతో చర్చలు జరుపుతోంది. ఇప్పటివరకు ఉన్న సమాచారం ప్రకారం.. ఇమ్రాన్ బలపరిచిన అభ్యర్థులు 99 సీట్లలో విజయం సాధించారు. పీఎంఎల్–ఎన్ 71, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ(పీపీపీ) 53, ఇతర చిన్న పార్టీలు 27 స్థానాలను దక్కించుకున్నాయి. ఇంకా 15 సీట్లలో ఫలితం వెల్లడికావాల్సి ఉంది. ఇదిలా ఉంటే.. ఓటింగ్ ముగిసి 40 గంటలు గడుస్తున్నా ఇంతవరకు ఎన్నికల ఫలితాలపై స్పష్టమైన ప్రకటన రాలేదు. దీనిపై అంతర్జాతీయ సంస్థలు, ప్రపంచ దేశాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి.

## 12 కేసుల్లో ఇమ్రాన్ ఖాన్‌కు బెయిల్.. అయినా జైల్లోనే



ఇస్లామాబాద్: పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ఖాన్ కు 12 కేసుల్లో బెయిల్ మంజూరైంది. ఆయనతో పాటు విదేశాంగ శాఖ మాజీమంత్రి షా మహమ్మద్ ఖురేషీకి కూడా ఊరట లభించింది. ఈ కేసులలో నిందితులు అందరూ బెయిల్పై ఉన్నందున ఖాన్ను జైల్లో ఉంచడం సమర్థనీయం కాదని ఈసందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. గత ఏడాది మేలో మిలటరీ కార్యాలయాలపై దాడులకు సంబంధించి ఈ కేసులు నమోదయ్యాయి.కోర్టు బెయిల్ ఇచ్చినప్పటికీ ఇమ్రాన్ జైల్లోనే ఉండాల్సిన పరిస్థితి. దీనికి కారణం ఆయనకు ఇప్పటికే పలు కేసుల్లో శిక్షలు పడటం. ఇదిలాఉంటే.. ఆయన బలపరిచిన అభ్యర్థులు సార్వత్రిక ఎన్నికల్లో మెజార్టీ సీట్లు గెలుచుకుంటున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. గత ఏడాది మేలో అవినీతి కేసులో ఇమ్రాన్ అరెస్టు కాగానే.. ఆయన మద్దతుదారులు, పార్టీ కార్యకర్తలు దేశవ్యాప్తంగా నిరసనలకు దిగారు. మే 9న వివిధ ప్రభుత్వ కార్యాలయాలపై ఇమ్రాన్ మద్దతుదారులు దాడులకు దిగి భవనాలను ధ్వంసం చేశారు. రావల్పిండిలోని ఆర్మీబేస్ క్యాంప్పైనా దాడి చేశారు. ఈ హింసాత్మక ఘటనలపై ఇమ్రాన్ సహా 100 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు.

# ఎన్నికలకు ముందే సీఏఏ



● ఎన్డీయే కూటమికి 400 సీట్లు ఖాయం ● కేంద్రమంత్రి అమిత్ షా ప్రకటన

దిల్లీ: ప్రధాని మోదీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకి వస్తుందని భాజపా అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. లోక్సభ ఎన్నికలకు ముందే పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ) అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. మన ముస్లిం సోదరుల్ని సీఏఏకి వ్యతిరేకంగా తప్పుదోవపట్టిస్తున్నారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్లో హింసను ఎదుర్కొని భారత్కు వచ్చినవారికి పౌరసత్వం ఇవ్వడమే సీఏఏ ఉద్దేశం. ఏ ఒక్కరి భారత పౌరసత్వాన్ని లాక్కోవడం కోసం కాదు అని స్పష్టం చేశారు. సీఏఏ అమలుకు ముందు దానికి సంబంధించిన నిబంధనలను జారీ చేస్తామన్నారు.

ఇక, లోక్సభ ఎన్నికల్లో భాజపా 370 సీట్లు గెలుచుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మే ఆర్టికల్ 370 ని రద్దు చేశాం. అందుకే దేశ ప్రజలు భాజపాకు 370 సీట్లు.. మొత్తంగా ఎన్డీయేకు 400 సీట్లు ఇచ్చి ఆశీర్వదిస్తారని నమ్ముతున్నాను అని అమిత్ షా వ్యాఖ్యానించారు. దిల్లీలో గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో ఈ మేరకు మాట్లాడారు. రాష్ట్రీయ లోక్దళ్ , శిరోమణి అకాలీదళ్ వంటి ప్రాంతీయ పార్టీలు ఎన్డీయేలో చేరతాయా? అని ప్రశ్నించగా.. మేం ఫ్యామిలీ ప్లానింగ్ను నమ్ముతాం కానీ రాజకీయాల్లో కాదు అని సమాధానమిచ్చారు. మరిన్ని పార్టీలు ఎన్డీయేలో చేరతాయని పరోక్షంగా వెల్లడించారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృఎత్వంలో జరుగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర గురించి కూడా అమిత్ షా స్పందించారు. 1947లో దేశ విభజనకు కారణమైన ఆ పార్టీ నేతకు ఈ తరహా యాత్రతో ముందుకు వెళ్లే అర్హత లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన శ్వేతపత్రం గురించి మాట్లాడుతూ.. 2014లో భారత ఆర్థిక వ్యవస్థ ఒడుదొడుకుల్లో ఉంది. అంతటా కుంభకోణాలే. విదేశీ పెట్టుబడులు రావడం లేదు. అప్పుడే శ్వేతపత్రం తెచ్చి ఉంటే.. ప్రపంచానికి తప్పుడు సందేశం వెళ్లేది. ఈ పదేళ్లలో ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టాం. అవినీతి లేదు. విదేశీ పెట్టుబడులు భారీగా వచ్చాయి. అందుకే ఈ పత్రాన్ని తీసుకురావడానికి ఇదే సరైన తరుణం అని తెలిపారు. రాముడు జన్మించిన ప్రాంతంలో రామమందిరాన్ని నిర్మిస్తారని దేశ ప్రజలు 500 ఏళ్లపాటు నమ్మారని, బుజ్జగింపు రాజకీయాల కారణంగా ఆ కల ఆలస్యమైందన్నారు.

## దేశంలో అవినీతిపరుల అమృతకాలం

● అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రధానిది ప్లానింగ్‌కాదు మోడలింగ్
● కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శలు



దిల్లీ: దేశంలో అవినీతిపరుల అమృఎతకాలం నడుస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. దిల్లీలోని ప్రగతి మైదాన్ టన్నెల్ లోపాలపై ఓ కథనాన్ని ఉటంకిస్తూ.. ఎక్స్ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రూ.777 కోట్లతో నిర్మించిన ప్రగతి మైదాన్ టన్నెల్ ఒక్క ఏడాదిలోనే పనికిరాకుండా పోయింది. అభివృఎద్ధి ప్రాజెక్టుల విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్లానింగ్‌తో కాకుండా మోడలింగ్‌తో ముందుకెళ్తున్నారు. మరోవైపు.. ఈడీ, సీబీఐ సంస్థలు అవినీతిపై కాకుండా ప్రజాస్వామ్యంపై పోరాడుతున్నాయి అని ఆరోపించారు.

సెంట్రల్ దిల్లీని నగర తూర్పు ప్రాంతాలతో అనుసంధానం చేస్తూ.. ప్రగతి మైదాన్ ఇంటిగ్రేటెడ్ ట్రాన్సిట్ కారిడార్ ప్రాజెక్ట్ చేపట్టారు. ఇందులో భాగంగా 1.3 కి.మీ. పొడవైన సొరంగం, ఐదు అండర్పాస్లు నిర్మించారు. 2022 జూన్లో ప్రధాని మోదీ వీటిని ప్రారంభించారు. అయితే, టన్నెల్లో నీళ్లు నిలిచిపోవడం, పగుళ్లు రావడం వంటి అనేక లోపాలు వెలుగుచూశాయని.. పనుల్లో జాప్యం, నిర్వహణ లేమీ కారణంగా సమస్యలు తలెత్తినట్లు దిల్లీ ప్రజాపనుల విభాగం(పీడబ్ల్యూడీ) పేర్కొంది. రూ.500 కోట్లు జమ చేయాలని, వెంటనే డిజైన్ను సరిదిద్దడంతో పాటు మరమ్మతులు ప్రారంభించాలని ఎల్ అండ్ టీకి నోటీసు జారీ చేసింది.

# కాంగ్రెస్ పాలన మాటల గారెడి
# కేసీఆర్ పాలన అంకెల గారడీ



● మైనార్టీలకు పెద్దపీట వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం ● అధిక శాతం ఉన్న బీసీలకు మొండిచేయి చూపింది ● బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గత ప్రభుత్వాన్ని తిట్టడానికే ఎక్కువ పేజీలు కేటాయించారు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాల కోసం చెప్పిందేమీ లేదనీ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. వ్యవసాయానికి రూ.19,746 కోట్లు కేటాయించారు. మరి రైతుబంధు (భరోసా), రైతు రుణమాఫీ, పంట బీమా, రైతు బీమా, వడ్డీ లేని పంటరుణాలు, విత్తనాభివృఎద్ధి పరిస్థితేంటి? ఇలా అనేక వ్యవసాయరంగ కార్యక్రమాలకు ఈ బడ్జెట్ ఎలా సరిపోతుందో సమాధానం చెప్పాలన్నారు. కౌలు రైతులకు, రైతు కూలీలకు భరోసా ఇస్తామన్నారు. అవి నీటిమీద రాతలేనా..? కాంగ్రెస్ 6 గ్యారంటీల్లో రైతులకు ఇచ్చిన గ్యారంటీ.. ఇక అమలుకానట్టేనన్నారు.

**రైతులకు ధోఖా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.**

రైతుల కోసం వరంగల్ లో కాంగ్రెస్ ఇచ్చిన రైతు డిక్లరేషన్ చిత్తు కాగితమేనని కాంగ్రెస్ బడ్జెట్ చెబుతోందనీ, కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల వాగ్దానాల్లో మొదటి సమావేశంలో బీసీ సబ్ ప్లాన్ చట్టబద్ధం చేస్తామన్నారు. వాగ్దానాన్ని తుంగలో తొక్కి బీసీలను నిలువునా మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం. కామారెడ్డి లో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ చెత్తబుట్టలో వేశారు. బడ్జెట్ 73వ రాజ్యాంగ సవరణ గురించి చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం. అంబేద్కర్ మాటలను ఉటంకించారు.

కాని, అమలులో మాత్రం చిత్తశుద్ధి లేదు. మొన్న ఫిబ్రవరి 2వ తేదీ నుంచి గ్రామ పరిపాలన కోసం ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన సర్పంచులను తొలగించి, ప్రత్యేక అధికారులను నియమించిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీల బలోపేతం గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల గురించి బడ్జెట్ లో ఎక్కడా చెప్పలేదు. అంటే ఈ సంవత్సరంలో ఎన్నికలు నిర్వహించనట్లేనా..? గతంలో కూడా దశాబ్దాలుగా ఎన్నికలు నిర్వహించని చరిత్ర కాంగ్రెస్ పార్టీది: పట్టణాభివృఎద్ధి కోసం కేటాయించిన నిధులు కూడా అంతంతమాత్రమే.

(రూ. 11 వేల కోట్లే) మూసీ ప్రక్షాళన కోసం ఎంఐఎం నాయకుడు అక్బరుద్దీన్ తో లండన్ దాకా పోయిన ముఖ్యమంత్రి ఒకసారి గుజరాత్ సబర్మతీ నది దగ్గరకు వెళ్తే సుందరీకరణ ఎట్ల చేయాలో అర్థమవుతదన్నారు. 15% ఉన్న మైనారిటీలకు రూ. 2,200 కోట్లు కేటాయించిన ప్రభుత్వం 50% పైగా ఉన్న బీసీ సంక్షేమానికి రూ.8 వేల కోట్లు మాత్రమే కేటాయించి బీసీలను మోసం చేసింది. ఈ ప్రభుత్వం బీసీ వ్యతిరేక ప్రభుత్వం అని విమర్శించారు.

## బడ్జెట్‌లో శాఖల వారీగా కేటాయింపులు

● ఆరు గ్యారంటీలకు రూ.53,196 కోట్లు ● ఎస్సీ సంక్షేమానికి రూ.21874 కోట్లు
● ఎస్టీ సంక్షేమానికి రూ.13013 కోట్లు ● మైనార్టీ సంక్షేమానికి రూ.2262 కోట్లు
● బీసీ సంక్షేమానికి రూ.8 వేల కోట్లు




తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః 2024–25 సంవత్సరానికిగాను తెలంగాణ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. మెత్తం బడ్జెట్ రూ.2,75,891కోట్లుగా తెలిపారు. అందులో రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు కాగా.. మూలధన వ్యయం రూ.29,669 కోట్లుగా పేర్కొన్నారు. మొత్తం బడ్జెట్‌లో శాఖల వారిగా నిధుల కేటాయింపుల వివరాలు ఇలా ఉన్నాయి. ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసం రూ.53,196 కోట్లు, పరిశ్రమల శాఖకు రూ. 2543 కోట్లు, ఐటీ శాఖకు రూ.774 కోట్లు. పంచాయతీ రాజ్ శాఖకు రూ.40,080 కోట్లు. పురపాలక శాఖకు రూ.11692 కోట్లు, మూసీ రివర్ ఫ్రొంట్‌కు వెయ్యి కోట్లు. వ్యవసాయ శాఖకు రూ.19746 కోట్లు, ఎస్సీ, ఎస్టీ గురుకుల భవన నిర్మాణాల కోసం రూ.1250 కోట్లు. ఎస్సీ సంక్షేమానికి రూ.21874 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.13013 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి రూ.2262 కోట్లు, బీసీ సంక్షేమం, బీసీ గురుకుల భవనాల నిర్మాణం కోసం రూ.1546 కోట్లు. బీసీ సంక్షేమానికి రూ.8 వేల కోట్లు, విద్యా రంగానికి రూ.21389 కోట్లు, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు రూ.500 కోట్లు. యూనివర్సిటీల్లో సదుపాయాలకు రూ.500 కోట్లు, వైద్య రంగానికి రూ.11500 కోట్లు. విద్యుత్ – గృహ జ్యోతికి రూ.2418కోట్లు. విద్యుత్ సంస్థలకు రూ.16825 కోట్లు. గృహ నిర్మాణానికి రూ.7740 కోట్లు. నీటి పారుదల శాఖకు రూ.28024 కోట్లు కేటాయించారు.

# పేర్లు మార్చుతుందే కానీ ప్రగతి గేర్లను మార్చడం లేదు

● ఇది నేమ్ చేంజింగ్ ప్రభుత్వం ● గేమ్ చేజింగ్ ప్రభుత్వం కాదు ● ఇచ్చిన హామీల అమలుకు నిధులు కేటాయించని కాంగ్రెస్ ప్రభుత్వం ● గత ప్రభుత్వాన్ని విమర్శించడానికే బడ్జెట్ పరిమితమైంది ● పాత పెన్షన్లకు ఇక కొత్త ప్రభుత్వం ఎందుకు ? ● బడ్జెట్‌పై స్పందించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం పాత పేర్లను మార్చి కొత్త పేర్లు పెడుతామని అంటున్నది తప్ప ప్రగతి గేర్లను మార్చడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఇది కేవలం నేమ్ చేంజింగ్ గవర్నమెంటే కానీ గేమ్ చేజింగ్ గవర్నమెంట్ కాదన్న విషయం ఈ బడ్జెట్ ను చూస్తే అర్థమవుతుతోందని తేల్చిచెప్పారు. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పేరిట ఆడబిడ్డల వివాహాలకు కేసీఆర్ ప్రభుత్వం రూ. లక్ష చొప్పున అందించేదని, దానికి అదనంగా తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కానీ దానికి నిధులు కేటాయించకపోవడమే కాకుండా కనీసం బడ్జెట్ లో ప్రస్తావించలేదని ఎండగట్టారు. ఆశా వర్కర్ల జీతాలను రూ. 18 వేలకు పెంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, దాన్ని కూడా బడ్జెట్ లో ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం తన చిత్తశుద్ధిని బడ్జెట్ ద్వారా నిరూపించుకోలేకపోయిందని ధ్వజమెత్తారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కేటాయింపులు చేయకుండా కేవలం గత ప్రభుత్వాన్ని విమర్శించడానికే బడ్జెట్ పరిమితమైందని అన్నారు. శనివారం నాడు శాసన మండలి ఆవరణలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ తో కలిసి ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. మధ్యంతర బడ్జెట్ లో ప్రజలు చాలా ఆశించారని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు దారి చూపిస్తుందని భావించామని తెలిపారు. కానీ మధ్యంతర బడ్జెట్ తీవ్రంగా నిరాశపరిచిందని స్పష్టం చేశారు. కేటాయింపులు ముఖ్యం కాదని, ప్రభుత్వ దృఎక్పథం బడ్జెట్ ను సూచిస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలకు బడ్జెట్ లో కేటాయింపులు చేయలేదని స్పష్టం చేశారు. మైనారిటీ సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం చాలా మాటలు మాట్లాడిందని, ఇమాంలకు, మోజమ్లకు రూ. 10 వేలు ఇస్తామని, పిల్లల కోసం తౌఫే తాలిమ్ ను మొదలుపెడుతామని కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో చేర్చి బడ్జెట్ లో విస్మరించిందని విమర్శించారు. మైనారిటీ సంక్షేమానికి కేవలం రూ. 2 వేల కోట్లు మాత్రమే కేటాయించడమేంటని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో చెప్పిన సూక్ష్మ స్థాయి హామీల అమలు ప్రస్తావన బడ్జెట్ లో లేకపోవడం ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని స్పష్టమవుతోందని తెలిపారు. పేర్లు, చిహ్నాలు మార్చడానికి ఇచ్చిన ప్రాధాన్యత హామీల అమలుకు కేటాయింపులు చేపట్టడానికి ప్రభుత్వం ఇవ్వలేదని మండిపడ్డారు. కాగా, కేసీఆర్ హయాంలో ఒక్క నిమిషం కూడా విద్యుత్తు కోత లేకపోయేదని, కానీ ఇప్పుడు హైదరాబాద్ పట్టణంలోనే ప్రతి రోజూ 3–4 గంటల పాటు కరెంటు పోతుందని విమర్శించారు.

## 13న తెలంగాణ రాజకీయాల్లో జల యుద్ధం

● కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల పోటాపోటీ ప్రాజెక్టుల రాజకీయం
● బీజేపీ ఏం చేయబోతోంది

:తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతూండంతో తెలంగాణ రాజకీయ పార్టీలు మరోసారి కార్యకలాపాల్ని వేగం పెంచుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి వేగంగా కోలుకుని పార్లమెంట్ ఎన్నికల్లో పట్టు సాధించడానికి బీఆర్ఎస్ కృష్ణా ప్రాజెక్టుల అంశాన్ని అందుకుంది. కాంగ్రెస్ పోటీగా చలో మేడిగడ్డ కు పిలుపునిచ్చింది.

**13న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల్ని మేడిగడ్డకు తీసుకెళ్తున్న ప్రభుత్వం**

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ లోపంపై ప్రభుత్వం ఛలో మేడిగడ్డకు పిలుపునిచ్చింది. అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేలకు ప్రభుత్వం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాదోపవాదాలు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలు ఈనెల 12తో ముగియనున్నాయి. 12న అసెంబ్లీలో ఇరిగేషన్ శాఖపై శ్వేతపత్రం విడుదల, చర్చకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బడ్జెట్ అప్రప్రియేషన్ బిల్లుకు ప్రభుత్వం ఆమోదం తెలపనుంది.

**11వ తేదీన సీఎల్పీ సమావేశం**

అంతకంటే ముందు 11వ తేదీన సీఎల్పీ సమావేశం జరగనుంది. ఇరిగేషన్ చర్చపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేయనున్నారు. 13వ తేదీన మేడిగడ్డ ప్రాజెక్ట్ సందర్శనకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తెలిపారు. ఈనెల 13వ తేదీన ఉదయం 10.30 గంటలకు 119 ఎమ్మెల్యేలు, 40మంది శాసన మండలి సభ్యులను కాళేశ్వరం ప్రాజెక్ట్ సందర్శనకు ప్రభుత్వం తీసుకెళ్తుందని అసెంబ్లీలో రేవంత్ ప్రకటించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా 12న అసెంబ్లీలో ప్రాజెక్టులపై చర్చలో పాల్గొనాలని, 13న కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు రావాలని కోరుతున్నానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అంతేకాక.. ప్రతిపక్ష నేతను ప్రత్యేకంగా ఆహ్వానించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని అనుకున్నారు. అయితే మేడిగడ్డ సందర్శనకు ఉత్తమ్ ఆహ్వానిస్తారని తెలియడంతో ఆయన ఆగిపోయారని అంటున్నారు

**13న నల్లగొండలో బీఆర్ఎస్ సభ:** 13వ తేదీన బీఆర్ఎస్ నల్గొండలో బహిరంగ సభ నిర్వహించనుంది. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని నిరసిస్తూ కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాటుకు నిర్ణయించారు. ఇందుకోసం బీఆర్ఎస్ పార్టీ నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. నల్గొండ పట్టణ శివారులోని మర్రిగూడ బైపాస్ వద్ద నార్కట్ పల్లి –అద్దంకి హైవేకి ఆనుకునిఉన్న విశాలమైన స్థలంలో సభను నిర్వహించాలని ఇప్పటికే బీఆర్ఎస్ నేతలు నిర్ణయించారు. బీఆర్ఎస్ బహిరంగ సభ తలపెట్టిన రోజునే రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు తేదీని ఖరారు చేసింది. దీంతో తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ప్రాజెక్టుల అంశంపై రాజకీయ యుద్ధం తీవ్ర స్థాయికి చేరినట్లయింది.

# గిరిజన యోధుల విగ్రహాలు ప్రతిష్టించాలి

● చలో అసెంబ్లీకి పిలుపునిచ్చిన బిజెపి గిరిజన మోర్చా ● చలో అసెంబ్లీని భగ్నం చేసిన పోలీసులు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గిరిజన యోధుల విగ్రహాలను అసెంబ్లీ ప్రాంగణంలో ఆవిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా ఆధ్వర్యంలో చేలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేశారు. భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ ఆధ్వర్యంలో బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 నాడు ప్రభుత్వ సెలవు దినంగా వెంటనే ప్రకటించాలని మరియు భాగ్యనగరం నడిబొడ్డున 108 అడుగుల సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రభుత్వం ప్రతిష్టించాలని, మన్యం వీరుడు కొమరం భీం విగ్రహాన్ని ప్రతిష్టించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడానికి శాంతియుతంగా అసెంబ్లీ కార్యక్రమానికి బయలుదేరిన గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ గారిని మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనవత్ రవి నాయక్, సేవలాల్ జయంతి ఉత్సవ సమితి రాష్ట్ర కో–కన్వీనర్ అమ్మ శ్రీను గిరిజన మోర్చా రాష్ట్ర , జిల్లా నాయకులను అక్రమ అరెస్టు చేసి అంబర్ పేట పోలీస్ స్టేషన్ కి తరలించారు.

రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ ఈ అసెంబ్లీ సమావేశంలోనే బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 నాడు ప్రభుత్వ సెలవు దినంగా వెంటనే ప్రకటించాలి. భాగ్యనగరం నడిబొడ్డున 108 అడుగుల సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రభుత్వం ప్రతిష్టించాలి. మన్యం వీరుడు కొమరం భీం 100అడుగుల విగ్రహాన్ని ప్రతిష్టించాలని డిమాండ్ చేసారు.

## తెలంగాణను పునర్నిర్మించే బడ్జెట్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను వునర్నిర్మించే విధంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఉందని రెవెన్యూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణలో పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క తొలిసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉందన్నారు.

ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉందని, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో జాగ్రత్తగా ఆదాయ, వ్యయాలను ఆకలింపు చేసుకుంటూ ప్రజలకు ఏది అవసరమో దాన్ని గుర్తించి బడ్జెట్ ప్రవేశపెట్టిందన్నారు.

అభివృాఎద్ధి సంక్షేమానికి సమప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు అవసరమైన బడ్జెట్ను కేటాయించిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇళ్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలమున్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల సాయం అందించడానికి బడ్జెట్లో రూ.7,740 కోట్ల ప్రతిపాదించడం సంతోషకరమన్నారు.

## అందుకోసమే హరీశ్ దగ్గర ఐదువేల కోట్లు

### జగ్గారెడ్డి హాట్ కామెంట్స్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీమంత్రి హరీష్ రావు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎతులు, అపొజిషన్లో ఉన్నప్పుడు నీతులు చెబుతున్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆరోపించారు. శనివారం నాడు గాంధీభవన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ...హరీష్ రావు నిజంగా పాపాల భైరవుడేనని విమర్శించారు. హరీష్ రావు పెద్ద డ్రామా ఆర్టిస్ట్ అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రివ్యూలు చేస్తుంటే హరీష్ రావుకు నిద్ర పట్టడం లేదన్నారు.

2018 ఎన్నికల ముందు హరీష్ రావు రూ.5000 కోట్ల రూపాయలు దాచి పెట్టినట్టు సమాచారం ఉందన్నారు. తాను ముఖ్యమంత్రి కావడానికి హరీష్ రావు రూ.5000 కోట్ల లిక్విడ్ క్యాష్ రెడీ చేసి పెట్టాడని విమర్శించారు. రూ.5000 కోట్లు హరీష్ రావు ఎక్కడ దాచిపెట్టాడో బయటపెట్టాలని సీఎం రేవంత్కి లేఖ రాస్తానని తెలిపారు.

హరిరామ్ దగ్గర హరీష్ రావు డబ్బులు ఉన్నాయని విమర్శించారు. రెండోసారి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక హరీష్ రావుకు సంవత్సరం దాకా మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వ తప్పులన్నీ బయట పెడతామని.. ఇది ఆరంభం మాత్రమేనని తేల్చిచెప్పారు.



# మేడిగడ్డ విజిలెన్స్ విచారణ

## దోషులెవరో తేలుతారు

● 13న మేడిగడ్డ సందర్శన ● విపక్షాలకు సైతం ఆహ్వానం ● రేవంత్ సంచలన వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: మేడిగడ్డపై విజిలెన్స్ విచారణ జరుగుతుందిఈ విచారణలో దోషులో ఎవరో తేలుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ అసెంబ్లీలో శనివారం నాడు బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాత అసెంబ్లీ వాయిదా పడింది. అసెంబ్లీ వాయిదా పడిన తర్వాత రేవంత్ రెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ చేశారు.ఈ నెల 13న మేడిగడ్డ సందర్శనకు కేసీఆర్ ను ఆహ్వానిస్తున్నామని ఆయన చెప్పారు. బీఆర్ఎస్ వాళ్లకి ఈ నెల 13న రావడం కుదరకపోతే తేదీ మారుస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. వ్యవసాయం చేసే రైతులకు పెట్టు బడి సహాయం ఇచ్చేందుకే రైతు భరోసా పథకం ఉంటుందన్నారు.

గత ప్రభుత్వం వ్యవసాయం చేయని వారికి కూడ రైతుబంధ పథకం కింద ఆర్థిక సహాయం అందించారన్నారు. సెక్రటేరియట్, అమరవీరుల స్థూపం, అంబేద్కర్ విగ్రహం నిర్మాణంలో అవినీతిపై విచారణకు ఆదేశించనున్నట్టుగా సీఎం చెప్పారు. వాస్తవాలపై బడ్జెట్ ఉండాలని తాము చూశామన్నారు. ఏడాదంతా అబద్దాలు చెప్పడం ఎందుకని తొలిరోజే నిజం చెప్పినట్టుగా రేవంత్ రెడ్డి వివరించారు.రుణమాఫీపై బ్యాంకులతో చర్చిస్తున్నట్టుగా ఆయన తెలిపారు. ఇరిగేషన్ పై శ్వేతపత్రం విడుదల చేస్తామని ఆయన వివరించారు. గతంలో ఇరిగేషన్ లో రూ. 16 వేల కోట్లు అప్పులు కట్టినట్టుగా ఆయన తెలిపారు. అనవసరమైన టెండర్లు రద్దు చేస్తామన్నారు.ఎమ్మెల్యేలు ఎవరైనా సీఎంను కలవచ్చని ఆయన చెప్పారు. వాళ్ల స్వంత పార్టీకే అనుమానం ఉంటే తానేం చేయాలని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ కు చెందిన 20 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతారని జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు తన దృాఎష్టికి రాలేదన్నారు. ఎవరైనా పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకొంటే అధిష్టానానిదే తుది నిర్ణయమన్నారు. అసెంబ్లీలో తాను తెలంగాణ భాషనే మాట్లాడుతున్నానని చెప్పారు.

పరదేశికంగా పనిచేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అభివృాఎద్ధికి అన్ని పార్టీలు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందదని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షం కూడా అభివృాఎద్ధి నిరోధకంగా మారకూడదని స్పష్టం చేశారు.

# పీవీకి భారతరత్న మోడీ గొప్పతనం

● బహుభాషా కోవిదుడు పీవీకే గౌరవం తెలంగాణ ప్రజలకు గౌరవం

● బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బహుభాషా కోవిదుడు భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వడం ప్రధాని మోదీ గొప్పతనం అని బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ అన్నారు. బడ్జెట్లో వైద్యరంగానికి రూ. 11 వేల కోట్లు కేటాయించిన ఈ ప్రభుత్వం అసలు రాజీవ్ ఆరోగ్య శ్రీని తెలంగాణలో అమలు చేస్తోందా? దీనికోసం ఎన్ని నిధులు అవసరం? ఎంత కేటాయించారు? కాంగ్రెస్ 6 గ్యారంటీల్లో ఇందిరమ్మ ఇండ్ల గురించి గొప్పగా చెప్పుకున్నరు. బడ్జెట్ లో కేటాయించింది మాత్రం రూ. 7,700 కోట్లు. మీరు వాగ్దానం చేసినట్లుగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు కట్టడానికి మొత్తం రూ. 22 వేల కోట్లు అవసరమైతే.. ఇచ్చింది రూ. 7,700 కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేపీ మాజీ శాసనసభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడారు. తెలంగాణ మట్టిబిడ్డ పీవీ నరసింహారావు కి భారతరత్న వురస్కారంతో గౌరవించినందుకు ప్రధాని నరేంద్ర మోదీ కి తెలంగాణ ప్రజల తరఫున ధన్యావాదాలు తెలిపారు.నిజాం నిరంకుశ వ్యవస్థకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగినప్పుడు నాగవూర్ కేంద్రంగా క్యాంపులో ఉండి పేదప్రజల కోసం తుపాకి పట్టుకుని పోరాడిన బిడ్డ పీవీ నర్సింహారావు. విద్యార్థి దశలోనే ఆనాటి నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఇచ్చి, చురుకుగా ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రెండు దశాబ్దాలకు పైగా శాసనసభ్యులుగా పనిచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నవుడు దున్నేవారికే భూమి ఉండాలని భూసంస్కరణలను సమున్నతంగా అమలు చేసిన మహనీయుడు పీవీ పీవీ చేసిన సేవలకు గుర్తింపునివ్వని పార్టీ కాంగ్రెస్. నరేంద్ర మోదీ ప్రభుత్వం పీవీ నర్సింహారావు గారికి భారతరత్న వురస్కారంతో గౌరవించడం భారతజాతికే గర్వకారణం. తెలుగుజాతి ఆత్మగౌరవానికి గుర్తింపు దక్కినట్లుగా భావిస్తున్నామన్నారు. కాని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చూస్తుంటే రూ. 5 లక్షల కోట్లు ఖర్చు పెడితేనే హామీలు అమలయ్యేలా కనపడుతున్నాయన్నారు. బడ్జెట్ లో వ్యవసాయ శాఖకు రూ.19,746 కోట్లు మాత్రమే కేటాయించారు.

రైతుబంధు (భరోసా) కోసం రూ. 15 వేలు వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేల చొప్పున ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ అమలు చేస్తామంది అయితే ఇవన్నీ అమలు చేయాలంటే రూ. 34 వేల కోట్లు ఈ సంవత్సరం ఉంటుందా.. లేదా..? స్పష్టత ఇవ్వలేదు. అంటే రైతులకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు ఉత్తదేనని కనిపిస్తోందన్నారు. రాష్ట్రంలోని 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు రూ.2500 ఆర్థిక సాయం ఇస్తమని కాంగ్రెస్ ప్రకటించింది. వితంతువులకు, ఒంటరి మహిళలకు రూ.4 వేల చొప్పున ప్రతినెలా ఇవ్వాల్సి ఉన్నది. అయితే బడ్జెట్ లో మాత్రం ఎక్కడా నిధులు కేటాయించలేదు. ఇచ్చిన హామీలు అమలు చేస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింవుల్లో మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ప్రతి నిరుద్యోగికి రూ. 4 వేలు ఇస్తామనే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో ప్రస్తావించలేదు..కాంగ్రెస్ బడ్జెట్ చూస్తే ప్రజలు నవ్వుకునేలా ఉంది తప్పితే.. వారి ఆశలు నెవరేర్చేలా లేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో 66 అంశాలు ప్రస్తావించారు..రాష్ట్రంలో 52 శాతం ఉన్న బీసీ ప్రజానీకానికి ప్రతి సంవత్సరం రూ. 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లకు గాను లక్షకోట్ల రూపాయలు ఖర్చు పెడతామని కాంగ్రెస్ చెప్పింది. అయితే, బడ్జెట్ లో కేవలం రూ. 8 వేల కోట్లు మాత్రమే కేటాయించిన్రు..బడ్జెట్ ను చూస్తే బీసీల అభ్యున్నతి కోసం రూపాయి ఖర్చు పెట్టే ఆస్కారం లేదు. బిహార్ వంటి రాష్ట్రాల్లో బడ్జెట్ లో 15 శాతం మేర ఖర్చు పెడుతున్నారని చెప్పారు.

కాని, విద్యా రంగానికి పెట్టే ఖర్చులో కేవలం ఉద్యోగులకు జీతభత్యాలకు మాత్రమే నిధులు సరిపోతుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. లేదంటే ప్రజాక్షేత్రంలో తిరుగుబాటు తప్పదన్నారు.ఈ మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ , పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, రాణి రుదమ్ర, సునీత రెడ్డి, కట్టా సుదాకర్ తో పాటు రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



# రుణమాఫీకి నిధులేవి ?

● రైతుబంధుకు ముగింపు పలికేలా కాంగ్రెస్ ● బడ్జెట్పై హరీశ్రావు విమర్శలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్పై మాజీ ఆర్థిక శాఖ మంత్రి,బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. రైతుబంధుకు ముగింపు పలికేలా ప్రభుత్వం ఆంక్షలు పెడుతోందని,6 గ్యారంటీల్లో 13 అంశాలు వున్నాయని హరీశ్ రావు చెప్పారు. రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను గురువారం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ను ప్రవేశపెట్టింది. దీనిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. అసెంబ్లీ మీడియా పాయింట్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ రుణమాఫీకి బడ్జెట్లో నిధులు కేటాయించలేదన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం హ్యాండ్ ఇస్తోందని.. రైతుల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని హరీశ్ రావు పేర్కొన్నారు. నిండు అసెంబ్లీలో అబద్ధాలు చెబుతున్నారని, ఎక్కడా 14 నుంచి 15 గంటలు కరెంట్ రావడం లేదని ఆయన దుయ్యబట్టారు. 6 గ్యారంటీలపై చట్టం చేస్తామన్నారు ఏమైందని హరీశ్రావు ప్రశ్నించారు. 82 వేల కోట్లు అవసరమైతే .. బడ్జెట్లో ప్రతిపాదించింది 16 వేల కోట్లని ఆయన ఎద్దేవా చేశారు. నాడు కాంగ్రెస్ పాలనలో రైతులు ఆనందంగా వున్నారనడం జోక్ కాదా అని హరీశ్ దుయ్యబట్టారు. వడ్లకు బోనస్ అనేది బోగస్గా మారిపోయిందని.. 100 రోజుల్లోనే హామీలు అమలు చేస్తామని బడ్జెట్లో ఎక్కడా ప్రస్తావించలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధుకు ముగింపు పలికేలా ప్రభుత్వం ఆంక్షలు పెడుతోందని.. 6 గ్యారంటీల్లో 13 అంశాలు వున్నాయని హరీశ్ రావు చెప్పారు. బడ్జెట్ అన్నదాతలను ఆగం చేసేలా వుందని.. శ్వేతపత్రాలతో కాంగ్రెస్ కాలం గడువుతోందని ఆయన చురకలంటించారు. కొండంత ఆశ చూపి గోరంత కూడా కేటాయించని బడ్జెట్ ఇదని.. 2 హామీలు అమలు చేశామంటూ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల కరెంట్పై రైతులకు బాండ్ పేపర్లు పంచలేదా అని ఆయన ప్రశ్నించారు. మీరు ప్రజలను మోసం చేస్తున్నారు.. ఆత్మవంచన చేసుకుంటున్నారని హరీశ్ దుయ్యబట్టారు. పంటల బోనస్కు రూ.15 వేల కోట్లు, రుణమాఫీకి రూ.40 వేల కోట్లు అవసరమన్నారు. ఇళ్ల నిర్మాణానికి రూ.23 వేల కోట్లు అవసరమవుతాయని.. ఇందిరమ్మ ఇళ్లకు రూ.7,700 కోట్లు పెట్టారని.. నిరుద్యోగ భృాఎతి ప్రస్తావనే లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### పీవీకి భారతరత్న ఇవ్వడం పట్ల

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నరేంద్ర మోదీ ప్రభుత్వం దివంగత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు కి భారతరత్న ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ సెల్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పీవీ నర్సింహారావు చిత్రపటానికి వుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ సెల్ కన్వీనర్ అన్నావజుల సూర్య ప్రకాశ్, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్, కప్పర ప్రసాద్, విజయలక్ష్మీ , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ తన మేథస్సుతో, ఆర్థిక సంస్కరణలతో భారత ఆర్థిక వ్యవస్థను వురోభివృాఎద్ధిలో నిలిపిన మహనీయుడు దివంగత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు అని కొనియాడారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ నినాదంతో రాజకీయ పార్టీలకు అతీతంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం భారతరత్న అవార్డులు ప్రకటించింది.

# బడ్జెట్ జనరంజకం

● పేద ప్రజలకు ఉపయోగపడే తెలంగాణ బడ్జెట్ ఇది

● 6 గ్యారంటీ పథకాలకు బడ్జెట్లో నిధులు కేటాయించడం సంతోషం ● ప్రజా పాలనలో ప్రజా ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యం

● టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: గతంలో ఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టలేని జనరంజకమైన బడ్జెట్ ను తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రవేశ ఎట్టిందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటిల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించడం చూస్తే పేద ప్రజలు సంతోషంగా ఉన్నట్లేనన్నారు. తెలంగాణ రైతాంగాన్ని ఆదు కునేలా వ్యవసాయ శాఖకు నీటిపారుదల శాఖకు ఈ బడ్జెట్ లో అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం వల్ల రైతుల కళ్ళలో ఆనందం చూసినట్లైతుందని, పేద ప్రజలకు పక్క గృాఎహ నిర్మాణాలు కోసం నిధులు కేటాయించడం విద్యుత్, గృాఎహజ్యోతికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం వల్ల ప్రజా ఆమోద యోగ్యమైన ప్రభుత్వంగా పేర్కొనవచ్చునన్నారు.తెలంగాణ రాష్ట్రం లో ఎస్సీ ఎస్టీ సంక్షేమం కోసం అధిక నిధులు కేటాయించడం వలన వెనకబడిన వర్గాల వారికి పెద్ద పీట వేసినట్లేనని,అదేవిధంగా అడుగు బలహీనవర్గాలు బీసీ సంక్షేమం కోసం కూడా బడ్జెట్లో నిధులు కేటాయించడం చూస్తే బడుగు బలహీన వర్గాల ప్రజలు మెచ్చుకున్నట్లేనన్నారు.

విద్యారంగం, యూనివర్సిటీలకు నిధులు కేటాయించడం చూస్తే విద్యార్థుల యువకుల భవిష్యత్తుకు భరోసా కల్పించినట్టేనని, ఈ విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ,ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా ప్రజా ప్రభుత్వం ప్రజా బడ్జెట్ ను రూపొందించింది అని,భవిష్యత్ లో పేదలను ధనవంతులుగా చేయడమే లక్ష్యం అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి గారు పేర్కొన్నారు.



# మన్యం ప్రజల జీవితాలకు ఆర్థిక స్వాంతన

● ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ ఆర్ పి సిసోడియా

● జీడీ పంటల ద్వారా అభివృద్ధి సాధించిన రైతులకు ఆర్పి జీడి రత్న అవార్డులు

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : నిజాయితీగా పని చేసినప్పుడు చాలా అవాంతరాలు ఏర్పడతాయని వాటిని అధికమించి ముందడుగు వేసిన వారు కార్య సాధకులు అవుతారని రాష్ట్ర మానవ వనరుల అభివృాఎద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ ఆర్ పి సిసోడియా తెలపారు. గిరిజనుల జీవితాల్లో మెరుగులు దిద్దేందుకు 30 సంవత్సరాల క్రితం తాను చేసిన కృాఎషి ఇప్పుడు ఫలితాలను ఇస్తుండటం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. 1994-1996 మధ్య కాలంలో సిసోడియా పార్వతీవురంలో ఐటడిఏ పిఓగా పనిచేసిన సందర్భంలో తొలిసారి ఇక్కడ గిరిజనులకు అసరా కలిగించేలా జీడితోటల పెంపకానికి అంకురార్పణ చేసారు. అది వారి జీవితాలలో పెనుమార్పుకు కారణమైంది. పార్వతీవురం తోటపల్లి జట్టు ట్రస్టులో వ్యవస్థాపకులు డా. డి. పారినాయుడు ఆధ్వర్యంలో శనివారం సుస్థిర జీడి తోటలో అంతర పంటలు -మహిళా సంఘాలతో సమన్వయంపై అవగాహనపై జరిగిన సదస్సుకు సిసోడియా ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రకృాఎతి వ్యవసాయంలో జీడి తోటల సాఫల్యతను నిపుణులు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జట్టు ట్రస్ట్ సౌజన్యంతో అశేష జీడి రైతుల సమాఖ్య తరవున సిసోడియాకు మన్య దీపధారి అవార్డును ప్రదానం చేశారు. కార్యక్రమంలో భాగంగా సిసోడియా తాను అంకితం తీసుకున్న ప్రకృాఎతి వ్యవసాయంలో జీడి సాగు విధి విధానాలు వుస్తకాన్ని ఆవిష్కరించారు.



జీడీ పంటల ద్వారా అభివృాఎద్ధి చెందిన పలువురు రైతులకు ఆర్పి జీడి రత్న అవార్డులను బహుకరించారు. ఈ సందర్భంగా సిసోడియా గతంలో తాను మన్యం జిల్లాలో ఐటీడీఏ పిఓగా పనిచేసినప్పుడు పార్వతీవురంలో నెలకొన్న పరిస్థితులను నెమరు వేసుకున్నారు.

## టీడీపీని చంద్రబాబు హీన స్థితికి తెచ్చాడు



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : మహానుభావుడు సీనియర్ ఎన్టీఆర్ నాడు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, నేడు చంద్రబాబు అదే టీడీపీని ప్రతీ వాళ్ల కాళ్ల దగ్గర పడేస్తున్నాడని ఏపీ తెలుగు అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసుల భయంతో చంద్రబాబు బీజేపీలో పొత్తులు పెట్టుకోవడానికి తహతహలాడుతున్నాడని విమర్శించారు. లక్ష్మీపార్వతి శనివారం గుంటూరులో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ఢిల్లీలో బీజేపీ పెద్దల్ని కలవాలని 25 సార్లు బ్రతిమిలాడుకుంటే ఒక మీడియేటర్ ద్వారా వారిని కలిశారనే ప్రచారం జరుగుతోందన్నారు. నాడు కాంగ్రెస్కు వ్యతిరేకంగా సీనియర్ ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీని స్థాపించారని, నేడు చంద్రబాబు అదే టీడీపీని ప్రతీ వాళ్ల కాళ్ల దగ్గర పడేస్తున్నాడు. చంద్రబాబు తెలుగుదేశం పార్టీని హీనమైన పరిస్థితి తీసుకువచ్చాడు. ఎంతో మహోన్నతమైన విలువలతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపిస్తే చంద్రబాబు నాయుడు ఆయనను బహిష్కరించారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా టీడీపీని స్థాపిస్తే మొన్న జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చంద్రబాబు సపోర్ట్ చేసి ఆయన శిష్యుడు రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేశాడు.

కేసుల భయంతోనే చంద్రబాబు బీజేపీతో పొత్తులు పెట్టుకోవడానికి తహతహలాడుతున్నాడన్నారు. బీజేపీకి చంద్రబాబు ఎంత డబ్బు అయినా ఇస్తానంటున్నాడు. అవసరమైతే టీడీపీని పూర్తిగా తీసేసుకుని కేసుల నుంచి బయటపడేమయని పెద్దల్ని వేడుకుంటున్నాడు. నారా లోకేష్ ఓ పనికిమాలిన వ్యక్తి. లోకేష్ను తీసుకొచ్చి ప్రజల మీద బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తున్నాడు. చంద్రబాబును ప్రజలు ఎంత అసహ్యించుకుంటున్నారో ఆయన సభలను చూస్తే అర్థమవుతుంది. పచ్చ మీడియా కూడా లోకేష్ మాదిరిగానే మారింది. లోకేష్ చెప్పినట్టు 200 సీట్లు వస్తాయని బాకా ఊదుతున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆశయం ఏమిటో ఎవరికీ తెలియదు

### మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ



తూర్పు గోదావరి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆశయాలు, సిద్ధాంతాలు అంటూ తిరిగే పవన్ కళ్యాణ్ అసలు ఆశయం ఏమిటో ఎవరికీ తెలియదని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృాఎష్ణ ఎద్దేవా చేశారు. కాసేపు బీజేపీతో పొత్తు అంటారు. అటు తర్వాత టీడీపీ తో కలిసి తిరుగుతారని విమర్శించారు.

కావు నేత ముద్రగడ కుటుంబాన్ని తీవ్రంగా హింసించిన చంద్రబాబుతోనే ఇప్పుడు పవన్ కలిసి వెళ్లడం వెనుక ఆశయం ఏమిటో అంటూ మంత్రి వేణుగోపాలకృాఎష్ణ మండిపడ్డారు. చంద్రబాబు ఏనాడు రాష్ట్రంలో సంపద సృాఎష్టించలేదని, సీఎం జగన్ హయాంలో రాష్ట్ర ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందని రిజర్వ్ బ్యాంకు మాజీ గవర్నర్ సుబ్బారావు చెప్పారని విషయాన్ని గుర్తుచేశారు. పవన్ కళ్యాణ్ ఆశతో పార్టీ పెట్టారో, ఆశయం కోసం పెట్టారో తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు. ఆశయాలతో వచ్చిన పార్టీలనే ప్రజలు నమ్ముతారని తెలిపారు.

### 29 వరకు కాంగ్రెస్ అభ్యర్థుల

## దరఖాస్తుల స్వీకరణ గడువు పెంపు




అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ ఎన్నికలకు ముహూర్తం దగ్గరవుతున్న వేళ ఏపీసీసీ కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ గడువును పెంచుతున్నట్లు వెల్లడించింది. ఈ నెల 29 వరకు పొడిగించింది. 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థుల నుంచి ఏపీసీసీ దరఖాస్తులు స్వీకరిస్తోంది. అసెంబ్లీకి 175 స్థానాలకు 810 దరఖాస్తులు, 25 పార్లమెంట్ స్థానాలకు 110 దరఖాస్తులు వచ్చాయి. దీంతో దరఖాస్తు గడువును మరో 20 రోజుల పాటు పొడిగించి, పోటీ చేసే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది.

గత నెల 24 నుంచి అసెంబ్లీ, ఎంపీ స్థానాలకు పోటీ చేసే ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. ఏపీ వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్కం ఠాగూర్ విజయవాడలో తొలి అప్లికేషన్ తీసుకున్నారు. ఏపీసీసీ అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి వైఎస్ షర్మిల ఏపీలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే పనిలో నిమగ్నమయ్యారు. అభ్యర్థుల ఎంపికపై కసరత్తు, ఆశావహుల దరఖాస్తుల స్వీకరణ, జిల్లాలలో పార్టీ పరిస్థితితో పాటు నూతన చేరికలు వంటి అంశాలపై ఆమె ప్రత్యేక దృష్టి సారించారు.

## 14 నుంచి పవన్ కళ్యాణ్ ఉభయ గోదావరి జిల్లాల పర్యటన

గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఉభయ గోదావరి జిల్లాల పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 14వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ పర్యటన సాగుతుంది. తొలి రోజు భీమవరంలో వివిధ సమావేశాలలో పాల్గొంటారు. తదుపరి అమలావురం, కాకినాడ, రాజమండ్రలలో సమావేశాలు ఉంటాయి. ఈ పర్యటనలలో భాగంగా పార్టీ ముఖ్య నాయకులు, స్థానికంగా ప్రభావశీలురు, ముఖ్యులతో భేటీ అవుతారు. ఈ క్రమంలోనే తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశమవుతారు. నియోజకవర్గాల స్థాయిలో ఇరు పార్టీల నాయకులు, శ్రేణుల మధ్య సుహృాఎద్భావ వాతావరణం ఏర్పాటు, పొత్తు ఫలితాల ఫలాల లక్ష్యంగా భేటీలు జరుగుతాయి.

పవన్ కళ్యాణ్ పర్యటనలు మూడు దశలుగా నిర్వహించాలని నిర్ణయించారు. తొలి దశలో ముఖ్య నాయకులు, ప్రభావశీలురు, ముఖ్యులతో సమావేశాలు ఉంటాయి. రెండో సారి పర్యటనలో పార్టీ స్థానిక కమిటీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళల సమావేశాలలో పాల్గొంటారు. మూడో దశలో ఎన్నికల ప్రచారం చేపడతారు. ఎన్నికల ప్రచారం చేపట్టేనాటికి పవన్ కళ్యాణ్ మూడు సార్లు ఆయా ప్రాంతాలకు వెళ్ళే విధంగా పర్యటనల షెడ్యూల్ సిద్ధమవుతోంది. ఉభయ గోదావరి జిల్లాల పర్యటన అనంతరం ఇతర ప్రాంతాలకు సంబంధించిన పర్యటనలను ఖరారు చేసేందుకు పార్టీ ప్రచార కమిటీ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది.

## విద్యకు ప్రాధాన్యత నివ్వని రాష్ట్ర బడ్జెట్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మొత్తం రాష్ట్ర బడ్జెట్ రూ.2,75,891 కోట్ల బడ్జెట్ లో విద్య కు.. రూ.21,389 కోట్లు కేటాయించారు.అది కేవలం బడ్జెట్ లో 7.75% . గత సంవత్సరం కేటాయింపుల కన్నా కొంత మెరుగైనా, నామ మాత్రంగానే కేటాయించారు. 2022-23 లో విద్య కు కేటాయింపులు రూ.16,043 కోట్లు అయితే మొత్తం బడ్జెట్ రూ.2,45,257 కోట్లు (6.5% శాతం) కాగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 15% గా హామీ ఇచ్చారు. కానీ అందులో సగం మాత్రమే కేటాయించారు.

26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, మరుగుదొడ్ల నిర్వహణ గురించి ప్రస్తావన లేకుండా రాబోయే ఇంటర్నేషనల్ స్కూళ్లకు రూ.500 కోట్లు కేటాయించడం శోచనీయం. విశ్వవిద్యాలయాల అభివృాఎద్ధి కి రూ.3000 కోట్లు కోరగా కేవలం రూ. 500 కోట్లు కేటాయించడంతో ఈ ప్రభుత్వం కూడా గత సర్కార్ కన్న మెరుగుగా ఆచరణ లేదు. ఆర్థిక అవరోధాలు అధిగమించి రాబోయే కాలంలో ఇచ్చిన హామీల మేరకు విద్యారంగం కోసం కనీసం 15% కేటాయిస్తారని ఆశిస్తున్నామని ముత్యాల రవీందర్ తెలిపారు.



# మత సామరస్యానికి ప్రతీక

# గుణదల మేరి మాత

## ఘనంగా శతవత్సరాల సంబరాలు
## లక్షలాదిగా తరలి వస్తున్న భక్త గణాలు

**భారతదేశం మత సామరస్యానికి ప్రతీక హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు సోదర భావంతో మెలుగుతూ ఉంటారు. అయితే మన దేశంలో తమిళనాడులో ఉన్న వేళంకని మాత చర్చ్ తర్వాత అంతటి ప్రసిద్ధి ఉన్న చర్చ్ ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ వద్ద గుణదల చర్చ్. ఇంకా చెప్పాలంటే, ఎవరి విశ్వాసాలకు అనుగుణంగా వారు పూజలు నిర్వహించుకోవటం ఇక్కడ ప్రత్యేకత . క్రిస్మస్, జనవరి ఫస్ట్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పర్వదినాల్లో పెద్ద స్థాయిలో క్రైస్తవులు గుణదలలోని మేరిమాత ఆలయానికి తరలి వస్తారు. దక్షిణ భారతదేశంలోని క్రైస్తవ క్షేత్రాల్లో రెండో అతి పెద్ద క్షేత్రం విజయవాడ నగరంలోని గుణదల మేరీమాత చర్చి. ఇప్పుడు శత వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది. మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు, దివ్య బలిపూజతో ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. మూడు రోజులపాటు నిర్వహించిన ఈ నూరు వసంతాల వేడుకలు ప్రత్యేక ప్రార్థనలతో లూర్థు మాత పుణ్యక్షేత్రం మొత్తం ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఆ విశేషాలు మీకోసం..**

గుణదల మాత మేరీ మందిరంలో శతాబ్ది ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు జరిగే 'నవ-దిన ప్రార్థనలు' (ప్రత్యేక ప్రార్థనలు) మందిరంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. విజయవాడ కొలీజియం బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు శతాబ్ది ఉత్సవాల ప్రారంభోత్సవ జెండాను ఎగురవేశారు. ఆలయ రెక్టార్ యేలేటి విలియం జయరాజు ఉద్యానవనాన్ని ప్రారంభించి, కొండపై ఉన్న గ్రోటో వరకు మార్చ్ నిర్వహించారు. బెంజ్ సర్కిల్ వద్ద ఉన్న సెయింట్ పాల్స్ కేథడ్రల్ చర్చి నుంచి జరిగిన ఊరేగింపులో వేలాది మంది విశ్వాసులు పాల్గొన్నారు. ఫిబ్ర వరి 11న శతాబ్ది ఉత్సవాలు ముగియను న్నాయి, ఇందులో వివిధ దేశాల నుంచి లక్షలాది మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉంది. చర్చి నిర్వాహకులు చర్చి మొత్తాన్ని రంగురంగుల దీపాలతో అలంకరించారు. వివిధ చర్చిల రెక్టార్‌లు, బిషప్‌లు నవదిన ప్రార్థనలు, పుణ్యక్షేత్రం వేడుకల్లో పాల్గొం టారు. "మాత మేరీని ఆరాధించడం వల్ల మంచి ఆరోగ్యం మరియు శ్రేయస్సు లభిస్తుందని నమ్ముతారు. శతాబ్ది ఉత్స వాల సందర్భంగా దేశంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు చర్చిని సంద ర్శించడం ప్రారంభించారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ప్రార్థనలకు ప్రాము ఖ్యత ఉంది మరియు భక్తులు ఈ ప్రార్థన లలో అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొంటారు, "అని రెక్టార్ జయరాజు అన్నారు.



గుణదల కొండపై చిన్న మేరీమాత విగ్రహాన్ని ప్రతిష్ఠించడంతో మేరీమాత గుడికి అంకురార్పణ జరిగింది. ఫ్రాన్స్‌లో లూర్దు మాత పండగ నిర్వహించినపుడు ఇక్కడ కూడా 1925 ఫిబ్రవరిలో మేరీమాత ఉత్సవాలు ప్రారంభించారు. అప్పటి నుండి మేరిమాత ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున రావటం ఆరంభం అయ్యింది. 1933లో చర్చి స్థాపించి పదేళ్లు అయిన సందర్భంగా కొండపై 18 అడుగుల శిలువ ఏర్పాటు చేశారు. 1947లో విజయ వాడ నగరంలో స్థిరపడిన తమిళనాడుకు చెందిన కథోలికులు, ఫాదర్ అర్లాటి ఆధ్వర్యంలో కొండ పైన 300 కేజీల ఆరోగ్యమాత విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అదే ఏడాది సహజంగా ఏర్పడిన గుహ ప్రాంగణంలో విశాలమైన దివ్య బలి పీఠాన్ని నిర్మించారు. 1951 లో గుహ నుంచి శిలువ వరకు మెట్ల మార్గం ఏర్పాటు చేశారు. ఈ మార్గంలో 14 క్రైస్తవ పుణ్య క్షేత్రాలు విశిష్టతను వివరించేలా, జపమాల పవిత్రత తెలుసుకునేలా క్రీస్తు జీవిత ఘట్టాలు రూపొందిం చారు. 1971లో ఫాదర్ తుమ్మా జోసెఫ్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో లూర్దు మాత చర్చి నిర్మించారు. క్రమంగా జనాదరణ పొందడంతో ఈ క్షేత్రం దేశవ్యాప్తంగా ప్రసిద్ధికెక్కింది. క్రిస్మస్, జనవరి ఒకటి, గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పర్వదినాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు.

### గుణదల మాత చరిత్ర ఇది...

బ్రిటిష్ ప్రభుత్వం 1923లో గుణదలలో సెయింట్ జోసఫ్స్ ఇన్‌స్టిట్యూట్ పేరుతో ఒక అనాథ శరణాలయాన్ని ఏర్పాటు చేసింది. ఇనిస్టిట్యూట్ కు డైరెక్టర్‌గా ఇటలీకి చెందిన ఫాదర్ పి. అర్లాటి ని నియమించారు. ఆయనే



### కలరా, కరోనాతో తిరునాళ్ళకు బ్రేక్

1946 నుండి తిరునాళ్ళు ఘనంగా జరుగుతున్నాయి. 1948లో కలరా ప్రబలటంతో తిరునాళ్ళు నిర్వహించలేదు.. ఆ తరువాత ఇటీవల మరో సారి కరోనా కారణంగా గుణదల మాత ఉత్సవాలను రద్దు చేయాల్సి వచ్చింది.

### పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు

మూడు రోజులపాటు వేడుకలకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షల సంఖ్యలో ప్రతిరోజు సమిష్టి దివ్యబలి పూజతో పాటు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. మేరీ మాతను ప్రార్థిస్తే సకల శుభాలు కలుగుతాయని నమ్మే ప్రజలందరూ ఈ 100 వసంతాల వేడుకలో పెద్ద ఎత్తున పాల్గొనటం గమనార్హం. గుణదల కొండ, చర్చితో పాటుపరిసర ప్రాంతాలు అన్ని విద్యుత్ కాంతులతో కళ కళలాడుతున్నాయి.

### ఫిబ్రవరిలోనే ఎందుకు..?



ఫ్రాన్సులోని లూర్థులో ఫిబ్రవరి 11న ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ ఆ తీరుగనే కనుక గుణదలలో కూడా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రతి జనవరి 31న నవదిన ప్రార్థనలతో ఈ ఉత్స వాలు ప్రారంభమవుతాయి. పూర్వం ఫిబ్రవరి 11న ఒక్కరోజే ఉత్స వాలు జరిగేవి. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో 3 రోజుల పాటు ఉత్సవాలు జరగాలని ఉత్సవ కమిటీ నిర్ణయం తీసుకుంది. అప్పటి నుంచి ప్రతి ఏటా ఫిబ్రవరి 9, 10, 11 తేదీల్లో గుణదల మాత ఉత్సవాలు నిర్వహణ జరుగుతోంది.

### తలనీలాలు సమర్పణ

గుణదల కొండ అనగానే అందరికి మేరిమాత పేరు గుర్తుకు వస్తుంది. కానీ ఇక్కడ మత సామరస్యం ఉంటుంది. ఇక్కడ ఎవరి విశ్వాసాలకు అనుగుణంగా వారు ప్రార్థనలు చేసుకోవచ్చు. కొండకు వచ్చే భక్తులు ఏ మతానికి చెందిన వారైనా వారి మతాలకు అనుగుణంగా ప్రార్థనలు చేసుకునే వీలుంటుంది. భక్తులు తలనీలాలు సమర్పించటం, అగర్బత్తీలు, కొవ్వొత్తులు వెలిగించి పూజలు చేసుకోటం, వాహనాలకు పూజలు చేసుకోవటం ఇలా ఎవరి విశ్వాసాలకు అనుగణంగా వాళ్లు ప్రార్థనలు చేసుకొని స్వస్థత చేకూర్చుకుంటారని మత పెద్దలు చెబుతున్నారు

### భక్తిశ్రద్ధలతో... శిలువ మార్గం

గుణదల కొండపై సహజసిద్ధంగా ఏర్పడిన గుహ నుంచి కొండపైన శిలువ వరకు చెదురుమదురు కాలిబాటలు ఉండేవి. అయితే 1951లో గుహకు ఇరువైపులా ఆర్చిలను నిర్చించి, శిలువ వరకు మెట్లమార్గం ఏర్పాటు చేశారు. ఈ కాలిబాటలో క్రైస్తవులు అత్యంత పవిత్రంగా భావించే 14 స్థలాల విశిష్టత వివరించేలా, జపమాల పవిత్రతను తెలుసుకునేలా క్రీస్తు స్వరూపాలతో క్రీస్తు జీవిత ఘట్టాలను ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా నవదిన ప్రార్థనల్లో పుణ్యక్షేత్రం రెక్టర్ చర్చి నుంచి గుహ వరకు దివ్యసత్ ప్రసాద పూజను నిర్వహిస్తారు.

### మొక్కులు తీర్చుకునే రోజులు

మేరీ మాత ఉత్సవాలు జరిగే మూడు రోజులూ క్రైస్తవులంతా భక్తిప్రపత్తులతో హాజరై మొక్కులను తీర్చుకుంటారు. నవంబర్‌లో జరిగే ప్రత్యేక ఆరాధనలకు, నవంబర్ నుంచి డిసెంబర్ వరకు సాగే ప్రత్యేక ప్రార్థనలకు కూడా రాష్ట్రవ్యాప్తంగా క్రైస్తవులు రావడం ఆనవాయితీగా వస్తోంది.





### లూర్థు నగరం గుహలానే

ఫ్రాన్సులో ఉన్న లూర్థు నగరంలో ఉన్న కొండ అడవిలో సోబిరస్ అనే 14 ఏళ్ల బాలిక వంట కోసం కలప ఏరుకునేందుకు వెళ్లగా అక్కడ మేరీ మాతను పోలి ఉన్న ఒక మహిళ కనిపించి ఆమెతో మాట్లాడిందని ఆ అమ్మాయి వచ్చి తల్లికి చెప్పింది. ఆ తేదీ ఫిబ్రవరి 11%ా% ఆ తేదీన మరియమాత భక్తులకు కనిపించిడం తో అక్కడ ఉత్సవాలు జరుగుతాయి. లూర్థు నగరంలో సహజమైన గుహలో ఉన్న మేరీమాత విగ్రహం తరహాలోనే ఇక్కడ కూడా సహజమైన గుహలో మేరీ మాత విగ్రహం ఉండడం వల్ల ఈ క్షేత్రం బాగా ప్రసిద్ధి చెందింది. దీంతో ఇక్కడ గుణదలలో కూడా అదే ఫిబ్రవరి 11న ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.



## అందుకే కోహ్లి జట్టులో లేడు... యువ పేసర్‌కు అవకాశం : బీసీసీఐ

ఇంగ్లండ్తో జరగనున్న చివరి మూడు టెస్టులకు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. ఊహించనట్లుగానే విరాట్ కోహ్లి టెస్టు సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. వ్యక్తిగత కారణాలతో కోహ్లి దూరమయ్యాడని బీసీసీఐ తెలిపింది. అతడి నిర్ణయాన్ని గౌరవిస్తున్నట్లు వెల్లడించింది. మరోవైపు గాయాలతో రెండో టెస్టుకు దూరమైన కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా తిరిగొచ్చారు. అయితే వైద్యబృఎందం ఇచ్చే క్లియరెన్సు బట్టి జట్టులోకి వస్తారని బీసీసీఐ తెలిపింది.మరోవైపు శ్రేయస్ అయ్యర్ జట్టుకు దూరమయ్యాడు. అతడి గురించి బీసీసీఐ వివరణ ఇవ్వలేదు. గాయం కారణంగా అతడు ఎంపిక కాలేదని సమాచారం. యువ బ్యాటర్లు సర్ఫరాజ్ ఖాన్, రజత్ పటిదార్ జట్టులో తమ స్థానాన్ని నిలువుకున్నారు. యువ పేసర్ ఆకాశ్ దీప్కు సెలక్టర్లు అవకాశం ఇచ్చారు. ఇంగ్లండ్ లయన్స్తో జరిగిన అనధికారిక టెస్టు సిరీస్లో ఆకాశ్ సత్తాచాటాడు. దీంతో జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ముకేశ్ కుమార్తో అతడు పేస్ బాధ్యతలు పంచుకోనున్నాడు. అయితే రంజీ ట్రోఫీలో వరుస శతకాలు బాదుతున్న పుజారాకు సెలక్టర్లు మొండిచేయి చూపించారు. యువ ప్లేయర్ల వైపు మొగ్గుచూపారు. అలాగే ఆవేశ్ ఖాన్, సౌరభ్ కుమార్లను జట్టు నుంచి తప్పించారు. రెండో టెస్టు కోసం జడేజా స్థానంలో సౌరభ్ ఎంపికైన విషయం తెలిసిందే.కాగా, అయిదు టెస్టుల సిరీస్లో భాగంగా ఫిబ్రవరి 15 నుంచి రాజ్కోట్ వేదికగా మూడో టెస్టు ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 23నుంచి రాంచీలో నాలుగో టెస్టు, మార్చి 7వ తేదీ నుంచి చివరి టెస్టు ధర్మశాలలో జరగనుంది. తొలి టెస్టులో ఇంగ్లండ్ విజయం సాధించగా, రెండో మ్యాచ్లో భారత్ విజయం సాధించిన సంగతి తెలిసిందే.

భారత జట్టు:రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభమన్ గిల్, కేఎల్ రాహుల్, రజత్ పటిదార్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), కేఎస్ భరత్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముకేశ్ కుమార్, ఆకాశ్ దీప్

# భారత్ ఆస్ట్రేలియా ఫైనల్ మ్యాచ్




అండర్ 19 ప్రపంచకప్ 2024లో ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరిన టీమిండియా తుదిపోరుకు సిద్ధమైంది. ఆదివారం ఆస్ట్రేలియాతో జరిగే ఫైనల్లో అమీతుమీ తేల్చుకోనుంది. ఆల్రౌండ్ ప్రదర్శనతో వరుస విజయాలు అందుకున్న టీమిండియా.. అదే జోరులో ఫైనల్ గెలిచి ఆరో టైటిల్ కైవసం చేసుకోవాలని భావిస్తోంది.

మరోవైపు పాకిస్థాన్తో సెకండ్ సెమీఫైనల్లో ఒక్క వికెట్తో థ్రిల్లింగ్ విక్టరీ అందుకున్న ఆస్ట్రేలియా నాలుగో టైటిల్పై కన్నేసింది. తద్వారా 14 ఏళ్ల నిరీక్షణకు తెరదించాలనుకుంటోంది. 2010లో ఆస్ట్రేలియా చివరిసారిగా అండర్ 19 ప్రపంచకప్ గెలిచింది. ఆ తర్వాత 2012, 2018లో ఫైనల్ చేరినా భారత్ చేతిలో ఓటమిపాలైంది. ఆసీస్ సైతం తాజా టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడలేదు.

ఫైనల్ వేదిక..?:

భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా ఫైనల్ మ్యాచ్ బెనోనిలోని విల్లోమోర్ పార్క్ మైదానంలో జరగనుంది. ఈ టోర్నీలోని రెండు సెమీఫైనల్లో ఈ మైదానంలోనే జరిగాయి.

ఫైనల్ టైమింగ్స్..:

భారత కాలమానం ప్రకారం అండర్ 19 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభం కానుంది.

ఫ్రీగా ఎలా చూడాలంటే..?:

అండర్ 19 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ బీసీసీఐ అధికారిక బ్రాడ్కాస్టర్ స్టార్ స్పోర్ట్స్లో ప్రత్యక్షప్రసారం కానుంది. డీస్నీ హాట్స్టార్ యాప్, వెబ్సైట్లోనూ ఈ మ్యాచ్ రానుంది. హాట్స్టార్లో ఈ మ్యాచ్ను ఫ్రీగా వీక్షించవచ్చు.

భారత జట్టు: అర్షిణి కులకర్ణి, ఆదర్శ్ సింగ్, రుద్ర మయూర్ పటేల్, సచిన్ ధాస్, ప్రియాన్షు మోలియా, ముషీర్ ఖాన్, ఉదయ్ శరణ్(కెప్టెన్), అరవెల్లి అవనిష్ రావు, సౌమీ పాండే, మురుగన్ అభిషేక్, ఇన్నేష్ మహజన్, ధనుష్ గౌడ, ఆరధ్యా శుక్లా, రాజ్ లింబాని, నమన్ తీవారి

ఆస్ట్రేలియా జట్టు: హ్యూ వీబ్గెన్ (కెప్టెన్), లాచ్లాన్ ఐట్కెన్, చార్లీ ఆండర్సన్, హర్కీరత్ బజ్వా, మహ్లీ బార్డ్మన్, టామ్ కాంప్బెల్, హ్యారీ డిక్సన్, ర్యాన్ హిక్స్, సామ్ కాన్స్టాస్, రాఫెల్ మాక్మిలన్, ఐడాన్ ఓ'కానర్, హర్జాస్ సింగ్, టామ్ స్ట్రాకర్, కల్లమ్ పెకెలర్, ఓల్లీ.

## చరిత్ర సృష్టించిన పృథ్వీ షా..!



టీమిండియా యువ ఓపెనర్ పృఎథ్వీ షా.. చరిత్ర సృఎష్టించాడు. దేశవాళీ ప్రతిష్టాత్మక టోర్నీ రంజీ ట్రోఫీలో ఫస్ట్ సెషన్లో రెండు శతకాలు నమోదు చేసిన తొలి బ్యాటర్గా చరిత్రకెక్కాడు. గాయంతో గత 6 నెలలుగా ఆటకు దూరమైన పృఎథ్వీ షా.. రీఎంట్ర ఇచ్చిన రెండో మ్యాచ్లోనే మెరుపు శతకం బాదాడు.

ముంబై జట్టు తరఫున బరిలోకి దిగిన పృఎథ్వీ షా భారీ శతకం సాధించాడు. ఛత్తీస్గఢ్తో జరుగుతున్న మ్యాచ్లో 107 బంతుల్లోనే శతకం సాధించాడు. ఓవరాల్గా 185 బంతులు ఆడి 18 ఫోర్లు, మూడు సిక్సర్లతో 159 పరుగులు చేశాడు. తొలి రోజు ఆట లంచ్ సెషన్లోనే రెండు సార్లు శతకం నమోదు చేసిన తొలి బ్యాటర్గా పృఎథ్వీ షా అరుదైన ఘనతను అందుకున్నాడు.

గతంలో అస్సాంతో జరిగిన మ్యాచ్లో 383 బంతుల్లో 379 పరుగులు చేసి రంజీ క్రికెట్ చరిత్రలో అత్యధిక వ్యక్తిగత స్కోర్ నమోదు చేసిన రెండో బ్యాటర్గా నిలిచాడు. ఈ మ్యాచ్లోనే తొలి రోజు ఫస్ట్ సెషన్లోనే శతకం పూర్తి చేసుకున్నాడు.భుపెన్ లాల్వాణి(102)తో కలిసి తొలి వికెట్కు 244 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించాడు. దాంతో ముంబై తొలి ఇన్నింగ్స్లో 351 పరుగులు చేసింది. ముంబై ఓపెనర్లు మినహా మరే బ్యాటర్ రాణించలేదు.ఆశీష్ చౌహన్(6/105) ఆరు వికెట్లతో సత్తా చాటగా.. రవి కిరణ్(3/53) మూడు వికెట్లు పడగొట్టాడు. విశ్వాస్ మాలిక్(1/44) ఓ వికెట్ తీసాడు. ఇంగ్లండ్ కౌంటీ క్రికెట్ టోర్నీ రాయల్ లండన్ వన్డే కప్లో తీవ్రంగా గాయపడి ఆటకు దూరమైన పృఎథ్వీ షా.. పూర్తి ఫిట్నెస్ సాధించి రంజీ ట్రోఫీ 2024లో బెంగాల్తో మ్యాచ్లో రీఎంట్ర ఇచ్చాడు.రాయల్ వన్డే కప్లో నార్తంప్టన్షైర్ తరఫున శతకాల మోత మోగించిన పృఎథ్వీ షా.. ఓ డబుల్ సెంచరీతో పాటు విధ్వంసకర సెంచరీ బాదీ అందరి దృఎష్టిని ఆకర్షించాడు. అంతలోనే ఫీల్డింగ్ చేస్తూ తీవ్రంగా గాయపడ్డాడు. మోకాలికి తీవ్ర గాయం కావడంతో గత 6 నెలలుగా మైదానానికి దూరమయ్యాడు. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో చికిత్స తీసుకున్న పృఎథ్వీ షా.. తీవ్రంగా శ్రమించి పూర్తి ఫిట్నెస్ సాధించి మళ్లీ ఆడటం మొదలుపెట్టాడు.అండర్ 19 ప్రపంచకప్ విజయంతో టీమిండియాలోకి దూసుకొచ్చిన పృఎథ్వీ షా అంతే వేగంగా జట్టుకు దూరమయ్యాడు. పేలవ ఫామ్, బలహీనమైన బ్యాటింగ్ టెక్నిక్, అనవసర వివాదాలు, ఫిట్నెస్ కోల్పోవడం పృఎథ్వీ షా ఆటను దెబ్బతీసాయి. మరో సెహ్వాగ్ అవుతాడని దిగ్గజాల ప్రశంసలు అందుకున్న పృఎథ్వీ షా చివరకు దేశవాళీ స్టార్గానే మిగిలిపోయాడు.

### ఉన్నత పదవిలో ఉన్నంత మాత్రాన

## గౌరవం రాదు : ధోనీ



గౌరవం అనేది ఉన్నత పదవిలో ఉన్నంత మాత్రాన రాదని... మన ప్రవర్తనతోనే దాన్ని సంపాదించుకోవాలని టీమిండియా మాజీ కెప్టెన్ ధోనీ చెప్పాడు. మాటలు చెప్పడం వల్ల ఉపయోగం ఉండదని... చేతల్లో చూపిస్తేనే సహచరుల నమ్మకం పొందగలమని అన్నాడు. గౌరవాన్ని సంపాదించుకోవడం చాలా ముఖ్యమని.. లేకపోతే డ్రెస్సింగ్ రూమ్ లో సహచరులు, సహాయ సిబ్బంది మన పట్ల విధేయతతో ఉండరని చెప్పారు. మన ప్రవర్తనే మనకు గౌరవాన్ని తెచ్చి పెడుతుందని అన్నాడు. గౌరవం అనేది దానంతట అదే రాదని... మనం సంపాదించుకోవాలని చెప్పాడు. మన సహచరులు మనల్ని నమ్మితే మెరుగైన ప్రదర్శన దానంతట అదే వస్తుందని తెలిపాడు. ముంబైలో ఓ ప్రైవేటు కార్యక్రమంలో మాట్లాడుతూ ధోనీ ఈ వ్యాఖ్యలు చేశాడు.

## ఇంకెన్ని సెంచరీలు సాధించాలి? చేసిన తప్పేంటి?



ఇంగ్లండ్తో చివరి మూడు టెస్టులకు భారత జట్టును బీసీసీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. వ్యక్తిగత కారణాలతో విరాట్ కోహ్లి, గాయంతో శ్రేయస్ అయ్యర్ జట్టుకు దూరమయ్యారు. కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజాను జట్టులోకి తీసుకున్నప్పటికీ వాళ్లు ఫిట్నెస్లో క్లియరెన్స్ పొందాల్సి ఉంది. సర్ఫరాజ్ ఖాన్, రజత్ పటిదార్ జట్టులో తమ స్థానాలను నిలబెట్టుకున్నారు.

అయితే టీమిండియా సెలక్టర్లపై నెట్టింట్లో విమర్శలు వస్తున్నాయి. సీనియర్ చెతేశ్వర్ పుజారాను ఎంపిక చేయకపోవడానికి గల కారణాలు వివరించాలని డిమాండ్ చేస్తున్నారు. యువకులకు జట్టులో పెద్దపీట వేయాలని ఫామ్లో ఉన్న ప్లేయర్ను పక్కనపెట్టడం తప్పని పోస్టులు పెడుతున్నారు. పుజారా ఇంకెన్ని శతకాలు సాధించాలని, అతడు చేసిన తప్పేంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

36 ఏళ్ల పుజారా టీమిండియాకు దూరమై దాదాపు ఎనిమిది నెలలు దాటింది. గతేడాది జరిగిన వరల్డ్ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్లో చివరిగా ఆడాడు. ఆ తర్వాత అతడిని పక్కనపెట్టారు. శుభ్మన్ గిల్కు మూడో స్థానంలో అవకాశం ఇచ్చారు. ఓపెనర్గా సత్తాచాటిన గిల్ వన్డౌన్లో విఫలమయ్యాడు. మొత్తంగా లయ అందుకుని వైజాగ్ టెస్టులో సెంచరీ సాధించాడు.

మరోవైపు పుజారా టీమిండియాలో తిరిగి చోటు సంపాదించాలని రంజీ ట్రోఫీలో కసిగా పరుగులు సాధిస్తున్నాడు. రంజీ ట్రోఫీలో సౌరాష్ట్ర తరఫున ఆడుతున్న పుజారా సెంచరీల మోత మోగిస్తున్నాడు. రాజస్థాన్తో జరుగుతున్న మ్యాచ్లో శుక్రవారం కూడా 110 పరుగులు సాధించాడు. అంతేగాక ఈ సీజన్లో పుజారా డబుల్ సెంచరీ బాదాడు. 243 పరుగులతో నాటౌట్గా నిలిచాడు.

హర్యానా జట్టుపై 49, 43 పరుగులు, విదర్భపై 43, 66 పరుగులు చేశాడు. సర్వీసెస్ జట్టుతో జరిగిన మ్యాచ్లో 91 పరుగులు చేసి తృఎటిలో సెంచరీని చేజార్చుకున్నాడు. ఇలా పరుగుల వరద పారిస్తూ భారత జట్టులో చోటు దక్కించుకోవడానికి అర్హుడినేని బ్యాటుతో చాటి చెప్పాడు. కానీ సెలక్టర్లు యువ ప్లేయర్లకు అవకాశం ఇవ్వాలని పుజారాకు మొండిచేయి చూపడం గమనార్హం. కాగా, పుజారా 103 టెస్టుల్లో 43 సగటుతో 7195 పరుగులు చేశాడు. 19 సెంచరీలు, మూడు డబుల్ సెంచరీలు సాధించాడు.

### చరిత్రలో ఫస్ట్ టైమ్.. ఒకే బంతికి నో బాల్,

## హిట్ వికెట్, సిక్సర్!



ఆస్ట్రేలియా-దక్షిణాఫ్రికా మహిళల మూడో వన్డేలో ఆసక్తికర సంఘటన జరిగింది. ఒకే బంతికి నో బాల్, హిట్ వికెట్, సిక్సర్ చోటు చేసుకున్నాయి. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్లో ఈ అరుదైన ఘటన జరిగింది. 48వ ఓవర్ ఆఖరి బంతిని దక్షిణాఫ్రికా పేసర్ క్లాస్ నో బాల్గా వేయగా ఇది సంభవించింది.

అయితే ఆ నో బాల్ను అలన కింగ్ భారీ షాట్కు యత్నించింది. ఈ క్రమంలో అదుపుతప్పి వికెట్లకు బ్యాటు తాకించి హిట్ వికెట్ అయ్యింది. మరోవైపు బంతి సిక్సర్గా మారింది. అయితే అంపైర్ నో బాల్గా ప్రకటించడంతో ఔట్ నుంచి అలన తప్పించుకుంది. అంతేగాక ఆమె ఆరు పరుగులు తన ఖాతాలో వేసుకుంది. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట్లో వైరల్గా మారింది. క్రికెట్ చరిత్రలో ఇలాంటి సంఘటన చూడటం ఇదే ఫస్ట్ టైమ్ అని, అలన అదృఎష్టం మామూలుగా లేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

కాగా, టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్కు వచ్చిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 277 పరుగులు చేసింది. అయితే ఆదిలోనే ఆసీస్కు షాక్ తగిలింది. ఓపెనర్ లిచ్ఫీల్డ్ (5) తక్కువ స్కోరుకే పెవిలియన్కు చేరింది. వన్డౌన్లో వచ్చిన ఎలిసా పెరీ (24; 32 బంతుల్లో)తో కలిసి కెప్టెన్ హీలీ (60; 73 బంతుల్లో) ఇన్నింగ్స్ చక్కదిద్దింది. వీరిద్దరు రెండో వికెట్కు 82 పరుగులు జోడించారు. కానీ స్వల్పవ్యవధిలోనే ఔటయ్యారు.ఈ దశలో బ్యాటింగ్కు వచ్చిన తహిల (44; 35 బంతుల్లో)తో కలిసి బెత్ మూనీ (82; 91 బంతుల్లో) స్కోరుబోర్డును ముందుకు నడిపించింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో క్లాస్ నాలుగు వికెట్లతో సత్తాచాటింది. కాగా, మూడు వన్డేల సిరీస్లో తొలి మ్యాచ్ ఆస్ట్రేలియా విజయం సాధించగా, రెండో వన్డే సౌతాఫ్రికా గెలిచింది. ఇవాళ నిర్ణయాత్మక ఆఖరి వన్డే జరుగుతోంది.

# తెలివిగా అతన్ని తప్పించిన బీసీసీఐ!




ఇంగ్లండ్తో చివరి మూడు టెస్టకు బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. ఊహించినట్లుగానే ఇంగ్లండ్తో సిరీస్ మొత్తానికి స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దూరమయ్యాడు. తొలి రెండు టెస్టో దారుణంగా విఫలమైన శ్రేయస్ అయ్యర్పై వేటు పడింది. అయితే శ్రేయస్ అయ్యర్ వెన్ను నొప్పితో పాటు గజ్జల్లో గాయంతో బాధపడుతున్నాడని, దాంతోనే చివరి మూడు టెస్టకు ఎంపిక చేయలేదని బీసీసీఐ వివరణ ఇచ్చింది.

అయితే గాయం పేరిట శ్రేయస్ అయ్యర్ను తప్పించారనే వాదన వినిపిస్తోంది. ఎలాంటి గాయం లేకున్నా.. తొలి రెండు టెస్టో దారుణంగా విఫలమవడంతో పక్కనపెట్టారని, కారణం లేకుండా పక్కనపెడితే విమర్శలు వస్తాయని గాయం పేరిట బీసీసీఐ కవరింగ్ ఇచ్చిందనే అభిప్రాయయం వ్యక్తమవుతోంది.

శ్రేయస్ అయ్యర్ గాయంతో బాధపడి ఉంటే.. బీసీసీఐ మెడికల్ టీమ్ అప్డేట్ ఇచ్చేదని, కానీ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన రాలేదని ఓ బీసీసీఐ అధికారి తెలిపాడు. దాంతోనే గాయం పేరిట అతనిపై వేటు వేసారనేది అర్థమవుతుందన్నాడు.గాయాలతో రెండో టెస్టు దూరమైన కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజాలు చివరి మూడు మ్యాచ్లకు అందుబాటులోకి వచ్చారు. అయితే ఫిట్నెస్ టెస్ట్ పాసైతేనే వాళ్లు మ్యాచ్ ఆడుతారని స్పష్టం చేసింది. ఇక వ్యక్తిగత కారణాలతో కోహ్లీ చివరి మూడు మ్యాచ్లు కూడా ఆడటం లేదని బీసీసీఐ తమ ప్రకటనలో పేర్కొంది.యువ బ్యాటర్లు సర్ఫరాజ్ ఖాన్, రజత్ పటిదార్ జట్టులో తమ స్థానాలను నిలబెట్టుకున్నారు. యువ పేసర్ ఆకాశ్ దీప్కు సెలక్టర్లు అవకాశం ఇచ్చారు. ఇంగ్లండ్ లయన్స్తో జరిగిన అనధికారిక టెస్టు సిరీస్లో ఆకాశ్ సత్తాచాటాడు. విశ్రాంతి పేరిట రెండో టెస్టు దూరమైన మహమ్మద్ సిరాజ్ కూడా రీ ఎంట్రీ ఇచ్చాడు. జస్ప్రీత్ బుమ్రా, ముకేశ్ కుమార్లు కూడా జట్టులో కొనసాగారు.

ఇంగ్లండ్తో చివరి మూడు టెస్టకు భారత జట్టు: రోహిత్ శర్మ(కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా(వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్మన్ గిల్, కేఎల్ రాహుల్, రజత్ పటీదార్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్, కేఎస్ భరత్, అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, ఆకాశ్ దీప్.

# లక్నో సూపర్ జెయింట్స్‌లోకి వెస్టిండీస్ యువ సంచలనం!



వెస్టిండీస్ యువ సంచలనం షమర్ జోసెఫ్ పంట పండింది. అతనికి వరల్డ్ బెస్ట్ క్రికెట్ లీగ్ ఐపీఎల్ 2024 సీజన్ ఆడే అవకాశం దక్కింది. అది కూడా రూ. 3 కోట్ల భారీ ధరకు లక్నో సూపర్ జెయింట్స్ ఒప్పందం కుదుర్చుకుంది.

ఆస్ట్రేలియా గడ్డపై ఇటీవల ముగిసిన రెండో టెస్టో సంచలన బౌలింగ్తో వెలుగులోకి వచ్చిన షమర్ జోసెఫ్ను ఇంగ్లండ్ పేసర్ మార్క్వుడ్కు రీప్లేస్మెంట్గా తీసుకుంటున్నట్లు లక్నో సూపర్ జెయింట్స్ ప్రకటించింది.

అప్కమింగ్ సీజన్కు దూరంగా ఉండాలని మార్క్వుడ్ నిర్ణయించుకోవడంతో లక్నో సూపర్ జెయింట్స్ ఈ మార్పు చేసింది. గబ్బా వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టెస్టో షమర్ జోసెఫ్ రెండో ఇన్నింగ్స్లో ఏడు వికెట్లు తీసి ఆస్ట్రేలియా పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్లో బ్యాటింగ్ సందర్భంగా మిచెల్ స్టార్క్ వేసిన యార్కర్కు అతని బొటన వేలు విరిగినా.. మ్యాచ్లో కొనసాగి సంచలన బౌలింగ్తో వెస్టిండీస్కు చారిత్రాత్మక విజయాన్ని అందించాడు.

షమర్ జోసెఫ్ సంచలన ప్రదర్శనతో 30 ఏళ్ల తర్వాత ఆసీస్ గడ్డపై వెస్టిండీస్ విజయాన్ని అందుకుంది. షమర్ జోసెఫ్ సంచలన ప్రదర్శనపై యావత్ క్రికెట్ ప్రపంచం ప్రశంసల జల్లు కురిపించింది.

గయానా దీవుల్లోని ఓ మారుమూల పల్లెటూరికి చెందిన పేద కుటుంబంలో పుట్టిన షమర్.. యుక్తవయసులో మొద్దులు నరికే పనికివెళ్లాడు. చిన్నవయసులోనే పెళ్లి చేసుకున్న అతను కుటుంబ పోషణ కోసం పట్టణానికి వెళ్లి ఓ నిర్మాణ సంస్థలో రోజువారీ కూలిగా పనిచేశాడు. ఆ తర్వాత సెక్యూరిటీ గార్డుగా మారాడు. 2022 వరకు అతను సెక్యూరిటీ గార్డ్గానే తన జీవనాన్ని కొనసాగించాడు.

అయితే చిన్నప్పటి నుంచి క్రికెట్ మీద ఆసక్తి ఉన్న షమర్.. పేస్ బౌలింగ్లో నైపుణ్యం సంపాదించాడు. వెస్టిండీస్ ప్లేయర్ రొమారియో షెఫర్డ్తో ఉన్న పరిచయం అతని జీవితాన్ని మార్చేసింది.

గయానా జట్టు కోచ్ దృఎష్టిలో పడ్డ అతను సెక్యూరిటీ గార్డుగా పని చేస్తూనే సెలెక్షన్స్ ట్రయల్స్కు వెళ్లాడు. అక్కడ సత్తా చాటి డివిజన్-1 క్రికెట్లో అవకాశం సంపాదించాడు. అక్కడ తొలి మ్యాచ్లోనే 6 వికెట్లు తీసి.. కరీబియన్ ప్రీమియర్ లీగ్లో నెట్బౌలర్గా అవకాశం అందుకున్నాడు. అదే సమయంలో దిగ్గజ బౌలర్ ఆంబ్రోస్.. అతని బౌలింగ్కు ఫిదా అయ్యి ప్రోత్సహించాడు.

అతని సహకారంతో ఫస్ట్ క్లాస్ క్రికెట్తో పాటు సీపీఎల్లో సత్తా చాటి వెస్టిండీస్ జాతీయ జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఆస్ట్రేలియాతో ఆడిన తన తొలి సిరీస్లోనే సంచలన ప్రదర్శన కనబర్చి స్టార్గా మారాడు. ఐపీఎల్ ద్వారా లభించే డబ్బుతో అతని జీవితం పూర్తిగా మారిపోనుంది.

# భామాకలాపం ట్రైలర్2 లాంచ్

విలక్షణ నటి, నేషనల్ అవార్డ్ విన్నర్ ప్రియమణి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం భామాకలాపం 2. ఫిబ్రవరి 16 నుంచి ఈ మూవీ నేరుగా ఆహాలో రిలీజ్ అవుతుంది. సీరత్ కపూర్, శరణ్య ప్రదీప్ కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీ ట్రైలర్ను విజయవాడలోని రెయిన్ ట్రీ పార్క్ కమ్యూనిటీలో రిలీజ్ చేశారు. ఆ కమ్యూనిటీలో ఉండే మహిళలు అందరూ ఎంతో ఉత్సాహంగా ఈ లాంచ్ ఈవెంట్లో పాల్గొన్నారు. ప్రియమణి, సీరత్ కపూర్, శరణ్య ప్రదీప్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈవెంట్లో గృహిణి లందరూ గేమ్స్లో పార్టిసిపేట్ చేశారు. ప్రియమణి, సీరత్ కపూర్, శరణ్య ప్రదీప్లతో మాట్లాడారు. ఇక ట్రైలర్ను గమనిస్తే... అనుపమ (ప్రియమణి) తన సొంత యూ ట్యూబ్ ఛానల్లో వంటల కార్యక్రమాన్ని నిర్వహించే ఓ మహిళగా ప్రియమణి కనిపిస్తుంది. ఆమె ఊహించని పరిస్థితుల్లో ఓ సమస్యలో చిక్కుకుంటుంది. మరో వైపు నార్కోటిక్ డిపార్ట్మెంట్ డ్రగ్స్ను పట్టుకోవటానికి ఏదో ప్రయత్నాలు చేస్తుంటుంది. అసలు డ్రగ్స్ మాఫియా ఎలాంటి పథకం వేసింది. దాన్ని నార్కోటిక్ డిపార్ట్మెంట్ ఎలా గుర్తించింది.. దాన్ని అరికట్టటానికి ఏం చేసింది.. మరో వైపు అనుపమ (ప్రియమణి) ఎలాంటి సమస్యలో చిక్కుకుంది.. ఆమెకు కీలక పాత్రలో నటించిన సీరత్ కపూర్ పాత్రకు ఉన్న లింకేంటి? అనే విషయాలను తెలుసుకోవాలంటే ఫిబ్రవరి 16న ఆహాలో డైరెక్ట్గా స్ట్రీమింగ్ అవుతున్న భామాకలాపం 2 సినిమా చూడాల్సిందేనం టున్నారు మేకర్స్. ఇప్పటికే విడుదలైన టీజర్, స్వప్న సుందరి అనే సాంగ్, ఇప్పుడు విడుదలైన ట్రైలర్.. భామా కలాపం 2 సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి.



# ప్రపంచ వ్యాప్తంగా అలరించనున్న సలార్ పార్ట్ 1

అధికారదాహం, ఖాన్ సార్ సింహాసనం కోరికకు సోదరభావం పవిత్ర బంధాలు లొంగి పోతాయా? అల్టిమేట్ యాక్షన్ హీరో ప్రభాస్, మనోహరమైన పృథ్వీరాజ్ నటించిన సాలార్: పార్ట్ 1 సీజ్ ఫైర్ బ్లాక్ బస్టర్ కథతో 2024 ప్రారంభమైంది, ఇది ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురి చేసింది. ఇప్పుడు డిస్నీ+ హాట్స్టార్ కి వస్తోంది సలార్: పార్ట్ 1 సీజ్ ఫైర్, 2024 ఫిబ్రవరి 16 నుండి హిందీలో ఈ ప్లాట్ఫామ్లో ప్రసారం చేయబడుతుంది. ప్రధాన సూత్రధారి ప్రశాంత్ నీల్ రచించి, దర్శకత్వం వహించిన, హోంబలే ఫిల్మ్స్ నిర్మించిన ఈ అద్భుత చిత్రం హిందీలో ప్రత్యేకంగా డిస్నీ+ హాట్స్టార్లో మిమ్మల్ని ఆకర్షించేలా సెట్ చేయబడింది. సలార్: పార్ట్ 1- సీజ్ ఫైర్ లో దేవ అనే టైటిల్ రోల్ను పోషించిన ప్రభాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, సలార్: పార్ట్ 1 సీజ్ ఫైర్ విజయాన్ని వేడుక చేసుకుంటూ కొత్త సంవత్సరాన్ని ప్రారంభించడం నాకు చాలా థ్రిల్గా ఉంది! ఈ చిత్రాన్ని నిర్మించే ప్రయాణం అద్భుతమైనది. అది మాకు భావోద్వేగభరిత రోలర్ కోస్టర్. ఈ చిత్రం ఇప్పు డు హిందీలో డిస్నీ+ హాట్స్టార్లో వస్తోంది. దాని అసమానమైన రీచ్తో, ఈ కథను చూసేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను అలరించనుంది. ఇక దాని కోసం నేను వేచి ఉండలేను. ఉత్తర, మధ్య భారతదేశంలోని నా అభిమానులు సలార్ హిందీలో స్ట్రీమింగ్లో ఎప్పుడు వస్తుందో తెలుసుకోవడానికి సోషల్ మీడియాలో దూ సుకుపోతున్నారు. వారందరి కోసం, ఇదిగోండి, డిస్నీ+ హాట్స్టార్లో సినిమా చూడండి! అని అ న్నారు. దర్శకుడు, రచయిత ప్రశాంత్ నీల్ మాట్లాడుతూ, పవర్ ప్యాక్డ్ యాక్షన్ మరియు ఇంపాక్ట్ ఫుల్ మ్యూజిక్తో నిండిన తిరుగుబాటు కథనాలకు నేను ఎప్పుడూ అభిమానిని. అయితే, సలార్తో, హీరో కూడా ఒకరకంగా విలన్ లా ఉండేలా కథను రూపొందించాలని నేను లక్ష్యంగా పెట్టుకున్నాను. మీరు వర్గ పోరాటాలతో ప్రతిధ్వనించినా లేదా దేవా శక్తితో ప్రతిధ్వనించినా, చివరిలో, ఇద్దరూ వారి స్వంత యుద్ధాల భారానికి గురవుతారు. అదే నన్ను సాలార్ను ప్రత్యేకంగా నిలబెట్టింది - ఇది మీరు కనెక్ట్ అయ్యే కథ. ఇప్పుడు హిందీలో డిస్నీ+ హాట్స్టార్లో వస్తున్న చిత్రంతో, దానిని కొత్త ప్రపంచాలకు తీసుకెళ్లడానికి మరియు కథతో కనెక్ట్ అయ్యే ప్రేక్షకులను కనుగొనడం కోసం మేం ఇక వేచి ఉండలేం. నేను వ్యక్తిగతంగా, దానిని చూడటానికి చాలా సంతోషిస్తున్నాను అని అన్నారు.



# షరతులు వర్తిసాయి లిరికల్ సాంగ్

చైతన్య రావు, భూమి శెట్టి జంటగా నటించిన చిత్రం షరతులు వర్తిస్తాయి. కుమారస్వామి(అక్షర) దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్పై నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు. షరతులు వర్తిస్తాయి సినిమా త్వరలో థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇవాళ ఈ సినిమా నుంచి 'పాల పిట్టల్లె ప్రేమే వాలె..' లిరికల్ సాంగ్ ను ప్రముఖ దర్శకుడు దేవ కట్టా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ దేవ కట్టా మాట్లాడుతూ - షరతులు



వర్తిసాయి సినిమా నుంచి 'పాల పిట్టల్లె ప్రేమే వాలె..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. చైతన్య నాకు బాగా ఇష్టమైన యాక్టర్. ఈ సినిమా నుంచి ఇప్పటిదాకా రిలీజ్ చేసిన టీజర్, మ్యారేజి సాంగ్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ కంటెంట్ చూస్తుంటే ఇదొక మంచి రూటెడ్ మూవీగా అర్థమవుతోంది. షరతులు వర్తిసాయి సైలెంట్ గా రిలీజ్ కు వచ్చి పెద్ద సక్సెస్ అయ్యే సినిమాలా అనిపిస్తోంది. ఈ సినిమా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా అన్నారు. హీరో చైతన్య రావ్ మాట్లాడుతూ - దేవ కట్టా గారు చాలా బిజీగా ఉన్నా మేము అడగగానే మా సాంగ్ రిలీజ్ కు ఒప్పుకున్నారు. ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నాం. మా డైరెక్టర్ కుమారస్వామికి దేవ కట్టా గారు ఫేవరేట్ డైరెక్టర్. ఆయనతోనే మా సెకండ్ సాంగ్ లాంఛ్ చేయించాలని అనుకున్నాం. నాకు బాగా ఇష్టమైన సినిమా షరతులు వర్తిసాయి. దేవ కట్టా గారు అన్నట్లు సైలెంట్ గా థియేటర్స్ లోకి వచ్చి సక్సెస్ అందుకోబోతున్నాం. 'పాల పిట్టల్లె ప్రేమే వాలె..' సాంగ్ లో లిరిక్స్ గమ్మత్తుగా ఉంటాయి. మనం మాట్లాడుకునే మాటల్లాగే ఉన్నా..పాటలో చిన్న ఫిలాసఫీ ఉంటుంది. ఈ పాట వినేప్పుడు గమనించండి. అరుణ్ చిలువేరు బ్యూటిఫుల్ గా కంపోజ్ చేశాడు. క్యాచీ ట్యూన్ ఇచ్చారు. మల్లెగోడ గంగాప్రసాద్ బ్యూటిఫుల్ లిరిక్స్ ఇచ్చారు. వింటూ ఉంటే ఈ పాట ఇంకా నచ్చుతుంది. అన్నారు.

# నక్కిన నరేటివ్స్ బ్యానర్ కు మంచి భవిష్యత్ ఇవ్వాలని ప్రేక్షకులని కోరుతున్నాను

ధమాకాతో మ్యాసీవ్ బ్లాక్బస్టర్ను అందించిన దర్శకుడు త్రినాథరావు నక్కిన అప్ కమింగ్ క్రైమ్ కామెడీ డ్రామా 'చౌర్య పాఠం' తో నిర్మాతగా మారారు. నక్కిన నెరేటివ్స్ బ్యానర్పై నిఖిల్ గొల్లమారి దర్శకత్వంలో ఇంద్ర రామ్ హీరోగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎన్.వి.ఎస్.ఎస్. సురేష్ సహ నిర్మాత. ఈ సినిమా ఫస్టుక్, టీజర్ని గ్రాండ్ గా లాంచ్ చేసి ప్రచార కార్యక్రమాలను ప్రారంభించారు మేకర్స్. ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంటే, టీజర్ అద్భుతంగా అలరిస్తుంది. గ్రామంలో దోపిడీకి తన ముఠాను హీరో సిద్ధం చేయడంతో టీజర్ ప్రారంభమవుతుంది. అతను మిషన్లోని 4 ముఖ్యమైన విషయాలను వారికి చెప్పాడు. 1. వారు డాక్యుమెంటరీ ఫిల్మ్ మేకర్స్ అని గ్రామస్తులను నమ్మించేలా చేయాలి. 2. వాకీ-టాకీ లో మాత్రమే మాట్లాడుకోవాలి. 3. కోడ్ భాషలో మాత్రమే వాడాలి. 4. వారి దాచిన ఆయుధాలు వారికి మాత్రమే కనిపించాలి. వారు తమ మిషన్ను ఎలా అమలు చేస్తారు అనేది కథ ముఖ్యాంశం.




సినిమాటోగ్రాఫర్ కార్తీక్ ఘట్టమనేని ఈ చిత్రానికి ఆసక్తికరమైన కథను అందించగా, నిఖిల్ గొల్లమారి అద్భుతంగా రూపొందించారు. క్యారెక్టర్స్ డిజైన్, ప్రజంటేషన్ ఆకట్టుకున్నాయి. కూల్గా, స్టైలిష్గా కనిపించిన ఇంద్ర రామ్ తన కామిక్ టైమింగ్తో అలరించాడు. పాయల్ రాధాకృష్ణ కథానాయికగా నటించగా, రాజీవ్ కనకాల, మస్త్ అలీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కార్తీక్ ఘట్టమనేని కెమెరా పనితనం ఎక్స్ ట్రార్డినరీ గా వుంది. ఈగిల్ ఫేమ్ దావ్జాంద్ తన బ్యాక్గ్రౌండ్ స్కోర్తో ఫన్ టచ్ ఇచ్చారు. నక్కిన నరేటివ్స్ నిర్మాణ విలువలు అత్యున్నతంగా వున్నాయి. శ్రీ నాగేంద్ర తంగల ప్రొడక్షన్ డిజైనర్ కాగా, ఉత్తర ఎడిటర్. త్వరలోనే సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఫస్ట్ లుక్ టీజర్ లాంచ్ ఈవెంట్ లో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాధ రావు నక్కిన మాట్లాడుతూ.. నక్కిన నరేటివ్స్ బ్యానర్ ఈ రోజు ప్రారంభమైయింది. ఈ వేడుకు వచ్చి మమ్మల్ని ఆశీర్వదించిన నిర్మాతలు, దర్శకులు, రచయితలు, స్నేహితులు, మీడియా అందరికీ ధన్యవాదాలు. అందరూ నిర్మాత అంటుంటే వినడానికి చాలా కొత్త ఆనందంగా వుంది. దీనికి కొనసాగిస్తాను. చౌర్య పాఠం కథ ధమాకా షూటింగ్ సమయంలో నేను, కార్తిక్ లంచ్ సమయంలో మాట్లడుకున్నవుడు వుట్టింది. కార్తిక్ చెప్పిన కథ చాలా నచ్చింది. అప్పుడే ఇంద్రకి రెడీ అవ్వమని చెప్పాను. ఈ సినిమా కోసం తను చాలా ప్యాషన్ తో వర్క్ చేసాడు. చాలా పరిణితితో నటించాడు. ఉత్తర సూపర్ ఎడిటర్. ఈ చిత్రంతో హీరో ఇంద్ర, దర్శకుడు నిఖిల్ కి చాలా మంచి సక్సెస్ రావాలని కోరుకుంటున్నాను. చౌర్య పాఠం టీజర్ అదిరింది. సినిమా కూడా ఇలానే అదిరిపోతుంది. నక్కిన నరేటివ్స్ ఇప్పుడే వుట్టింది. దానికి ప్రేక్షకులు ఊపిరి, భవిష్యత్ ని ఇవ్వాలి" అని కోరారు.

# శివ కందుకూరి భూతద్ధం భాస్కర్ నారాయణ టెర్రిఫిక్ థ్రిల్లింగ్

శివ కందుకూరి హీరోగా రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ 'భూతద్ధం భాస్కర్ నారాయణ'. స్నేహాల్.. శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈ సినిమాకి పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. డిఫరెంట్ కంటెంట్ కాన్సెప్ట్ తో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ నుంచి ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో టీజర్ ప్రేక్షకుల్లో క్యురియాసిటీ పెంచింది. అలాగే న్యూ ఏజ్ స్టార్ కంపోజర్ శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్న ఈ చిత్రం టైటిల్ సాంగ్ వైరల్ అయ్యింది. మార్చి 1న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ రోజు మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ఈ చిత్రం ట్రైలర్ ని గ్రాండ్ గా లాంచ్ చేశారు.



'ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్ర సరిహద్దు సమీపంలో మునుపెన్నడూ చూడని దారుణ హత్య జరిగింది. ఈ హత్యలని దిష్టి బొమ్మ హత్యలుగా పోలీసులు పేర్కొన్నారు"అనే న్యూస్ బులిటెన్ వాయిస్ మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఒక్క క్లూ కూడా వదలకుండా హత్యలు చేసే ఓ సీరియల్ కిల్లర్ కేసుని డిటెక్టివ్ భూతద్ధం భాస్కర్ నారాయణ(శివ కందుకూరి) ఎలా పరిష్కరించాడనేది చాలా థ్రిల్లింగ్గా ట్రైలర్లో ప్రజెంట్ చేశారు. అసలు సీరియల్ కిల్లర్ మనిషా రాక్షసుడా ? అని సస్పెన్స్ ని రేకెత్తిస్తూ ట్రైలర్ చివర్లో వచ్చిన సూపర్ నేచురల్ ఎలిమెంట్స్ చాలా ఎక్సయిటింగా వున్నాయి. డిటెక్టివ్ భూతద్ధం భాస్కర్ నారాయణగా శివ కందుకూరి పెర్ఫార్మెన్స్ చాలా ప్రామెసింగా వుంది. దర్శకుడు పురుషోత్తం రాజ్ కథని చాలా ఎంగేజింగ్గా చెప్పారని ట్రైలర్ చూస్తుంటే అర్ధమౌతుంది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బ్రిలియంట్గా వుంది. విజివల్స్, ప్రొడక్షన్ వాల్యుస్ టాప్ క్లాస్లో వున్నాయి. మొత్తనికి ట్రైలర్ సినిమాని చాలా క్యురియాసిటీని పెంచింది. హీరో శివ కందుకూరి మాట్లాడుతూ.. 'భూతద్ధం భాస్కర్ నారాయణ' కంటెంట్ పై చాలా నమ్మకంగా ఉన్నాము. సినిమాని ప్రేక్షకులకు చూపించాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాము. ఇంత మంచి కంటెంట్ సినిమా చేసినందుకు చాలా గర్వంగా ఆనందంగా వుంది. మార్చి 1న కొత్త సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తామనే నమ్మకం వుంది. చాలా యునిక్ ఎలిమెంట్స్ తో తీసిన చిత్రమిది. పురాణాలతో ముడిపడిన ఎలిమెంట్స్ ప్రేక్షకులకు చాలా కొత్త అనుభూతిని పంచుతాయి. దర్శకుడికి పురాణాలపై చాలా మంచి పట్టువుంది. తను చాలా పెద్ద దర్శకుడు అవుతారు. నిర్మాతలు చాలా ప్యాషన్ తో ఈ సినిమా చేశారు. సినిమాకి కావాల్సిన ప్రతిది ఎక్కడా రాజీపడకుండా తీశారు. మా సినిమాకు సపోర్ట్ చేయానికి వచ్చిన విశ్వక్ సేన్ గారికి ధన్యవాదాలు. అలాగే రాహుల్ యాదవ్ గారు కూడా చాలా సపోర్ట్ చేశారు. సినిమాని బలంగా నమ్మారు. 'భూతద్ధం భాస్కర్ నారాయణ' యునిక్ క్రైమ్ థ్రిల్లర్. మార్చి 1న వస్తోంది. మంచి సినిమాని తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. మా సినిమాని కూడా గొప్పగా ఆదరిస్తారనే నమ్మకం వుంది. దయచేసి అందరూ థియేటర్ లో సినిమా చూడాలి. తప్పకుండా ఎంజాయ్ చేస్తారు. భూతద్ధం భాస్కర్ నారాయణ'సినిమా, పాత్ర ప్రేక్షకులకు గుర్తుండిపోతుంది' అన్నారు.

# హలో బేబీ మోషన్ పోస్టర్ విడుదల




ఎస్ కే ఎం ఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా రూపొందించబడిన చిత్రం హలో బేబీ. ఈ చిత్రం యొక్క మోషన్ పోస్టర్ ప్రముఖ నటి నందితా శ్వేత రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోలో క్యారెక్టర్ తో ఈ చిత్రం రూపొందించడానికి ప్రొడ్యూసర్ కి డైరెక్టర్ కి గట్స్ ఉండాలి. ఇలాంటి చిత్రాన్ని ప్రేక్షకులు కచ్చితంగా ఆదరిస్తారు. ఇప్పటికే ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ లో ఉత్తమ చిత్రంగా అవార్డు అందుకుంది. ఇలాంటి అవార్డులు, రివార్డు ఇంకా చాలా ఈ చిత్రానికి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని కొనియాడారు. చిత్ర నిర్మాత కాండ్రేగుల ఆదినారాయణ మాట్లాడుతూ భారతదేశంలోనే మొదటి హ్యాకింగ్ విత్ సోలో క్యారెక్టర్ తో చేసిన చిత్రమిది. ఈ చిత్రం చేసేటప్పుడు కచ్చితంగా హిట్ అవుతుంది అన్న నమ్మకం కుదిరింది. మా దర్శకుడు రామ్ గోపాల్ రత్నం చాలా అద్భుతంగా ఈ సినిమాని తీర్చిదిద్దారు. మ్యూజిక్ డైరెక్టర్ సుకుమార్ పమ్మి మంచి సంగీతాన్ని అందించారు. చిత్ర కెమెరామెన్ రమణ కె నాయుడు అద్భుతంగా చిత్రాన్ని తీశారు. ఎడిటర్ సాయిరాం తాటిపల్లి అద్భుతమైనటువంటి ఎడిటింగ్ ఎఫెక్ట్ తో, సింగిల్ క్యారెక్టర్ నటించినటువంటి కావ్యకీర్తి అద్భుతమైన నటన తో అతిత్వరలో ఈ చిత్రం రిలీజ్ కాబోతుంది అని అన్నారు.

కావ్య థాపర్



# ఉత్సవం అనంత శ్రీరామ్ లిరిక్స్ యూత్‌ఫుల్ సాంగ్

ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్తో అందరినీ ఆకట్టుకున్న ఇంపాక్ట్ ఫుల్ తెలుగు డ్రామా 'ఉత్సవం' మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్లను ప్రారంభించారు. దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా ప్రధాన పాత్రలలో అర్జున్ సాయి రచన, దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని హార్నిబిల్ పిక్చర్స్పై సురేష్ పాటిల్ నిర్మించారు. అనూప్ రూబెన్స్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఉత్సవం ఫస్ట్ సింగిల్ ఫస్ట్ కిస్. టైటిల్ సూచించినట్లుగా, ఈ పాట హీరో ఫస్ట్ కిస్ అనుభవానికి సంబంధించి నది. కథానాయిక పాత్ర పోషించిన రెజీనా కసాండ్రా అనుకోకుండా హీరో పెదవులపై ముద్దు పెట్టుకుంది, అతను తన అదృష్టాన్ని నమ్మలేకపోతాడు, పాట, డ్యాన్స్ తో హీరో తన ఆనందాన్ని వ్యక్తపరుస్తాడు. అనూప్ రూబెన్స్ మాస్ బీట్లతో గ్రూవీ యూత్ఫుల్ నంబర్ను అందించారు. అనంత శ్రీరామ్ సాహిత్యం యూత్ ఫుల్గా ఉంది. రామ్ మిరియాల రామ్ తన డైనమిక్ వోకల్స్ తో పాటకు అదనపు ఉత్సాహాన్ని తెచ్చారు. దిలీప్ ప్రకాష్ తన డ్యాన్స్, ఎక్స్ప్రెషన్స్తో అదరగొట్టాడు. ఫస్ట్ కిస్ మ్యూజిక్ ప్రమోషన్లకు పర్ఫెక్ట్ స్టార్ట్, అద్భుతమైన కంపోజిషన్, అద్భుతమైన గానంతో ఈ పాట మ్యూజిక్ చార్టను రాక్ చేయబోతోంది.'ఉత్సవం' భావోద్వేగాలు, ప్రేమ , నోదంతో కూడిన హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. ఇందులో నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం, అలీ, ప్రేమ, ఎల్.బి. శ్రీరామ్, అనీష్ కురువిల్లా, ప్రియదర్శి, ఆమని, సుధ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి నిష్ణాతులైన సాంకేతిక బృందం పని చేస్తోంది ప్రముఖ డీవోపీ రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ అందించిన ఈ చిత్రానికి కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.